



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 18 ఫిబ్రవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 115
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi






అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ నవమి మ.12.25, రోహిణి మ.1.26 వ్యర్జం రా.2.45 నుంచి 4.22 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం సా.4.26 నుంచి 5.12 వరకు

# జగన్ ఒక సైకో

- నా రాజకీయ అనుభవం ముందు జగన్ ఒక బచ్చా
- వైసీపీ నేతలు అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతాం
- ఈ బకాసురుడు ఏదీ వదిలిపెట్టడు
- రాష్ట్రాన్ని చెరబట్టి వ్యవస్థలను నాశనం చేశాడు
- ఇంకొల్లు బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు



జగన్ ఒక సైకో అని ఏపీను చెరబట్టి వ్యవస్థలను నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. శనివారం ఇంకొల్లు బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. రా ..కదిలి రా అన్న పిలుపుతో పర్చూరు పోటెత్తిందని చెప్పారు.

2 లో

## జీఎస్ఎల్వీ-ఎఫ్14 ప్రయోగం
# విజయవంతం



2 లో

- కక్ష్యలోకి ఇన్‌శాట్-3డీఎస్
- నింగికి దూసుకెళ్లిన ఉపగ్రహం
- వాతావరణ పరిస్థితులపై మరింత వేగవంతమైన హెచ్చరికలకు అనుకూలం
- భూ, సముద్ర వాతావరణంపై కచ్చిత సమాచారం షురూ

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్(శ్రీహరికోట) నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్14 వాహక నౌక ఇన్సాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లింది.



## బీసీల రిజర్వేషన్లు పెంచాలి

- విద్యుత్ సంస్థల డైరెక్టర్ల వయసును 65కు పెంచాలి
- బీసీలకు 50 శాతం డైరెక్టర్ పోస్టులను ఇవ్వాలి
- బీసీ విద్యుత్ ఉద్యోగుల సమావేశంలో ఎంపీ ఆర్. కృష్ణయ్య

వివరాలు-3లో

## రాప్తాడు బహిరంగ సభకు సర్వం సిద్ధం



2 లో

- రాప్తాడు సమీపంలోని బైపాస్ రోడ్డు వద్ద సుమారు 250 ఎకరాల మైదానంలో సిద్ధం సభ కోసం ఏర్పాట్లు
- అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సిద్ధం సభ

వివరాలు-2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# మేడిగడ్డ వద్దే వద్దు

- వద్దని నిపుణుల సూచన
- అసెంబ్లీలో రేవంత్ రెడ్డి
- నిపుణుల కమిటీ సూచనలను కేసీఆర్ సర్కార్ తొక్కిపెట్టింది
- ఇంజనీర్ల కమిటీ సూచనలు బేఖాతర్
- క్షమాపణలు చెప్పి సహకరించండి
- మేడిగడ్డ పాపం కేసీఆర్‌ది
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజం



3 లో

తుమ్మిడిహెట్టి దగ్గరే ప్రాజెక్టు నిర్మించాలని వారు నియమించిన ఇంజనీర్ల కమిటీ స్పష్టం చేసిందని తెలంగాణ సీఎం అనుముల రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మేడిగడ్డ వద్ద నిర్మిస్తే నిరుపయోగమని ఐదుగురు ఇంజనీర్ల కమిటీ తేల్చిందని సీఎం తెలిపారు.

## కూటమికి ఆ పేరే నాకు ఇష్టం లేదు



6 లో

- ఇండియా కూటమి నుంచి వైదొలగిన నితీశ్ కుమార్
- ఎన్డీయేలో చేరి బీహార్‌లో మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన జేడీయూ అధినేత
- ఇండియా కూటమి కథ ఎప్పుడో ముగిసిందని వెల్లడి

## అసెంబ్లీలో
# గరం గరం

- అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం
- 10ఏళ్లలో ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించారని ఉత్తమ్ ఆరోపణ
- ఉద్యమ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని పబ్బం గడిపారని వ్యాఖ్య
- ఉత్తమ్ వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీశ్ రావు కౌంటర్

తెలంగాణ అసెంబ్లీలో ప్రాజెక్టులపై అధికార.. విపక్షాల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. పదేళ్లలో ఇరిగేషన్ శాఖను బీఆర్ఎస్ భ్రష్టు పట్టించిందని సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.



3 లో

## అంతా ఇంతే!



మనకు పదవులు రావాలంటే మరో ఐదేళ్లు ఆగాల్సిందేనా

## జగన్ సీఎం అయ్యాక
# బీసీలకు అన్యాయం

- శృంగవరపుకోటలో శంఖారావం సభకు హాజరైన నారా లోకేశ్
- ఎస్ కోటను అవినీతి కోటగా మార్చేశారు
- గెలిచాక ఇక్కడ ట్రైబల్ వర్సిటీ ఏర్పాటు చేస్తాం
- వంద సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసిన ఏకైక సీఎం జగన్
- ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

జగన్ సీఎం అయ్యాక బీసీలకు అన్యాయం చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ మద్యాన్ని నిషేధించారా? అని ప్రశ్నించారు. శృాంగవరపుకోటలో నిర్వహించిన టీడీపీ శంఖారావం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.



2 లో

# అసెంబ్లీలో శ్వేత పత్రం

- ఇరిగేషన్ రంగంపై సర్కారు వివరణ
- సభలో ప్రవేశపెట్టిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- దేశం అవాక్కయ్యేలా గత పదేళ్ళలో ఇరిగేషన్‌లో అవినీతి
- మూడు ప్రధాన నివేదికల ఆధారంగా విచారణ మరియు చర్యలు
- అసెంబ్లీలో ప్రభుత్వం స్పష్టీకరణ

తెలంగాణ ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో శ్వేతపత్రం విడుదల చేసింది. రాష్ట్రం లో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ తక్కువ ఖర్చుతో, వేగంగా పూర్తి చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.



3 లో

సూర్య
విజయవాడ
ఆదివారం
18 ఫిబ్రవరి 2024





# ప్రత్యేక హోదా ఇవ్వలేదనే ఆనాడు బీజేపీతో విభేదించాను

● పర్చూరు నియోజకవర్గం ఇంకొల్లులో రా కదలిరా సభ
● ప్రత్యేక హోదాపై జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారన్న చంద్రబాబు

ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వలేదనే ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో విభేదించానని టీడీపీ అధినేత చంద్రబాబు వెల్లడించారు. ప్రజల కోసమే తాను ఆ నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా ఇంకొల్లులో నిర్వహించిన రా కదలిరా సభలో ఆయన ప్రసంగించారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్న జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. కేంద్రం సాయం చేస్తామన్నా, ఆ సాయం అందుకోలేని స్థితిలో జగన్ ఉన్నారని చంద్రబాబు విమర్శించారు.

**ఇది పోయే ప్రభుత్వం... పోలీసులు కూడా మునిగిపోతారు!** ఇంకొల్లులో రా కదలిరా సభను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఇది పోయే ప్రభుత్వం... ఇలాంటి ప్రభుత్వాన్ని మోయాలని చూస్తే పోలీసులు కూడా మునిగిపోతారు. నోటీసుల్లో ఏం ఉందో చూడకుండానే సభ ఆపాలని ఎస్పీ అంటారా? మేం చట్టానికి లోబడే సభ ఏర్పాటు చేసుకున్నాం. అన్యాయంగా అడ్డుకోవాలని ప్రయత్నిస్తే తొక్కుకుంటూ వెళతాం... అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# జగన్ ఒక సైకో

● నా రాజకీయ అనుభవం ముందు జగన్ ఒక బచ్చా ● వైసీపీ నేతలు అడ్డం వస్తే తొక్కుకుంటూ పోతాం ● ఈ బకాసురుడు ఏదీ వదిలిపెట్టడు ● రాష్ట్రాన్ని చెరబట్టి వ్యవస్థలను నాశనం చేశాడు ● ఇంకొల్లు బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు



బాపట్ల నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : సీఎం జగన్ ఒక సైకో అని ఏపీను చెరబట్టి వ్యవస్థలను నాశనం చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. శనివారం ఇంకొల్లు బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. రా ..కదిలి రా అన్న పిలుపుతో పర్చూరు పోటెత్తిందని చెప్పారు. ఒక వైపు తెలుగుదేశం, మరో వైపు జనసైన్యం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో గెలుపు మనదేనని, అసలు అనుమానమే లేదని చెప్పారు. జగన్ రెడ్డి పర్చూరు పౌరుషం చూడాలని సవాల్ విసిరారు. జగన్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైందని, ఇంకా 52 రోజులే మిగిలి ఉన్నాయని చెప్పారు. 52 రోజుల తర్వాత టీడీపీ – జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని తెలిపారు. వైసీపీ నేతలు అడ్డం వస్తే తొక్కుకుంటా పోతాం.. ఆగేదే లేదని హెచ్చరించారు. వైసీపీను భూ స్థాపితం చేయడానికి సిద్ధమా అని కేడర్‌ను అడిగారు. రాముడికి కూడా కష్టాలు తప్పలేదని అన్నారు. రాజకీయాలను జగన్ కలుషితం చేశారని, అలాంటి వ్యక్తిని ఓడించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.



***ఈ బకాసురుడు ఏదీ వదిలిపెట్టడు :*** నీ పని, నీ పార్టీ పని ఫినిష్..ధైర్యం ఉంటే పరదాలు కట్టుకుని తిరగడం కాదు..స్వచ్ఛంధంగా వచ్చిన ప్రజలను చూడు. జగన్ నీకు ఇవే చివరి రోజులు. పర్చూరు సభను చూస్తే నీకు రాతలు నిద్ర రాదు. నీ డబ్బు సంచులు.. నీ దౌర్జన్యాలు...నీ అధికార దుర్వినియోగం..అక్రమ కేసులు ఆపలేవు. ప్రజల్లో నీ పాలనపై కసి, తిరుగుబాటు కనిపిస్తోంది. పోలీసులు పారాహుషారుగా ఉండాలి. పోయే ప్రభుత్వాన్ని మోస్తే మునిగిపోయేది మీరే. చట్టాన్ని గౌరవించండి. ఖాకీ దుస్తులు వేసుకున్న మీరు మళ్లీ ప్రజల మన్ననలు పొందేందుకు పని చేయాలి. మేము మీటింగ్ పెడితే అడ్డుకుంటావా... పిచ్చి జగన్ రెడ్డి. పర్చూరు మీటింగ్‌తో సైకో ప్యాంట్ తడిచిపోయింది. పర్చూరు సభ కోసం భూమి ఇచ్చిన కౌలు రైతు వెంకట నారాయణను అభినందిస్తున్నాం. ఒక బకాసురుడిని పర్చూరు పంపాడు. పులివెందుల నుంచే నీ పతనం మొదలవుతుంది. నా రాజకీయ అనుభవం ముందు జగన్ ఒక బచ్చా... జగన్ తండ్రే నాకు భయపడ్డాడు...అలాంటి బచ్చాకు నేను భయపడను. నన్ను పని చేయకుండా చేయడం నిన్ను పుట్టించిన వాడికి కూడా చేతకాదు. తండ్రిని అడ్డం పెట్టుకుని రూ. 43 వేల కోట్లను జగన్ దోచుకున్నాడని సీబీఐ, ఈడీ చెప్పింది. ఎంత దోచుకున్నా ఈ మనిషిలో మార్పు రాలేదు. ఊరూరు తిరిగాడు. మీకు ముద్దులు పెట్టాడు.. తల నిమిరాడు.. మీరు కరిగిపోయి ఓట్లు వేశారు. మిమ్ములను అడ్డుకుంటాడు.. కాళ్లు పట్టుకుంటాడు. ఆ తర్వాత మీ కాళ్లు లాగేస్తాడు. ల్యాండ్ , శ్యాండ్, వైను, మైను ఏది దొరికినా వదిలి పెట్టడు ఈ బకాసురుడు. జగన్‌కు ఉదయం అల్పాహారం ఇసుక, మధ్యాహ్నం భోజనం మైన్స్, రాత్రికి జే బ్రాండ్ మద్యం కావాలని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

***రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదు :*** రాష్ట్రవ్యాప్తంగా పులివెందుల పంచాయితీ చేస్తావా? మీరు చొక్కాలు మడతపెడితే మా వాళ్లు కుర్చీలు మడతపెడతారు అంటూ సీఎం జగన్ ను హెచ్చరించారు. ఆనాడు నేను అనుకుని ఉంటే జగన్ పాదయాత్ర చేయగలిగేవాడా? అని చంద్రబాబు ప్రశ్నించారు. రాజకీయాల ముసుగులో రౌడీయిజం చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేసే వాలంటీర్లను తాము అభినందిస్తామని, కానీ వైసీపీకి సేవ చేసే వాలంటీర్లపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని అన్నారు. టీడీపీ వచ్చాక పేదలను ఆదుకుంటామని, రెండు సెంట్ల స్థలం ఇచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

***పర్చూరు రాజకీయాలు రాష్ట్రానికే స్టడీ కేస్ వంటివి :*** పర్చూరు రాజకీయాలు రాష్ట్రానికే స్టడీ కేస్ వంటివి. వైసీపీ అధికారంలోకి వచ్చాక పర్చూరులో కబ్జాలు, రౌడీయిజం, దాడులు చేశారు. పర్చూరులో దొంగ ఓట్లు నమోదు చేసి గెలుద్దామని భావించారు. 14 వేల ఫారం–7 దరఖాస్తులు పెట్టారు. కానీ పర్చూరులో మా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హీరోలా పోరాడాడు. ఏలూరి సాంబశివరావు వల్ల ఆమంచి ఇంటికి..కథ కంచికి చేరింది. పర్చూరు గ్రానైట్ వ్యాపారులపై కేసులు పెట్టి వేధించారు. అధికారులు వైసీపీ మూకలతో వెళ్లి గ్రానైట్ వ్యాపారులను బెదిరించారు. గొట్టిపాటి రవికుమార్ కు రూ.3 వేల కోట్ల జరిమానా విధించారు. ఇక, బాపట్ల ఎంపీ ఉన్నాడు. కబ్జాలు, బెదిరింపులు, సెటిల్మెంట్లు..ఇవే అతడికి తెలిసింది. చెరుకు తోటలు కాల్చడం తప్ప బాపట్ల ఎంపీకి ఏం తెలుసు? అమరావతి రోడ్లపై మట్టిని కూడా దొంగిలించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మీకు రియల్ సినిమా చూపిస్తారు.

***జగన్ ఆ బటన్ ఎందుకు నొక్కలేదో :*** బటన్లు నొక్కుతున్నానని చెప్పే జగన్ మద్యపాన నిషేధంపై ఎందుకు బటన్ నొక్కలేదు? అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సీపీఎస్ రద్దు అన్నారు. మరి ఆ బటన్ ఎందుకు నొక్కలేదు? వైసీపీ పాలనలో ఏటా రూ.30 వేల కోట్ల ఆదాయం తగ్గింది. జగన్ పాలనలో ప్రజల తలసరి ఆదాయం పడిపోయింది.

## వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలు

ఇంకొల్లు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : అవినీతి, నల్లధనం, అక్రమాలతో జగన్ రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లులో నిర్వహించిన రా.. కదలిరా బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజకీయాలను కలుషితం చేసిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని.. మరో 52 రోజుల తర్వాత తెదేపా–జనసేన ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్‌కు అభ్యర్థులు దొరక్క సందిగ్ధంలో పడ్డారని, వై నాట్ పులివెందుల అనేదే తమ నినాదమన్నారు. చిల్లర రాజకీయాలు వద్దు. గౌరవంగా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని సూచించారు.

అడ్డం వస్తే తొక్కుకుని పోతాం : పోయే ప్రభుత్వాన్ని మోస్తే పోలీసులే మునిగిపోతారు. టీడీపీ సభను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. నోటీసులో ఏం ఉందో చూడకుండా సభ ఆపాలని ఎస్పీ అంటారా? మనం చట్ట ప్రకారం వెళ్తున్నాం.. అడ్డం వస్తే తొక్కుకుని పోతాం. జగన్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికలకు ముందే మన గెలుపు ఖాయమైంది. పర్చూరు నియోజకవర్గంలో గ్రానైట్ వ్యాపారులపై వైసీపీ నేతలు కేసులు పెట్టించి వేధించారు. మైనింగ్ అధికారులు వైసీపీ మూకలతో వెళ్లి వ్యాపారులను బెదిరించారు. అధికారం ఉందని ఆంబోతుల మాదిరిగా ఊరు మీద పడ్డారు. గొట్టిపాటి రవికుమార్‌కు రూ.3 వేల కోట్ల జరిమానా విధించారు. చివరకు నేను, పవన్ కల్యాణ్ కూడా వైసీపీ బాధితులమే. మాట్లాడితే జగన్ బటన్ నొక్కానని చెబుతున్నారు. అందుకే ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. చెత్త, నీరు, ఆస్తిపై పన్నులు పెంచారు. మద్యపాన నిషేధం, జాబ్ క్యాలెండర్‌పై జగన్ ఎందుకు బటన్ నొక్కలేదు. జగన్ పెట్టే ప్రతి స్కీమ్ వెనుక స్కామ్ ఉంటుంది. ఇలాంటి దోపిడీ ఎప్పుడూ చూడలేదు. నాలుగో రాజధాని హైదరాబాద్ అంటున్నారు.

అమరావతి రాజధాని అని అసెంబ్లీలో చెప్పారు. మాట మార్చి 3 రాజధానులు అన్నారు. ఇప్పుడు నాలుగో రాజధాని హైదరాబాద్ అంటున్నారు. అమరావతి నిర్మాణం ఆపి రాష్ట్రంలో ఉపాధి లేకుండా చేశారు. అమరావతి పూర్తయితే రాష్ట్రం పరిస్థితి మరోలా ఉండేది. ఆనాడు బీజేపీతో విభేదించింది ప్రజల కోసం, రాష్ట్రం కోసమే. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారు. కేంద్రం సాయం చేస్తామన్నా తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారని చంద్రబాబు చెప్పారు.

# జగన్ సీఎం అయ్యాక బీసీలకు అన్యాయం

● శృంగవరపుకోటలో శంఖారావం సభకు హాజరైన నారా లోకేశ్ ● ఎస్ కోటను అవినీతి కోటగా మార్చేశారు ● గెలిచాక ఇక్కడ ట్రైబల్ వర్సిటీ ఏర్పాటు చేస్తాం ● వంద సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసిన ఏకైక సీఎం జగన్ ● ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్ ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



శృంగవరపుకోట నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : జగన్ సీఎం అయ్యాక బీసీలకు అన్యాయం చేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. మద్య నిషేధం చేశాకే ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్ మద్యాన్ని నిషేధించారా? అని ప్రశ్నించారు. శృంగవరపుకోటలో నిర్వహించిన టీడీపీ శంఖారావం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజల కన్నీరు నుంచి బాబు సూపర్ 6 మేనిఫెస్టో వచ్చింది. దీనిని చూసి జగన్ భయపడుతున్నారు. క్రికెటర్ వైసీపీ లోకి వస్తే ఎంతిస్తావని అతడిని అడిగారు. జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది. అందుకే ఎమ్మెల్యేలను మార్చుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలనే మార్చారు. జగన్ పాలనలో ముమ్మాటికీ జరిగింది సామాజిక అన్యాయమే. బీసీలంటే జగన్‌కు చిన్నచూపని ఆ పార్టీ ఎమ్మెల్యేలే అంటున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రావాల్సిన 10 శాతం రిజర్వేషన్‌ను కూడా ఇవ్వలేదు. ఎర్ర బుక్ చూసి కూడా జగన్ వణికిపోతున్నారు. ఆయన కటింగ్..ఫిటింగ్ మాస్టర్. పచ్చ బటన్ నొక్కి రూ.10 వేసి ఎర్ర బటన్ నొక్కి రూ.100 లాగుతున్నారు. త్వరలో గాలిపై కూడా పన్ను వేస్తారేమో. వంద సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసిన ఏకైక సీఎం జగన్ అని లోకేశ్ మండిపడ్డారు.

***ఓ క్రికెటర్ వైసీపీలోకి వస్తే ఎంతిస్తావని అడిగారు:*** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఉమ్మడి విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో శంఖారావం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ నాయకత్వంపై ధ్వజమెత్తారు. ఒకప్పుడు టీడీపీ హయాంలో అభివృద్ధి కోటగా ఉన్న శృంగవరపుకోటను ఇవాళ అవినీతి కోటగా మార్చేశారని విమర్శించారు. విశాఖలో జగన్ రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టుకుంటుంటే, ఇక్కడి ఎమ్మెల్యే రూ.50 కోట్లతో ప్యాలెస్ కట్టుకుంటున్నాడని అన్నారు. మన డబ్బులు దోచేసి ఇళ్లు కట్టుకుంటున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతిలో పోటీ పడుతున్నారని విమర్శించారు. ఓ క్రికెటర్ వైసీపీలోకి వస్తే ఎంతిస్తావని అతడ్ని అడిగారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ–జనసేన అభ్యర్థిని గెలిపించాలని, ఇక్కడ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే బాధ్యత తాను తీసుకుంటానని లోకేశ్ హామీ ఇచ్చారు. సీఎం జగన్ కు ఇప్పుడు ఓటమి భయం పట్టుకుందని, అందుకే నియోజకవర్గాల ఇన్చార్జిలను మార్చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. అయితే, ఎస్సీ, ఎస్టీ, బీసీలనే మార్చుతున్నాడని ఆరోపించారు.

***ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం జగన్ :*** ఉత్తరాంధ్రకు పట్టిన దరిద్రం సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. శనివారం విశాఖ పెందుర్తి నియోజకవర్గం, పురుషోత్తపురంలో, శంఖారావం సభ నిర్వహించారు. ఈ సభల్లో నారా లోకేష్ ప్రసంగించారు. ఏపీకి రాజధాని పేరుతో జగన్ మూడు ముక్కలాటలాడారని మండిపడ్డారు. విశాఖ రాజధాని అంటూ వేల కోట్ల భూములు కొట్టేశారని ఆరోపించారు. ఉత్తరాంధ్రాను మూడు కుటుంబాలు అవినీతి మయంగా చేశారని, వాటిలో ఒకటి మంత్రి బొత్స సత్యనారాయణ. రెండు విజయసాయిరెడ్డి, మూడు వైవీ సుబ్బారెడ్డి కుటుంబాలని చెప్పారు. వీళ్లంతా ఎక్కడ భూములు దొరికినా, గనులు దొరికినా దోచేస్తారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను టీడీపీ కాపాడుకుంటుందని చెప్పారు. విశాఖకు ఇచ్చిన ఏ హామీలను వైసీపీ ప్రభుత్వం అమలు చేయలేదని ధ్వజమెత్తారు. విశాఖలో ఉన్న భూములను సైతం కబ్జా చేస్తున్నారని చెప్పారు. షుగర్ ఫ్యాక్టరీలను తిరిగి తెరిపిస్తానన్నాడని, ఇంతవరకు ఈ పని కూడా జగన్ చేయలేదని చెప్పారు. యువతకు ఐటీ ఉద్యోగాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చాడని, ఏపీలో ఉన్న పరిశ్రమలు కూడా పోయే పరిస్థితికి తీసుకొచ్చాడని ధ్వజమెత్తారు.

# రాప్తాడు బహిరంగ సభకు సర్వం సిద్ధం

● రాప్తాడు సమీపంలోని బైపాస్ రోడ్డు వద్ద సుమారు 250 ఎకరాల మైదానంలో సిద్ధం సభ కోసం ఏర్పాట్లు ● అనంతపురం జిల్లా రాప్తాడులో ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సిద్ధం సభ



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సిద్ధం సభకు సర్వం సిద్ధమైంది. అనంతవురం జిల్లా రాప్తాడులో ఆదివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సిద్ధం సభ జరగనుంది. రాయలసీమ జిల్లాల నుంచి లక్షలాది మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో హాజరుకానున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ. సిద్ధం సభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇప్పటికే భీమిలి, దెందులూరు బహిరంగ సభలు విజయవంతమయ్యాయి. ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడులో సిద్ధం సభ జరగనుంది. రాప్తాడు సమీపంలోని బైపాస్ రోడ్డు వద్ద సుమారు 250 ఎకరాల మైదానం లో సిద్ధం సభ కోసం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రాయలసీమలోని అనంతపురం, కర్నూలు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాలకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరుకానున్నారు. లక్షలాది మంది వచ్చే సిద్ధం సభ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి వెల్లడించారు. రాప్తాడు బైపాస్ వద్ద బహిరంగ సభకు ఏర్పాట్లు చేశారు. పరిసర ప్రాంతాల్లో 16 చోట్ల వాహనాల పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ – బెంగళూరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలను విధించారు పోలీసులు. బెంగళూరు నుంచి వచ్చే భారీ వాహనాలు కళ్యాణ దుర్గం మీదుగా మళ్లిస్తారు. అలాగే హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళ్లే భారీ వాహనాలను ధర్మవరం మీదుగా మళ్లిస్తారు. ఈ ఆంక్షలు భారీ వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది. సాధారణ ప్రయాణికుల వాహనాలు యథావిధిగా రాప్తాడు హైవే పై వెళ్లవచ్చు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధం సభకు పెద్ద సంఖ్యలో జనం వస్తారని, ఆ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం తెలిపారు.

## జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 ప్రయోగం విజయవంతం



శ్రీహరికోట, సూర్య బ్యూరో ప్రతినిధి : భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్(శ్రీహరికోట) నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్‌వీ–ఎఫ్14 వాహక నౌక ఇన్సాట్–3డీఎస్ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లింది. 18.46 నిమిషాల అనంతరం 2,275 కిలోల బరువు ఈ ఉపగ్రహాన్ని నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇన్సాట్–3 డీఎస్‌ను వాతావరణ పరిశీలనలను మెరుగుపరచడానికి, భూమి, సముద్ర ఉపరితలాలను పర్యవేక్షించడానికి రూపొందించారు. తద్వారా వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరిక వ్యవస్థలను మెరుగుపరుస్తుంది. ప్రస్తుతం కక్ష్యలోని ఇన్సాట్–3డీ, ఇన్సాట్–3డీఆర్ ఉపగ్రహాలతో కలిసి ఇది పనిచేస్తుంది. ప్రయోగం విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బందికి ఛైర్మన్ సోమనాథ్ అభినందనలు తెలిపారు. ఇన్సాట్–3డీఎస్‌తో భూ, సముద్ర వాతావరణంపై కచ్చితమైన సమాచారం అందుతుందన్నారు. జీఎస్ఎల్‌వీ–ఎఫ్14 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ వాహకనౌక 2,275 కిలోల బరువు గల వాతావరణ ఉపగ్రహం ఇన్‌శాట్–3డీఎస్‌ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశ పెట్టింది. తిరుపతి జిల్లా సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి ఇవాళ సాయంత్రం 5.35 గంటలకు దీనిని ప్రయోగించారు. పదేళ్ల పాటు ఈ ఉపగ్రహం సేవలందించనుంది. గతంలో ప్రయోగించిన ఇన్‌శాట్3డీ, ఇన్‌శాట్3డీఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగానే ఇన్‌శాట్3డీఎస్‌ని పంపించారు. సుమారు 2,275 కిలోల బరువైన ఇన్‌శాట్3డీఎస్ ఉపగ్రహంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్లున్నాయి. ఈ పేలోడ్లు వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరికల కోసం మెరుగైన వాతావరణ పరిశీలన, భూమి, సముద్ర ఉపరితలాల పర్యవేక్షణ విధులను చేపడతాయి.

***జీఎస్ఎల్‌వీ ఎఫ్14 గ్రాండ్ సక్సెస్ : సీఎం జగన్ హర్షం***

జీఎస్ఎల్‌వీ ఎఫ్14 రాకెట్ ప్రయోగం విజయవంతంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చిన ఇస్రో బృఎందాన్ని సీఎం అభినందించారు. భవిష్యత్‌లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్షించారు.

## తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ అధినేత




అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి :తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఏపీ మాజీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా నా శుభాకాంక్షలు... కలకాలం ఆనందం, ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కేసీఆర్ పుట్టిన రోజు కావడంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా శుభాకాంక్షలు తెలిపారు. పోరాట పటిమతో అంచెలంచెలుగా ఎదిగిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా కూడా శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీతో పొత్తు ఆ రెండు పార్టీలకే అరిష్టం



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో టీడీపీ, జనసేనలతో బీజేపీ పొత్తు పెట్టుకునే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృాఎష్ణ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పొత్తు ఆ పార్టీలకే కాకుండా రాష్ట్రానికి కూడా అరిష్టమని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం జగన్ ఢిల్లీలో తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. అమరావతికి ఆమోదం తెలిపి... అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులు అంటూ డ్రామా చేశారని... ఇప్పుడు ఉమ్మడి రాజధాని అంటున్నారని ఎద్దేవా చేశారు. ఏపీలో జగన్ పని అయిపోయిందని రామకృాఎష్ణ అన్నారు. రాష్ట్రాన్ని పాలించడానికి జగన్ అనర్హుడని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కేసీఆర్ ను ఇంటికి పంపించారని... ఇప్పుడు జగన్ ను ఇంటికి పంపేందుకు ఏపీ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కర్నూలు న్యాయ రాజధాని ప్రపోజల్ ను జగన్ కనీసం ఢిల్లీకి కూడా పంపించలేదని విమర్శించారు. రైతులకు ఇచ్చిన ఏ హామీని ప్రధాని మోదీ అమలు చేయలేదని రామకృాఎష్ణ అన్నారు. పదేళ్ల పాలనలో దేశాన్ని మోదీ అప్పులపాలు చేశారని విమర్శించారు. 156 లక్షల కోట్ల అప్పులు చేశారని దుయ్యబట్టారు. రైతులు రోడ్డెక్కకుండా కేంద్ర ప్రభుత్వం అనేక ఆంక్షలను విధించిందని చెప్పారు.

## నేను ఎన్నికల్లో పోటీ చేయనని ఎక్కడా చెప్పలేదు : నాగబాబు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి :మెగా బ్రదర్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు గత ఎన్నికల్లో నర్సాపురం ఎంపీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపా లయ్యారు. అయితే ఈసారి కూడా పోటీ చేస్తారా, లేక పోటీకి దూరంగా ఉంటారా అనే అంశంపై నాగబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో పవన్ కల్యాణ్, చంద్రబాబు ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. పోటీ చేసే అంశంపై త్వరలోనే స్పష్టత వస్తుంది అని వివరించారు. కాగా, నాగబాబు అనకాపల్లి జిల్లా యలమంచిలిలో ఇల్లు తీసుకోవడంతో ఆయన ఎంపీగా పోటీ చేసేది అనకాపల్లి స్థానం నుంచే అని ప్రచారం జరుగుతోంది. ఇటీవల అనకాపల్లి పార్లమెంటు స్థానం పరిధిలోని పాయకరావుపేట నియోజకవర్గ సమీక్ష కూడా నిర్వహించారు. టీడీపీతో పొత్తు నేపథ్యంలో, తమ ప్రభావం ఎక్కువగా ఉండే ఉత్తరాంధ్రలో అధిక స్థానాల్లో పోటీ చేయాలని జనసేన భావిస్తున్నట్టు తెలుస్తోంది.

# కాంగ్రెస్ నేతలతో భేటీ అంటూ ప్రచారం



- తీవ్రంగా స్పందించిన ఈటల రాజేందర్
- కాంగ్రెస్ నేతలతో ఈటల మాట్లాడుతున్న ఫొటో వైరల్
- భేటీ వార్తలను ఖండించిన ఈటల రాజేందర్
- బీజేపీ కార్పొరేటర్ గృహప్రవేశానికి హాజరై అందరితో కలిసి మాట్లాడానని వివరణ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారా? అంటూ సోషల్ మీడియాలో ఓ ఫొటో వైరల్గా మారింది. ఈ ప్రచారంపై ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. కాంగ్రెస్ నేతలతో భేటీ వార్తలను ఆయన శనివారం తీవ్రంగా ఖండించారు. తనను బద్నాం చేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ కార్పొరేటర్ నరసింహారెడ్డి గృహప్రవేశానికి తాను హాజరయ్యానని ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కూడా వచ్చారని తెలిపారు. ఈ సమయంలో వారితో కలిసి తాను భోజనం చేసినట్లు చెప్పారు. కానీ కాంగ్రెస్ నేతలతో తాను ప్రత్యేకంగా భేటీ కాలేదన్నారు. ఆ కార్యక్రమంలో అందరితో కలిసి మాట్లాడాను అందరితో కలిసి భోజనం చేశానని స్పష్టం చేశారు. కానీ ఫొటోపై దుష్ప్రచారం సరికాదన్నారు.

# మేడిగడ్డ వద్దే వద్దు



- వద్దని నిపుణుల సూచన
- అసెంబ్లీలో రేవంత్ రెడ్డి
- నిపుణుల కమిటీ సూచనలను కేసీఆర్ సర్కార్ తొక్కిపెట్టింది
- ఇంజనీర్ల కమిటీ సూచనలు బేఖాతర్
- క్షమాపణలు చెప్పి సహకరించండి
- మేడిగడ్డ పాపం కేసిఆర్‌ది
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: తుమ్మిడిహెట్టి దగ్గరే ప్రాజెక్టు నిర్మించాలని వారు నియమించిన ఇంజనీర్ల కమిటీ స్పష్టం చేసిందని తెలంగాణ సీఎం అనుముల రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మేడిగడ్డ వద్ద నిర్మిస్తే నిరుపయోగమని ఐదుగురు ఇంజనీర్ల కమిటీ తేల్చిందని సీఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల శాఖపై శ్వేత పత్రం శని వారంనాడు అసెంబ్లీలో విడుదల చేసింది. ఈ శ్వేతపత్రంపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ చర్చలో భారత రాష్ట్ర సమితి తరవున మాజీ మంత్రి హరీష్ రావు చర్చలో పాల్గొన్నారు. హరీష్ రావు ప్రసంగిస్తున్న సమయంలో తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారు. గోదావరి ప్రాజెక్టులపై రిటైర్డ్ ఇంజనీర్లతో ఆనాటి సీఎం కేసీఆర్ ఒక కమిటీ వేశారని ఆయన గుర్తు చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీ 14పేజీల నివేదిక ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన తప్పులకు క్షమాపణలు చెప్పి సహకరిస్తే హరీష్ కు గౌరవం ఉండేదని సీఎం అనుముల రేవంత్ రెడ్డి చెప్పారు.

చేసిన తప్పులను కప్పివుచ్చుకునేందుకు వాళ్లు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రాణహిత చేవెళ్లకు అడ్డంకులను తొలగించేందుకు మహారాష్ట్ర సీఎంతో , ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ఏపీ సీఎం చర్చించిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. 2012 లో స్టాండింగ్, కో-ఆర్డినేషన్ కమిటీలను వేసినట్టుగా సీఎం చెప్పారు. ఆనాడు ప్రాణహిత వల్ల మహారాష్ట్రలో ముంపుకు గురయ్యేది 1850 ఎకరాల పట్టా భూములు మాత్రమేనన్నారు.

మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు నిర్మించాలనే ఆలోచన కేసీఆర్ దేనని రేవంత్ రెడ్డి చెప్పారు. మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు కట్టాలని కేసీఆర్ కు ఏ దేవుడు కలలోకి వచ్చి చెప్పారో తెలియదన్నారు. ఈ నివేదికను తొక్కిపెట్టి మామా అల్లుళ్లు ప్రాజెక్టు నిర్మించారన్నారు. ఇదే విషయాన్ని తొమ్మిదేళ్ల క్రితం మేడిగడ్డ మేడిపండేనా అని ఓ పత్రికలో రాసిన కథనాన్ని రేవంత్ రెడ్డి సభలో చూపారు. తెలంగాణ ఖజానాను కొల్లగొట్టేందుకు ఇంత దుర్మార్గానికి తెగపడ్డారని సీఎం ఆరోపించారు. కేసీఆర్ , హరీష్ కలిసి రాష్ట్రానికి ఎంత ద్రోహం చేశారో వాళ్లు తెలుసుకోవాలన్నారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయిని కాదు, కాళేశ్వరం తెలంగాణకు ఒక కళంకంగా మిగిలిపోయిందని ఆయన తెలిపారు. క్షమాపణలు చెప్పాల్సిందిపోయి.. నిస్సిగ్గుగా సభలో నిలబడి మమ్మల్ని ప్రశ్నిస్తారా? అని హరీష్ రావుపై సీఎం మండిపడ్డారు. ప్రాజెక్టులు పగిలిపోతుంటే క్షమాపణలు చెప్పకుండా.. ఇంకా వాదిస్తారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ పాపాలకు మామా అల్లుళ్లు కారణం కాదా? అని రేవంత్ రెడ్డి నిలదీశారు. ఇలాంటి పరిస్థితుల్లో మొండి వాదనలు, తొండి వాదనలు వద్దని హరీష్ రావుకు సీఎం సూచించారు. మీరు నియమించిన అధికారుల నివేదికనే మీరు తప్పు పడతారా? అని ప్రశ్నించారు.

చేవెళ్లలో ప్రాజెక్టు ఆపితే ఆనాడు ధర్నా చేసిన మా అక్క ఇప్పుడు వారి పక్కనే ఉందని సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు దీక్షలు, ధర్నాలు చేసిన సబితక్క.. ఈనాడు హరీష్ రావును సమర్థిస్తున్నారా అని సీఎం ప్రశ్నించారు. జరిగిన తప్పులకు క్షమాపణ చెప్పాలన్నారు. చెప్పి... సిట్టింగ్ జడ్జి లేదా రిటైర్డ్ జడ్జి విచారణకు వచ్చినవుడు ఎవరి ఒత్తిడితో ఇలా చేశారో కన్ఫెక్షన్ స్టేట్ మెంట్ ఇవ్వాలని హరీష్ రావుకు సూచించారు సీఎం రేవంత్ రెడ్డి.

## బీజేపీ సీబీఐ విచారణ అడగడం పెద్ద జోక్



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ సీబీఐ విచారణ అడగడం ఒక పెద్ద జోక్ అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీ ఒకటే వ్యవహార శైలిలో నడుస్తున్నాయని ప్రజలకు తెలుసన్నారు. బీఆర్ఎస్, బీజేపీకి మధ్య సయోధ్య ఉందని.. అందుకే ఎమ్మెల్సీ కవిత బయట ఉందన్నారు. కవితను రెండేళ్ల నుంచి ఎందుకు అరెస్ట్ చేయలేకపోయారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాళేశ్వరంపై ఎందుకు సీబీఐ దర్యాప్తు వేయలేకపోయారని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతిని సీబీఐకి అప్పగిస్తే కేసీఆర్ సేఫ్ అవుతారన్నారు. కుట్రపూరితంగా కేసీఆర్‌ను కాపాడటానికి బీజేపీ కాళేశ్వరంపై సీబీఐ దర్యాప్తు కోరుతోందని విమర్శించారు. కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగిస్తే కేసీఆర్ సేఫ్‌గా ఉంటారని బీజేపీ నేతలు ఆలోచన చేస్తున్నారన్నారు. కేసీఆర్ జుట్టును వారి చేతిలో పెట్టుకోవాలని బీజేపీ చూస్తోందన్నారు. కేసీఆర్‌ను కాపాడే కుటిల బుద్ధి బీజేపీ నేతల్లో కనిపిస్తోందని నారాయణ వ్యాఖ్యలు చేశారు.

## బీసీల రిజర్వేషన్లు పెంచాలి

- విద్యుత్ సంస్థల డైరెక్టర్ల వయసును 65కు పెంచాలి
- బీసీలకు 50శాతం డైరెక్టర్ పోస్టులను ఇవ్వాలి
- బీసీ విద్యుత్ ఉద్యోగుల సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః విద్యుత్ సంస్థలో బీసీ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, అందుకోసం రాజ్యాంగాన్ని సవరించి న్యాయం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం కాచిగూడలోని హోటల్ అభినందన్‌లో బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం సమావేశం జరిగింది. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేసిన సమావేశానికి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోడె పాక కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ సంస్థలైన స్థలైన ట్రాన్స్కో జెన్కో ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ లలో డైరెక్టర్ పోస్టుల భర్తీ కోసం ప్రకటనలు జారీ చేశారు. అందులో ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసినటువంటి జీవోల ఆధారంగా గరిష్ట వయస్సు పరిమితి 62గా నిబంధన పెట్టారు. కానీ, 2012లో జీవో 18లో తెలిపిన ప్రకారం గరిష్ట వయస్సు పరిమితి 65గా ఉండేది. 2013లో జీవో 18ని సవరిస్తూ గరిష్ట వయస్సును 62గాపెట్టారు అప్పుడు ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 58 సంవత్సరాలుగా ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 61 సంవత్సరాలుగా పెంచారు. ఆవిధంగా చూసినట్లయితే డైరెక్టర్ పోస్టులకు గరిష్ట వయస్సు పరిమితిని 62 నుండి 65 సంవత్సరాలకు పెంచవలసి ఉంది. మరోవైపు విద్యుత్ సంస్థల్లో బీసీ, ఓసీ ఉద్యోగులు చీఫ్ ఇంజనీర్ స్థాయి పదోన్నతి పొందలేకపోతున్నారు. అందుకు కారణం పదోన్నతుల్లో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు కల్పిస్తున్న రిజర్వేషన్లను లోపభూయిష్టంగా అమలు చేశారు. ప్రస్తుతం విద్యుత్ సంస్థల్లో చీఫ్ జనరల్ మేనేజర్, చీఫ్ ఇంజనీర్ స్థాయి పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు సుమారుగా 30 మంది అర్హత కలిగి ఉన్నారు, బీసీలను పరిశీలించినట్లయితే. మొత్తం విద్యుత్ సంస్థల్లో 8 మంది మాత్రమే డైరెక్టర్ పోస్టుకు అర్హతకలిగి ఉన్నారు. ఈ విధంగా గరిష్ట వయసు పరిమితిని 65కు పెంచకుండా డైరెక్టర్ ఉద్యోగుల డైరెక్టర్ పోస్టులను నియమించినట్లయితే బీసీ, ఓసీలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. అందుకే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి వెంటనే స్పందించి డైరెక్టర్ పోస్టుల భర్తీలో గరిష్ట వయస్సును 62 నుంచి 65కు పెంచి నియామకాలు చేపట్టాలి. అదేవిధంగా డైరెక్టర్ పోస్టుల నియామకాల్లో 50 శాతం పోస్టులను బీసీలచే భర్తీ చేయాలి అని కృష్ణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జి బ్రహ్మేంద్రరావు, పి యాదగిరి, డాక్టర్ చంద్రుడు, ఎం విజయకుమార్, ఎం అశోక్ కుమార్, మారం శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, వేణు తదితర నాయకులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో శ్వేత పత్రం

## ఇరిగేషన్ రంగంపై సర్కార్ వివరణ

- సభలో ప్రవేశపెట్టిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- దేశం అవాక్కయ్యేలా గత పదేళ్ళలో ఇరిగేషన్‌లో అవినీతి
- మూడు ప్రధాన నివేదికల ఆధారంగా విచారణ మరియు చర్యలు
- అసెంబ్లీలో ప్రభుత్వం స్పష్టీకరణ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ :తెలంగాణ ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో శ్వేతపత్రం విడుదల చేసింది. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ తక్కువ ఖర్చుతో, వేగంగా పూర్తి చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనసభలో నీటిపారుదల రంగంపై ఆయన శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులలో అవినీతికి చోటులేకుండా, సమర్థ వినియోగంతో, అత్యధిక ఆయకట్టుకు నీరు అందించేందుకు అవసరం అయిన నిధులను సమకూర్చుకునే కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సగం కంటే ఎక్కువ పూర్తి అయిన కారణంగా ప్రధానమంత్రి కృషి సించాయ్-పథకం కింద నిధులు సమకూర్చుకుని వేగంగా పూర్తి చేస్తామని చెప్పారు. కృష్ణానది జలాలలో రాష్ట్ర వాటా సాధించుకునేందుకు చర్యలు తీసుకుంటూ,పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేసి దక్షిణ తెలంగాణలో ఆయకట్టుకు సాగునీరందిస్తామని చెప్పారు. ఎన్ డిఎస్ఏ, కాగ్, విజిలెన్స్ నివేదికల ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి పలుచోట్ల డిజైన్, నిర్మాణం, నిర్వహణ ప్రక్రియల్లో పలు లోపాలు వెలుగుచూశాయనీ, మేడిగడ్డ ఆనకట్ట కుంగుబాటుకు కూడా అవే కారణాలని మంత్రి చెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ మూడు జలాశయాల్లోనూ ఇవే లోపాలున్నాయని చెప్పారు.

అన్నారం బ్యారేజీలో కూడా తాజాగా లీకేజీలు వెలుగుచూశాయనీ, పగుళ్ళు ఏర్పడ్డాయని, ఆనకట్ట ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ, విజిలెన్స్ కమిటీ నివేదిక, కాగ్ నివేదికలను ఉటంకిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టులో చోటు చేసుకున్న లోపాలను మంత్రి శాసన సభకు వివరించారు. దేశం అవాక్కయ్యే రీతిలో కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని కాగ్ నివేదికను ఉటంకిస్తూ మంత్రి పేర్కొన్నారు. మొదట 1800 కోట్ల పనులకు మేడిగడ్డ ఆనకట్ట కోసం టెండర్లు పిలిచినా ఎలాంటి అనుమతులు లేకుండానే ఈ ఖర్చును 4500 కోట్ల రూపాయిలకు పెంచినట్లు చెప్పారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఇంత అవినీతి మరెక్కడా జరగలేదన్నారు. మల్లన్న సాగర్ జలాశయాన్ని కనీస సిస్మిక్ నివేదికలు లేకుండానే నిర్మించారనీ, 25 వేల కోట్ల రూపాయిలపైగా కాంట్రాక్టులను డీటైల్డ్ ప్రాజెక్టు నివేదికలు లేకుండానే గత ప్రభుత్వం అప్పగించిందని చెప్పారు. గత పదేళ్లలో ఇరిగేషన్ శాఖలో జరిగిన అవినీతి మరి ఎక్కడ జరగలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శ్వేత పత్రాన్ని శాసనసభలో విడుదల చేసిన సందర్భంగా మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అనేక అంశాలను సభకు వివరించారు. గత బిఆర్ఎస్ సర్కారుపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా అధికార పక్షం మరియు ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలు చెలరేగాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు జోక్యం చేసుకున్నారు. ప్రధానమైన ఇరిగేషన్ రంగంపై వివరన ఇచ్చారు. ప్రతిపక్ష విమర్శలను తిప్పికొట్టారు.

# 21 నుంచి మేడారం జాతర

- జాతరకు 6వేల బస్సులు
- భక్తగణం కోసం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు

తెలంగాణ ఎయాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6 వేల ప్రత్యేక బస్సులను నడువుతోంది. మేడారం శ్రీ సమ్మక సారలమ్మ జాతర ఈ నెల 21 నుంచి 24 వరకు జరుగుతుండగా... భక్తుల రద్దీ దృఎష్ట్యా ఈ నెల 18 నుంచి 25వ తేది వరకు 8 రోజుల పాటు ప్రత్యేక బస్సులను సంస్థ నడువుతోంది. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మేడారం జాతరకు అమల్లో ఉన్నందున.. ఈ జాతరను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ స్కీం అమల్లోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు సగటున 9.02 లక్షల మంది అదనంగా టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం జాతరకు 30 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తోన్న టీఎస్ఆర్టీసీ.. భక్తుల రద్దీకి తగ్గట్టుగా ప్రత్యేక బస్సులు నడిపేలా అన్ని చర్యలు తీసుకుంటోంది. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాల నుంచి మేడారానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఆయా జిల్లాల్లో 51 ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లను సంస్థ గుర్తించింది. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దపల్లి, మహబుబాబాద్, కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్లకు భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్యాంపులను ఏర్పాటు చేసి.. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను సంస్థ చేసింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి కూడా మేడారానికి ప్రత్యేక బస్సులను సంస్థ నడువుతోంది. అందుకు ఎంజీబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్ లో క్యాంపులను ఏర్పాటు చేసింది. మేడారం జాతరలో దాదావు 15 వేల మంది ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. వారికి వసతి, భోజనం విషయంలో ప్రత్యేక చర్యలను సంస్థ తీసుకుంటోంది. సిబ్బందికి సరిపడా రెస్ట్ రూంలను నిర్మించింది.



**జాతరకు టీఎస్ఆర్టీసీ ఏర్పాట్లులివే:** మేడారంలో 55 ఎకరాల విస్తీర్ణంలో తాత్కాలిక బస్టాండ్ తో కూడిన బేస్ క్యాంప్ ను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసింది. ఈ బేస్ క్యాంప్ లో సిబ్బందికి వసతి, భోజన సౌకర్యం కల్పించడంతో పాటు భక్తులను గమ్యస్థానాలకు చేర్చేందుకు 7 కిలోమీటర్ల పొడువున 50 క్యూలైన్లను ఏర్పాటు చేసింది. తాడ్వాయి, కామారాల్లో దాదావు 30 ఎకరాల విస్తీర్ణంలో 5 చోట్ల 2 వేల బస్సుల పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసింది. తిరుగు ప్రయాణ భక్తులకు టికెట్ల జారీ కోసం తాడ్వాయిలో 7 ఎకరాల స్థలంలో ఎమర్జెన్సీ టికెట్ ఇష్యూయింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. బస్సుల మెయిన్ టెన్స్ కోసం గట్టమ్మ తల్లి దేవాలయం. మేడారం. పసాలలో గ్యారెజీలను ఏర్పాటు చేసింది.

**భక్తుల ఇంటికే మేడారం శ్రీ సమ్మక్క పారలమ్మ ప్రసాదం**

తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఒక పవిత్ర కార్యానికి టీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. గత జాతరలో మాదిరిగానే ఈసారి కూడా శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తుల ఇంటికి చేర్చే సేవను అందిస్తోంది. ఈ మేరకు దేవాదాయ శాఖతో టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దేవస్థానం నుంచి అమ్మవార్ల ప్రసాదంతో పాటు పసువు, కుంకుమలను భక్తులకు సంస్థ అందజేయనుంది. మేడారం మహా జాతర ఈ నెల 21 నుంచి 24వ తేది వరకు జరుగుతుండగా.. ఈ నెల 14 నుంచి 25వ తేదీ వరకు ఆన్లైన్/ఆఫ్ లైన్ లో అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తులు బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని టీఎస్ఆర్టీసీ కల్పించింది. భక్తులు రూ.299 చెల్లించి సమీపంలోని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్(కార్గో) కౌంటర్లలో, పీసీసీ ఏజెంట్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ల వద్ద మేడారం ప్రసాదాన్ని బుకింగ్ చేసుకోవచ్చు. ప్రసాదాన్ని బుక్ చేసుకున్న భక్తులకు మేడారం జాతర అనంతరం నేరుగా వారి ఇంటికే ప్రసాదాన్ని సంస్థ అందజేస్తుంది.

## మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లు

- 21 నుంచి 24 వరకు నడపనున్న రైల్వేశాఖ
- నిజామాబాద్, సిర్పూర్ కాగజ్నగర్, సికింద్రాబాద్నుంచి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడాకం సమ్మక్క, సారక్క జాతరకు ప్రత్యేక రైళ్లను నడువుతున్నట్లు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి వెల్లడించారు. జాతర సందర్భంగా ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు ఈ ప్రత్యేక రైళ్లు భక్తుల సౌకర్యార్థం నడుస్తాయని ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఈ రైళ్లు సికింద్రాబాద్-వరంగల్, నిజామాబాద్-వరంగల్, సిర్పూర్ కాగజ్నగర్-వరంగల్ మార్గంలో నడుస్తాయని ఆయన పేర్కొన్నారు. బెల్లంపల్లి, మంచిర్యాల్, రామగుండం, పెద్దపల్లి, జమ్మికుంట, భువనగిరి, జనగాం, ఘన్పూర్, కామారెడ్డి, మనోహరాబాద్, మేడ్చల్, ఆలేరు తదితర ప్రాంతాల్లోని భక్తులకు. ఈ రైళ్లు ఉపయోగపడనున్నాయి. 07017/07018: సిర్పూర్ కాగజ్నగర్-వరంగల్-సిర్పూర్ కాగజ్నగర్, 07014/07015: సికింద్రాబాద్-వరంగల్-సికింద్రాబాద్ 07019/07020: నిజామాబాద్-వరంగల్-నిజామాబాద్ ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం, గిరిజన సంస్కృతి, సంప్రదాయాల విషయంలో, గిరిజన సమాజం సంక్షేమం విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తోంది.

# అసెంబ్లీలో గరం గరం


- అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం
- 10ఏళ్లలో ఇరిగేషన్ శాఖను భ్రష్టు పట్టించారని ఉత్తమ్ ఆరోపణ
- ఉద్యమ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని పబ్బం గడిపారని వ్యాఖ్య
- ఉత్తమ్ వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీశ్ రావు కౌంటర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీలో ప్రాజెక్టులపై అధికార.. విపక్షాల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకుంది. పదేళ్లలో ఇరిగేషన్ శాఖను బీఆర్ఎస్ భ్రష్టు పట్టించిందని సాగు నీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌ను అడ్డుపెట్టుకొని పబ్బం గడిపారని ఎద్దేవా చేశారు. ఉత్తమ్ వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేస్తున్న సమయంలో కాంగ్రెస్ ఎక్కడ ఉందంటూ కౌంటర్ ఇచ్చారు. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కుర్చీ వేసుకొని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్ ఎక్కడకు పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. అంతకు ముందు సాగునీటి రంగంపై శాసనసభలో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయగా.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా నీటి వాటాలు, ప్రాజెక్టుల అప్పగింతలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రం ఏర్పాటు నాటికి 57 లక్షల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. 2014-23 మధ్య ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.1.81 లక్షల కోట్లు అని.. ఒక్కో ఎకరానికి అయిన ఖర్చు రూ.11 లక్షలు అని చెప్పుకొచ్చారు. గతంతో పోలిస్తే ఒక్కో ఎకరానికి ఖర్చు 12 రెట్లు పెరిగిందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కావడానికి రూ.1.75 లక్షల కోట్లు కావాలన్నారు. తెలంగాణ వచ్చినా కూడా నీళ్ల దోపిడీ ఆగలేదన్నారు. గత పదేళ్ల పాలనలో నీళ్ల దోపిడీ పెరిగిందని ఆరోపించారు. గత పాలకులు ఇంజినీర్లు, నివుణుల సూచనలు పట్టించుకోకుండా సొంత ఇంజినీరింగ్ ఆలోచన చేశారని మండిపడ్డారు. ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో తెలంగాణకు అన్యాయం చేశారన్నారు. కృష్ణా జలాల్లో న్యాయబద్ధంగా రావాల్సిన వాటా సాధనలో విఫలమయ్యారన్నారు. కృష్ణా జలాల్లో మన వాటా కోసం గత ప్రభుత్వం పట్టుపట్టలేదని.. బీఆర్ఎస్ నిర్లక్ష్యం వల్లే ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఓంపీలు వచ్చాయన్నారు. కేసీఆర్ విధానాల వల్లే హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. 550 టీఎంసీల జలాలు తీసుకోవాలనే స్పృహ నాటి పాలకులకు లేదన్నారు. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగింతకు గత ప్రభుత్వమే సూచనప్రాయంగా అంగీకరించిందని మంత్రి చెప్పుకొచ్చారు.



# హరీశ్ రావు రాజీనామా చెయ్

## మంత్రి జూపల్లి కృష్ణారావు డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సాగునీటి రంగంపై తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం నాడు శ్వేతపత్రం విడుదల చేసింది. నీటి వాటాలు, ప్రాజెక్టుల అప్పగింతలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడా అవినీతి జరగలేదని చెప్పారని.. అవినీతి జరిగిందో లేదో మాజీమంత్రి హరీశ్ రావు ఆత్మసాక్షిగా చెప్పాలని ప్రశ్నించారు. నీటిపారుదల రంగంలో రూ.1.8 లక్షల కోట్లతో టెండర్లు చేపట్టారని చెప్పారు.

ఈ విషయంలో లోగుట్టు మాజీ సీఎం కేసీఆర్, హరీశ్రావుకు తెలియదా? అని ప్రశ్నించారు. అవినీతి జరగలేదని రుజువు చేయాలని.. ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పకుండా ఎలా తప్పించుకుంటారని నిలదీశారు. రాజీనామా చేస్తానని గట్టిగా చెప్పినంత మాత్రాన తప్పు ఒప్పు కాదుగా? అని ప్రశ్నించారు. ఆత్మసాక్షి ఉంటే హరీశ్రావు రాజీనామా చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు.

## పాక్‌లో ప్రభుత్వం మున్నాళ్ళ ముచ్చటే

మన పొరుగున ఉన్న దాయది దేశం అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. మనం పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అనుసరిస్తే, దానికి విరుద్ధంగా పాక్ లో సైన్యం పెత్తనం ఉంది. సైన్యానికి అన్ని అధికారాలు ఇవ్వటం తప్పు. అధ్యక్షుడే సైన్యాధికారి అయినా భారత్ లో ప్రభుత్వ ఏర్పాటులో అధ్యక్షుడు ఎక్కడా జోక్యం చేసుకోడు. మెజారిటీ పార్టీని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తాడు అంతే. కాని పాక్ లో పేరు కు ప్రధాని అయినా అంతా సైన్యం హాజమాయిషీ లో జరుగుతుంది. ప్రసుతం పాక్ లో ఎన్నికలు జరిగినా ఏ పార్టీకి సుస్పష్టమైన అధిక్యత లభించలేదు. పోటీ చేసిన ప్రధాన పార్టీలకు, మాదే అధికా రం అని చెబుతున్న పార్టీలకు చుక్కెదురైంది. ఎన్నికల సర్వేలు పి. యం. యల్ - యన్ పార్టీ దే అధికారం అని చెప్పినా అది ఫలించలేదు.ఆ పార్టీకి కేవలం 75 స్థానాలే వచ్చాయి. ఫలితంగా అది ఇతర పార్టీలపై ఆధారపడవలసి వస్తోంది. ఈ దిశలో ఇమ్రాన్ పార్టీ 101 స్థానాలు గెలవడం గమనార్హం. అతి పెద్ద పార్టీ అదే. వాస్తవానికి ఇమ్రాన్ పార్టీకి పి. పి. పి మద్దతు ఇచ్చివుంటే పరిస్థితి మరోలాగా ఉం డేది.కాని అన్ని పార్టీలు ఇమ్రాన్ నేతృత్వం లోని తెహ్రీకు.ఏ. ఇన్సాఫ్ పార్టీ ని దూరం పెట్టాయి. ఆ పార్టీలు పాక్ ను ఏ విధంగా సంక్షోభం నుంచి గట్టేక్కియాలి అని అలోచించండం లేదు అన్నట్లు కనిపిస్తోంది. అధికారం చేపట్టాలని ఆ పార్టీలు ఆసక్తి కనబరుస్తున్నాయి. పాక్ లో ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచినా అది ఎక్కువ కాలం మనజాలదు. అది తెలిసే నావాజ్ షరీఫ్ ప్రధాని పదవిపై ఆసక్తి కనపరచక అతని సోదరుడు అయిన షే శ బాజ్ షరీఫ్ ను ప్రధాని చేయాలి అని ప్రతిపాదించాడు. ఇది కేవలం లో గుట్టే నిజానికి నవా జ్ షరీఫ్ గద్దె నెక్కడం అటు బిలావల్ భుట్టో జ ర్దారీ కి ఇష్టం లేదు. అందుకే తెరపైకి నవాజ్ తన సోదరుడిని ఎంపిక చేశాడు అనేది నిజం.

సంకిర్ణం పాక్ లో ఎక్కువ కాలం ఉండలేదు. మళ్ళీ ఎన్నికలు రావచ్చు అనే సంకేతాలు కనిపిస్తున్నాయి. అదే నవా జ్ కు కావాల్సింది. ఈ సారి ఎన్నికలలో మెజారిటీ సాధించ వచ్చని అతని ఆలోచనగా ఉంది. ఇప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా పార్టీలను బుజ్జగించడం, వారి కోరికలు తీర్చడం, కుర్చీని కాపాడుకోవటం తోనే కాలం సరిపోతుంది. ఇంక దేశ సంక్షేమం, పౌరుల క్షేమం గురించి ఆలోచించే సమయం ఉండదు. అది ఎప్పటికైనా విదేశీ సహాయం అర్జించ వలసిందే. ఆర్ధిక పరిస్థితి అగమ్య గొచరంగా తయారయింది. ధనవంతులు కాలం నెగ్గుకొస్తున్నారు కాని, సామాన్యులు గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నారు. పెరిగిన నిత్యావసరాలు ఒక కొలిక్కి రావడం లేదు.భారత్ అన్ని రంగాలలో ముందంజ లో ఉంటే అది చూసి పాక్ తాళలేకపోతోంది. అందుకే భారత్ సహాయం కోరడం లేదు. పాక్ ఎక్కువగా అమెరికా, చైనా లపై ఆధారపడుతోంది. అమెరికా కంటే చైనా పై ఎక్కువ గా ఆధారపడింది. మా పార్టీ అధికారంలోకి వస్తే పాక్ లో సంస్కరణలు మొదలుపెడతామని, సంక్షోభం నుంచి సంక్షేమ బాట పయనిస్తామని, దౌత్య మార్గాల ద్వారా దేశాల సహాయ సహకారాలు తీసుకుంటామని భారత్ అని చెప్పక దేశాలు అనే మాట ఉపయోగించడం అంటే పరోక్షముగా భారత్ సహాయం లభిస్తుందనే. ఒంటరిగా మెజారిటీ సాధిస్తేనే ఏ పార్టీ అయినా దేశాభివృద్ధి పై, ప్రగతి పై దృష్టి పెడుతుంది. పాక్ లో సంకీర్ణం ఎక్కువ కాలం మనుగడ సాగించలేదు. కారణం ఏమంటే నాయకులు భావాలు, ధోరణి, అభిప్రాయాలు రక రకాలుగా ఉంటాయి. అందరిని కలుపుకొని పోయే సామర్థ్య నాయకత్వం కష్టం. ఒకవేళ సంకీర్ణ ప్రభుత్వం నిర్ణీత కాలం వరకు ఉంటే దేశానికి క్షేమం. కాని ఐదేళ్ళు ఉం టుందా, మున్నాళ్ళ ముచ్చటనా అనేది త్వరలోనే తెలుస్తుంది. సంకిర్ణం ఐదేళ్ళు పాలన సాగించాలని, దేశ సంక్షేమం కొరకు పాటు పడుతుందని కోరుకుందాం

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


## ఎన్నికల బాండ్లు - రహస్య బంధాలు

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని ప్రకటిస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది.ఇది పారదర్శక ఎన్నికలకు, ఓటరు హక్కులకు,పార్టీల మధ్య లెవెల్ ప్లేయింగ్ కూ ఊతమిచ్చే మంచి తీర్పు.ప్రజాస్వామ్య ప్రియులు ఆహ్వానించదగ్గ పరిణామం.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్నికల బాండు విధానం ఎన్నికల్లో నల్లధనం ప్రవాహాన్ని అరికట్టడానికి అంటూ ప్రవేశ పెట్టబడింది.అయితే ఆ గమ్యానికి పూర్తి వ్యతిరేక దిశలో దాని గమనం సాగుతూ వచ్చింది.స్టేట్ బ్యాంకు ద్వారా వ్యక్తులు,సంస్థలు బాండ్లు కొని వాటిని తమకు నచ్చిన పార్టీ కి ఎన్నికల విరాళంగా ఇవ్వడం ఈ విధానం.వారి పేర్లు,తీసుకున్న పార్టీ పేరు రహస్యంగా ఉంటుంది.ఆ వివరాలు ఎవరికీ తెలియక పోయినా,ప్రభుత్వానికి అంటే పాలక పక్షానికి తెలుస్తుంది.అంటే ఎవరు ఎవరికి విరాళాలు ఇస్తున్నారో పాలక పక్షానికి ఎరుక అని తెలిసిన వాళ్లు సాధారణంగా ప్రతిపక్షానికి ఇవ్వడానికి భయపడతారు లేదా పాలక పక్షానికి ఇవ్వడానికే మొగ్గు చూపుతారు.ఒకప్పుడు కంపెనీ లాభాల్లో ఏడున్నర శాతానికి మించి విరాళాలు ఇవ్వకూడదని ఉండేది.ఆ నిబంధన ఎత్తేసి నష్టాల్లో ఉన్న కంపెనీ అయినా ఇవ్వొచ్చు, ఎంతయినా ఇవ్వొచ్చు, వివరాలు చెప్పక్కర లేదు అని మార్చారు.దానితో కంపెనీలు,పార్టీలకు మధ్య అనారోగ్య ఒప్పందాలకు ఆస్కారం ఏర్పడింది.వీటి వివరాలు ఓటరుకి తెలిసే అవకాశం లేదు.ఇలా పలురకాలుగా ఎన్నికల వ్యవస్థను గాడి నుండి తప్పిస్తున్న ఎన్నికల బాండ్లు ని రాజ్యాంగ వ్యతిరేక విధానంగా ప్రకటించడం ముదావహం.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ. : 9440836931.

# మళ్లీ ఉమ్మడి రాజధాని ప్రతిపాదన ఎందుకో?


బత్తుల వెంకట రమణ
94407 40015


■ కేంద్రాన్ని కోరుతామంటున్న వైసిపి నేత వైవి సుబ్బారెడ్డి ■ అబ్బే అదేం లేదంటూ మంత్రి బొత్స కవరింగులు ■ తమ విధానం మూడు రాజధానులే నంటూ స్పష్టీకరణ ■ ప్రజలను అయోమయంలోకి నెట్టేందుకే ఈ వ్యాఖ్యలంటున్న ఏపీ పార్టీలు ■ హైదరాబాద్ జోలికొస్తే సహించేది లేదని తెలంగాణలోని అధికార విపక్షాలు

ఏపీ రాజకీయాలు మళ్లీ తెలంగాణ దిశగా అడుగులు వేస్తుండటంతో ఇబ్బందికర పరిణమాలు చోటు చేసుకుంటాఈయని రాజకీయ పండితులు భావిస్తున్నారు. విభజన జరిగిన రెండేళ్లకే సొందరాజ ధాని అకోసం నాటి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసి దాదాపు 35 వేల ఎకరాలను ల్యాండ్ పుల్లింగ్‌లో సేకరించి అమరావతి నిర్మాణానికి చేసిన ప్రయత్నాలకు అప్పటి విపక్ష నేత, నేటి ముఖ్య మంత్రి జగన్ సైతం ఆమోదం తెలపటం, ఏకంగా ప్రధాని మంత్రి మోడీ అనేక ప్రాంతాల నుంచి నీళ్లు, మట్టి తీసుకువచ్చి ఈ ప్రాం తంలో రాజధానికి శంకుస్థాపన చేసి పనులకు శ్రీకారం చుట్టడం తెలిసిందే. అయితే జగన్‌మ్మోహన రెడ్డి అధికారంలోకి రాగానే రాజ ధానిపై మూడు ముక్కల ఆట ఆరంభించి, ప్రజలలో ఒకటి, కోర్టుల లో ఒకటి చెప్పి కిందా మీదా పడుతూ చివరాఖరికి రాజధానిని ఖరా రు చేసుకోవడం చేతకాలేదు సరికదా రాష్ట్రానికి అసలు రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి నెలకొందన్నది వాస్తవం. అయితే రాజ ధా నిని కట్టుకునే స్థోమత లేదని ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను కొనసాగించాలని కోరుతామంటూ టిటిడి మాజీ చైర్మన్, వైసిపి లో కీలక నేత, వైవీ సుబ్బారెడ్డి ప్రకటించడం సంచలనంగా మారిం ది. దీంతో హైదరాబాద్ జోలికొస్తే సహించేది లేదని విపక్ష బీఆర్ ఎస్ పార్టీ ఘాటుగా స్పందించగా తెలంగాణలో అధికార కాం గ్రెస్ సైతం తీవ్రంగా స్పందించింది.

ఆస్తులు కాపాడుకోవడా నికే కొత్త నాటకమని ఏపీలో బీజేపీ, టీడీపీ నేతలు విమర్శల బాణా లు ఎక్కు ఎడుతున్నారు. ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను మరో రెండేళ్లు కొనసాగించాలని వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్య లపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. మరో రెండేళు కావాలని అడుగుతున్నారంటే.. ఇన్నాళ్లు గుడ్డి గుర్రాలకు పళ్లు తోమిట్లా..? మీ చేతకాని తనానికి ఉమ్మడి రాజధాని అడుగుతున్నారా..? ఐదేళ్లు అధికారి ఇస్తే విభజన హామీల్లో ఒక్కటం టే ఒక్కటి అమలు కాలేదన్నారు.ఈ క్రమంతో ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ఎన్నికల్లో రాజధాని అంశం అతి పెద్ద రాజకీయ ఇష్యూ గా హాట్ టాపిక్ అయ్యే అవకా శాలు కనిపిస్తున్నాయి. వాస్తవాలను పరిశీలిస్తే.... ఏపీలో వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక రకాలైన లేనిపపోని సమ స్యలను నెత్తి మీదకు తెచ్చుకున్నా రన్నది నిజం.. అలా తెచ్చుకున్న వాటిలో మొట్టమొదటిది మూడు రాజధానుల అంశం చెప్పుకోక తప్పదు.ఎక్కడో సౌతాఫ్రికాలో మూడు రాజధానులు ఉన్నాయని ఏపీలోనూ అమలు చేస్తామని ఏవో రెండు సంస్థలతో నివేదికలు తెప్పించుకుని అప్పటికప్పుడు తీర్మానాలు చేసేశారు.

కానీ నాలుగేళ్లు దాటినా ఒక్క అడుగు ముందుకు వేయ లేక పోయారు సరి కదా..ఉన్న రాజధాని అమరావతిని దాదాపుగా నిర్వీర్యం చేసిపడేసారన్నది చేదు నిజం .చివరాకరికి ఇప్పుడు ఏపీ రాజధాని ఏదీ అంటే.. ఏమీ చెప్పలేని పరిస్థితుల్లో ప్రజలే కాదు, నేతలు, పార్టలు ఉన్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ ని చెప్పుకుంటే బాగుంటుందని వైసిపి పెద్దలు అనుకున్నారనిపిస్తోంది. కానీ.. ఏపీకి ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ను కొనసాగించాలని కోరుతామని ఆ పార్టీ ముఖ్య నేతల్లో ఒకరయిన వైవీ సుబ్బారెడ్డి ప్రకటించడం రాజధాని కట్టుకునే స్థోమత లేదు మాకు అంటూ లక్షల కోట్ల అప్పులు, బడ్జెట్లు ఏమైపోయాయన్న విషయం రెండు రాష్ట్రాల తెలుగు ప్రజల్లో మరింత చర్చనీయాంశం అవుతోంది.



గత నాలుగేళ్లుగా కనీసం మూడు రాజధానులలో ఎక్కడా ఓ ఇటుక కూడా పెట్టడం కానీ, సెంటు భూమి సేకరణ కానీ చేయలేని జగన్ సర్కారు ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఎందుకు వద్దో ప్రజలకు చెప్పలేకపోయింది. మంత్రులు నేతలు చివరాకరికి ముఖ్య మంత్రి సైతం అమరావతిని శ్మశానం అని, పెద్ద ఎత్తున. అవినీతి జరిగిందని అన్నారు..అక్కడేమీ లేవు అంతా గ్రాఫిక్సే అన్నారు. మరొకటి అన్నారు. అయితే అమరావతిలోనే ప్రస్తుత ప్రభుత్వం ఐదేళ్లుగా పరిపాలన సాగిస్తోందన్నది అక్షర సత్యం.

అమరావతిలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం.. మంత్రుల కార్యాలయాలలోనే పాలనా వ్యవహారాలు జరుగుతున్నాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి 45 వేల కోట్ల రూపాయల విలువైన పనులు రేయింబువళు జరుగుతూ ఉండేవి. పెద్ద పెద్ద హౌసింగ్ ప్రాజెక్టులు దాదాపుగా పూర్తయ్యే స్టేజ్‌కు వచ్చాయి. అన్నింటినీ నిలిపివేశారు. అన్నీ పాడుబడిపోయాయి. అలా వదిలేశారు. కానీ అమరావతి రాజధాని గా ఎందుకు వద్దో మాత్రం ప్రజలకు క్లారిటీగా చెప్పలేకపోయారు. ఇంత చేసి ఇప్పుడు ఉమ్మడి రాజధాని అనడం వివాదాస్ప దమవుతోంది.విశాఖ రాజధాని పూర్తయ్యే వరకూ అంటే కనీసం రెండేళ్ల పాటు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని కేంద్రాన్ని కోరతామంటూ బాంబుపేల్చారు. దీనిపై మిశ్రమ స్పందన రావ డంతో వైసీపీ ఆత్మరక్షణలో పడింది. ఈ నేపథ్యంలోనే నిన్న మంత్రి బొత్సతో రాజధానిపై తేల్చాల్సింది కేంద్రమేనంటూ చెప్పించింది. అయినా వైవీ సుబ్బారెడ్డి వ్యాఖ్యల వేడి మాత్రం చల్లారడం లేదు.

హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా మరికొంతకాలం కొనసాగించాలన్న వైవీ సుబ్బారెడ్డి డిమాండ్ పై బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఘాటుగా స్పందించారు. పదేళ్లు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఇచ్చినప్పుడు వాడుకోలేకపోయారని, ఇప్పుడు హైదరాబాద్ వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నాంటూ మండిపడ్డారు. ఐదేళ్లు అధికారమిస్తే ఒక్క రాజధాని కూడా నిర్మించలేదని, మూడు రాజధానుల పేరుతో ప్రజల్ని సంక్షోభంలోకి నెట్టారని జీవీఎల్ మండిపడ్డారు నాలుగో రాజధాని అంశం ఎన్నికల ఎత్తుగడగా ఆయన అభివర్ణించారు. దీనికి బదులు ఏపీ రాజధానిగా ఇప్పటికే గుర్తించిన అమరావతినే అభివృద్ధి చేస్తే మంచిదని జీవీఎల్ అభిప్రాయపడ్డారు. మ-రోవైపు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలంటూ వైసీపీ నేతలు చేసిన విమర్శలపై మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ ను ఏపి రాజధానిగా కొనసాగించాలనే ఆయన డిమాండ్ హాస్యాస్పదమన్నారు. ఆ వ్యాఖ్యలు విభజన చట్టానికే విరుద్ధమని స్పష్టం చేశారు. కేసిఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఆ నాయకుల నుండి ఈ మాటలు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మాట్లాడుతున్నారంటే%ొా%ఇక్కడి ప్రభుత్వ ఉదాసీన వైఖరితోనేనన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వారికి వంత పాడెలా ఉన్నదన్నారు. కేసిఆర్ తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకున్నాడు, ఎప్పటికీ తెలంగాణ ప్రయోజనాల కోసం రాజీ పడేది లేదన్నారు. తెలంగాణకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ పార్టీ,కేసిఆర్ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ జోలికి రావొద్దని ఏపీ నేతలను హెచ్చరించారు.

ఈ అంశంపై ఏపీ టీడీపీ, బీజేపీ నేతలు కూడా వైసీపీనే తప్పు పడుతున్నారు. కేవలం హైదరాబాద్ ఉన్న జగన్ ఆస్తుల ని కాపాడు కో వడం కోసమే సరికొత్త డ్రామా ప్రారంభించారని వారంటున్నా రు. విభజన సమయంలో పదేళ్ల పాటు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా నిర్ణయించారు ఈ గడువు ఈ ఏడాది జూన్ తో ముగిసి పోతుంది. నిజానికి హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనే సంగతిని చాలా మంది మర్చిపోయారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే.. ఏపీ ప్రభుత్వానికి సెక్రటేరియట్‌లో ఉన్న భవనా లను తెలంగాణ సర్కార్‌కు అప్పగించారు. దానికి ప్రతిఫలంగా ఎలాంటి భవనాలుతీసుకోలేదు. లేక్ వ్యూ గెస్ట్ హౌస్ మాత్రమే ప్రస్తు తం ఏపీ అధీనంలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఏ ఒక్క కార్యాలయం కూడా తెలంగాణ నుంచి నడవడం లేదు. చివరికి ఉమ్మడి రాజధాని అయినప్పటికీ కరోనా సమయంలో పేషంట్లు ఏపీ నుంచి హైదరా బాద్ వస్తుంటే..తెలంగాణ పోలీసులు ఆపారు. అప్పుడు కూడా ప్రభుత్వం పెద్దగా స్పందించలేదు. వివిధ అంశాల్లో హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అనే విషయాన్ని గుర్తు చేయాల్సి వచ్చినప్పుడల్లా సీఎం జగన్ సర్కార్ మౌనంగానే ఉందన్న అభిప్రాయాలు ఉన్నాయి. విభజన చట్టం ప్రకారం పదేళ్లే ఉమ్మడి రాజధాని.. ఆ తర్వాత ఆ పేరు కూడా ఉండదు. ఇప్పుడు ఉమ్మడి రాజధానిగా కొనసాగిం చాలంటే.. విభజన చట్టంలో మార్పులు చేయాలి. అది సాధ్యం కాదు. ఇంకా విషయం ఏమిటంటే.. తెలంగాణ పార్టీలు.. పాలకులు అసలు అంగీకరించరు. ఉమ్మడి రాజధాని అయినా కాకపోయినా ప్రజల అవకాశాల్లో ఏ మాత్రం తేడా లేదని.. ఇప్పుడు మళ్లీ ఆ పేరుతో చిచ్చు పెట్టుకోవడం వల్ల తెలంగాణలో వ్యతిరేక ప్రచారం చేసుకోవడం తప్ప ప్రయోజనం ఉండదన్న అంచనాలు ఉన్నాయి. అయితే రాజకీయ పార్టీలు తమకు ఏది మేలో అదే రాజకీయం చేస్తాయి. ఇప్పుడు వైసిపి కూడా అదే చేస్తోందని అనుకోవచ్చు

# బీసీలు సోషలిస్టు తరహా ప్రత్యామ్నాయ రాజకీయాలు చేయాలి


- చామకూర రాజు
9866663153


■ లోహియా, కర్పూర్ ఠాకూర్ , ద్రవిడ ఫార్ములా ఆదర్శం ■ కాంగ్రెస్ ,బిజెపి , బీఆర్ఎస్, టిడిపి , వైయస్సార్సీపి లతో ఒరిగేదేమీ లేదు ■ వీటితో సమీపంలోనూ బీసీలకు అధికారం దక్కదు ■ సామాజిక న్యాయవాట బీసీల రాజకీయతూట కావాలి ■ సొంత పార్టీ లే బీసీలకు శరణ్యం.

భారత దేశంలో అత్యధిక శాతం ఉత్తర భారతంలో దక్షిణ భారతదేశంలో తమిళనాడు కేరళలో బీసీలు వివిధ రాష్ట్రాలను పరిపాలిస్తున్నారు భారతదేశ స్వాతంత్రం వచ్చిన అనంతరం సోషలిస్టు రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యన్మయంగా ఎదగడం జనతా పార్టీ, సోషలిస్టు పార్టీలు ప్రాంతీయ జాతీయ రాజకీయాలను శాసించడం ఈ దేశానికి ప్రధానమంత్రులు కావడం జరిగింది. ఉత్తరప్రదేశ్ బీహార్ లాంటి రాష్ట్రాల్లో, దక్షిణ భారతదేశంలోని పెరియార్ ద్రవిడ ఉద్యమం ద్వారా బీసీలు ఆయా రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు కాగలిగారు. అలా జాతీయ రాజకీయాల్లో ప్రముఖ సోషలిస్టు నేత రామ్ మనోహర్ లోహియా అనుచరుడు కర్పూరి ఠాకూర్ మంగలి (నాయి బ్రాహ్మణ) కులానికి చెందిన నేత 1970, 1977 లలో రెండుసార్లు బీహార్ ముఖ్యమంత్రి కాగలిగాడు. ఆయన ముఖ్యమంత్రి కావడం వల్లనే బీహార్ లో నిజాయితీ రాజకీయాలు కొనసాగడం వలన బిసి, ఎంబీసీ, మహిళలకు, రిజర్వేషన్లు అమలు చేయగలిగాడు. జననాయక్ అనే ముద్దు పేరుతో పిలిచే కర్పూరిఠాగూర్ నీతికి నిజాయితీకి రాజకీయాల్లో మారుపేరుగా నిలిచారు. ఆయనకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించి గౌరవించింది. మరో సోషలిస్టు నేత జాట్ మాజీ ప్రధానమంత్రి చరణ్ సింగ్. అదే మంగలి కులానికి చెందిన నాయకుడు కరుణానిధి తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పని చేశారు. నేడు ఆయన కుమారుడు స్టాలిన్ కూడా ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. 1950 తర్వాత కాంగ్రెస్ పార్టీ నుండి విడిపోయి సోషలిస్టు పార్టీలు ఏర్పడడం ఆ సోషలిస్టు పార్టీలకు జయప్రకాష్ నారాయణ, రామ్ మనోహర్ లోహియ నాయకత్వం వహించారు. ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జనతా పార్టీ ద్వారా ఉద్యమించడం ఆ ఉద్యమంలో తమిళనాడు ఆ తదినంతరం సోషలిస్టు పార్టీల ద్వారా ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో జాట్లు, యాదవులు ఇతర బీసీ నేతలు ఎదిగారు. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా సోషలిస్ట్ పార్టీలు ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమాల ద్వారా రాజకీయాల్లో ప్రముఖ నేతలుగా జాతీయస్థాయి నేతలుగా ముఖ్యమంత్రులుగా రాటుదేలారు. 1977, 1999 జనతా ఫ్రంట్ రాజకీయాలు భారత దేశ వ్యాప్తంగా ఓబీసీలకు అత్యంత అనుకూలంగా మారాయి. దురదృష్టం ఏమిటంటే ఆ రెండు సమయాల్లో తెలుగు రాష్ట్రాల్లో జనతా పార్టీకి పునాది పడి రాజకీయంగా ఎదగలేకపోయాయి. నేషనల్ ఫ్రంట్ సమయంలో జనతా పార్టీ ప్రభావం పూర్తిగా నామమాత్రంగా మారింది. అప్పటికి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది నేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా ఎన్టీఆర్ ఎన్నుకోబడ్డారు. ఎమర్జెన్సీ అనంతరం ఇందిరా కాంగ్రెస్ కు తెలుగు ప్రజలు పట్టం కట్టడం వల్ల అప్పటినుండి తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించేంతవరకు అప్రతిహతంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు అత్యధికంగా రెడ్లు, వెలుమాలు, వైశ్యలు, బ్రాహ్మణులకు ఒక్కసారి మాత్రం దళితులకు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించింది. ప్రస్తుతం రేవంత్ రెడ్డితో కలిపి ఇప్పటివరకు రెడ్లకు కాంగ్రెస్ పార్టీ 14 సార్లు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించింది. ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ కమ్మల నేతృత్వంలో కమ్మలు రాజకీయంగా ఎదగడానికి అవకాశం కలిగింది. మరో ప్రాంతీయ పార్టీ తెలంగాణలోని భారత రాష్ట్ర సమితి ద్వారా వెలుమలు, మరో ప్రాంతీయ పార్టీ వైఎస్ఆర్ సీపీ ద్వారా రెడ్లు రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతున్నారు. ప్రాంతీయ పార్టీలు తాము




శాశ్వతంగా అధికారంలో ఉండాలని వారి కుటుంబ నేతలు ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ, శాశ్వతంగా అధికారంలో కొనసాగేందుకు పావులు కదుపుతున్నారు.

తామకు అనుబంధంగా వివిధ వ్యాపార.కాంట్రాక్టు సంస్థలను ఎస్టాబ్లిష్ చేసుకున్నాయి. అంతే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు రాజకీయాల్లో రెడ్లకు ప్రత్యామ్నాయం వెలుమలని, రెడ్లకు ప్రత్యామ్నయం కమ్మలని ఎప్పటిక ప్పుడు కరపత్రాలై కూస్తుంటాయి. తెలుగు ప్రజలను అగ్రకులాల చుట్టూ తిప్పుకునేలా తమ జర్నలిజం కొనసాగిస్తాయి. ఇక కమ్యూనిస్టు పార్టీలైన సీపిఐ, సీపీఎం రాజకీయాలు మనం గమనించినట్లయితే కమ్మ ప్లస్ రెడ్డి పార్టీలుగా నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీలు తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయి. కేవలం కమ్మ ,రెడ్డిలను అసెంబ్లీలకు పార్లమెంటులకు పంపుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీలను భూ పోరాటాలు గుడిసెల పోరాటాలంటూ, గుడిసెల చుట్టూ తిప్పుతూ ఉన్నాయి. అవకాశం ఉన్నప్పుడల్లా శత్రువులు దెబ్బతీయాలని రాజకీయ సాకులు చూపుతూ పచ్చి ఫ్యూడల్ కుటుంబ పార్టీలతో పొత్తు పెట్టుకుని కేవలం కమ్మ రెడ్లను మాత్రమే అసెంబ్లీ,పార్లమెంట్ లకు పంపుతుంటాయి. ఇప్పటివరకు రాష్ట్ర కార్యదర్శులుగా కేవలం కమ్మ రెడ్ల కులాలను మాత్రమే సిపిఐ, సిపిఎంలకు ఎన్నుకోబడ్డారు. విత్తుతో పొత్తు' తాము అందరికోసం అన్నట్టు భ్రమలు కల్పింప చేశారు. ఈ రెండు పార్టీలు తెలుగు రాష్ట్రాల నుంచి ఇప్పటివరకు ఒక్కరిని అంటే ఒక్కరిని కూడా బీసీలను రాజ్యసభకు పంపలేదు. రాష్ట్ర కార్యదర్శి ఒక్కరంటే ఒక్కరిని కూడా బీసీని చేయలేదు.

తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలుగా ఆవిర్భవించి నిలదొక్కుకున్న తెలుగుదేశం పార్టీ కమ్మల నాయకత్వానికి, భారత రాష్ట్ర సమితి వెలమల నాయకత్వానికి, వైఎస్ ఆర్ సి పి రెడ్ల నాయకత్వానికి పార్టీ అధ్యక్ష పదవులు మరియు ముఖ్యమంత్రి పదవులు తప్ప, బీసీలకు ఏనాడు ఇవి జనాభా తగ్గట్టు ఎంపీలు మంత్రి పదవులు ఇవ్వలేదు. భవిష్యత్తు లో ఒక్కసారి కూడా ముఖ్యమంత్రి పీఠం ఇవ్వడు అనేది శాశ్వత సత్యం.

కాంగ్రెస్ పార్టీ శాశ్వతంగా రెడ్లకు ముఖ్యమంత్రి పీఠం అప్పజెప్పి, అప్పుడప్పుడు అవసరమైతే దళితులకు డిప్యూటీ సీఎం పదవులు ఇచ్చి కొంత బుజ్జగిస్తుంది తప్ప బీసీలను ఏ రోజు కనీసం ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, హోం మంత్రి లాంటి పదవులు ఇక భవిష్యత్తులో ఇవ్వబోవు అన్నది కూడా చారిత్రక సత్యం. తెలుగుదేశం పార్టీ ప్రభంజనం కొనసాగుతున్న తరుణంలోనే బహుజన సమాజ్ పార్టీ బీసీ ఎస్సీ ఎస్టీలను ఒక వేదికపై తీసుకొచ్చి రాజ్యాధికారం అనే కాన్సెప్ట్ మీద కొంత పునాది వేసుకోగలిగింది కానీ తదనంతరం ఆ పార్టీ బీసీలకు దూరమైంది .2023 ఎన్నికల్లో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని పార్టీ ప్రకటించి బీసీలను మరింత దూరం చేసుకుంది

ఇక భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ అయినప్పటికీ తక్కువ సీట్లతో ఇన్నాళ్లు అడ్జస్ట్ అవుతూ వచ్చి ఇటీవల తెలంగాణలో బీసీ కార్డు ప్రయోగించింది. కానీ అదే పార్టీలోని అగ్రకులాలు ఇన్నాళ్లు రాజకీయంగా బలపడిన అగ్రకులాల చేతుల్లో ఉన్న మీడియా సంస్థలు బీసీలను ఎమ్మెల్యేలుగా ఎన్నిక కాకుండా తమవంతు కుట్రలు, కుయుక్తులు అమలు చేశాయి. అన్ని పార్టీలు అగ్ర కులాల చేతిలో ఉండడం ముఖ్యమంత్రి పదవుల పక్కన పెట్టి కనీసం ఎమ్మెల్యేల టిక్కెట్ తక్కువగా ఇవ్వడం. ఇచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థులను అగ్ర కులాలు ఓడగొడ్తున్నరు. తత్ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య 23 నుంచి ప్రస్తుత అసెంబ్లీ లో 19 కి తగ్గిపోయింది..

సోషలిస్టు రాజకీయాల ద్వారా ఎదిగిన ములాయం సింగ్ యాదవ్, లాలు ప్రసాద్ యాదవ్ సొంత పార్టీల ద్వారా ముఖ్యమంత్రులు అయ్యారు.దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు ములాయం సింగ్ యాదవ్ మూడుసార్లు ముఖ్యమంత్రి కాగా, ఆయన కుమారుడు ఒకసారి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. బీహార్ రాష్ట్రంలో బీపీ మండల్ యాదవ్, కర్పూరి ఠాకూర్ లతోపాటు లాలు ప్రసాద్ యాదవ్ రెండుసార్లు, ఆయన సతీమణి మూడుసార్లు ఆయన కుమారుడు రెండుసార్లు డిప్యూటీ సీఎం గా పని చేశారు. వీరు అంత బిసి నేతలే. మరో సోషలిస్ట్ నేత నితీష్ కుమార్ సొంత పార్టీ పెట్టుకొని ఇటీవల బీహార్ కు తొమ్మిదవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటివరకు బీహార్లో 35 సంవత్సరాల పాటు బీసీలు ముఖ్యమంత్రిగా పని చేశారు. తమిళనాడులో కామరాజు నాడారు, అన్నా దొరై, కరుణానిధి ప్రస్తుతం స్టాలిన్ బీసీలు అత్యధిక శాతం పెరియార్ ఉద్యమ పుణ్యామా అని ముఖ్యమంత్రులుగా కొనసాగుతున్నారు. ఉత్తర భారత దేశ రాజకీయాలలో సోషలిస్టు పార్టీ నేతలు ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులుగా కాగలిగారు . తెలుగు రాష్ట్రాల్లో కనీసం కర్పూరీ ఠాకూర్ కులం నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా ఇప్పటి వరకు కాలేదు.. ప్రస్తుత తెలంగాణ అసెంబ్లీలో ఒకేఒక్క యాదవ్ ఎమ్మెల్యే ఉన్నారు. ఇప్పటివరకు ఒక్కసారి కూడా బీసీ సీఎం కాలేదు.

ఇప్పటి వరకు జరిగిన రాజకీయ పరిణామాల పరిశీలించి నట్లయితే సమీపభవిష్యత్తులో ప్రస్తుతం ఉన్న పార్టీల ద్వారా బీసీలు సీఎం, కనీసం డిప్యూటీ సీఎం కూడా అయ్యే అవకాశంకనిపించడం లేదు. అందువల్ల తెలుగు రాష్ట్రాల్లోని బీసీలు ఇటీవల భారత రత్న ప్రకటించిన కర్పూరి ఠాకూర్ నీతి నిజాయితీ తరహా. చరణ్ సింగ్, బీపీ మండల్, ములాయం సింగ్ యాదవ్, లాలూ ప్రసాద్ యాదవ్, కరుణానిధి, శరత్ యాదవ్ లను ఆదర్శంగా తీసుకొని సొంత రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసుకుని రాజకీయాలు చేయాలి, ముఖ్యమంత్రులు కావాలి. చట్టసభల్లో తమ వాట సాధించాలి. సొంత రాజకీయ శక్తిగా ఎదిగితేనే సామాజిక ఆర్థిక రాజకీయ సాధికారత చేకూరుతుంది అనే నిజాన్ని గ్రహించాలి.

సూర్య
విజయవాడ
ఆదివారం
18 ఫిబ్రవరి 2024



## అలెక్సిస్ హాస్పిటల్‌ను కొనుగోలు చేసిన మాక్స్ హెల్త్‌కేర్

నాగ్పూర్ : దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ హెల్త్‌కేర్ ప్రొవైడర్లలో ఒకటైన మాక్స్ హెల్త్‌కేర్ ఇన్స్టిట్యూట్ లిమిటెడ్, ఈరోజు అలెక్సిస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ను విజయవంతంగా కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. అలెక్సిస్ హాస్పిటల్ను విజయవంతంగా కొనుగోలు చేసిన తర్వాత, అది ఇప్పుడు నాగ్పూర్లోని మాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్గా పిలవబడుతుంది. మాక్స్ హెల్త్‌కేర్ రూ 412 కోట్ల ఎంటర్ప్రైజ్ విలువకు అలెక్సిస్ మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్ను కొనుగోలు చేసింది. ఈ సముపార్జన పశ్చిమ మరియు మధ్య భారతదేశంలోని రోగులకు అత్యుత్తమ-తరగతి వైద్య సంరక్షణను అందించడానికి మాక్స్ హెల్త్‌కేర్ యొక్క మిషన్కు అనుగుణంగా ఉంటుంది. ఈ కొనుగోలు కార్యాచరణ సినర్జీలను తెస్తుంది, ఆరోగ్య సంరక్షణ డెలివరీలో సామర్థ్యాలను పెంచుతుంది. మాక్స్ హెల్త్‌కేర్ అనేది వైద్యపరమైన నైపుణ్యం మరియు రోగి సంతృప్తి యొక్క అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడంపై దృష్టి సారించి, సంరక్షణ యొక్క కొనసాగింపు వ్యూహాత్మక ఏకీకరణ ప్రక్రియను నిర్వహించడానికి అంకితం చేయబడింది. మాక్స్ హెల్త్‌కేర్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అభయ్ సోయి మాట్లాడుతూ అలెక్సిస్ హాస్పిటల్ కొనుగోలు విజయవంతంగా పూర్తయినందుకు మేము సంతోషిస్తున్నాము. ఈ మైలురాయి మా వృద్ధి వ్యూహంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది, ఇది కొత్త అవకాశాలను ఉపయోగించుకోవడానికి, మా సామర్థ్యాలను విస్తరించడానికి మరియు మరింత ఎక్కువ విలువను అందించడానికి అనుమతిస్తుంది.

# మళ్లీ 22,000 పైకి నిఫ్టీ




వరుసగా నాలుగో రోజూ సూచీల లాభాల జోరు కొనసాగింది. ఎల్ అండ్ టీ, ఇన్ఫోసిస్, ఎం అండ్ ఎం వంటి పెద్ద షేర్లు రాణించడంతో నిఫ్టీ మళ్లీ 22,000 పాయింట్లు ఎగువకు చేరింది. డాలర్తో పోలిస్తే రూపాయి 4 పైసలు పెరిగి 83.01 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.83% తగ్గి 82.17 వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగియగా, ఐరోపా అదే ధోరణిలో ట్రేడయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 72,406.64 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడిన సూచీ.. ఇంట్రాడేలో 72,545.33 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 376.26 పాయింట్ల లాభంతో 72,426.64 వద్ద ముగిసింది. నిఫ్టీ 129.95 పాయింట్లు రాణించి 22,040.70 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 21,968.95- 22,068.65 పాయింట్ల మధ్య కదలాడింది. గోఫస్ట్ను కొనుగోలు చేసేందుకు బిజీ బీ ఎయిర్వేస్ కలిసి అజయ్ సింగ్ బిడ్ దాఖలు చేయడంతో స్పైస్జెట్ షేరు 11.28% పరుగులు తీసి రూ.70.81 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 షేర్లలో 22 మెరిశాయి. విప్రో 4.79%, ఎం అండ్ ఎం 3.96%, ఎల్ అండ్ టీ 2.68%, మారుతీ 2.52%, టాటా మోటార్స్ 2.02%, ఇన్ఫోసిస్ 1.48%, నెస్లే 1.38%, ఇండస్ఇండ్ బ్యాంక్ 1.15%, జేఎస్డబ్ల్యూ స్టీల్ 1.03%, అల్ట్రాటెక్ 1.02%, హెచ్యూఎల్ 1.02% లాభపడ్డాయి. పవర్గ్రిడ్ 2.36%, ఎస్బీఐ 0.90%, రిలయన్స్ 0.70%, ఎన్టీపీసీ 0.59% నష్టపోయాయి. రంగాల వారీ సూచీల్లో వాహన 2.17%, స్థిరాస్తి 1.53%, వినియోగ 1.41%, యంత్ర పరికరాలు 1.38%, ఆరోగ్య సంరక్షణ 1.26% పెరిగాయి. యుటిలిటీస్, చమురు-గ్యాస్, విద్యుత్, ఇంధన నీరసపడ్డాయి. బీఎస్ఈలో 2196 షేర్లు లాభపడగా, 1657 స్క్రిప్లు నష్టపోయాయి. 82 షేర్లలో ఎటువంటి మార్పులేదు. ఎంటెరో హెల్త్కేర్ షేరు డీలా: ఎంటెరో హెల్త్కేర్ సొల్యూషన్స్ షేరు అరంగేట్రంలో కుదేలైంది. ఇష్యూ ధర రూ.1,258తో పోలిస్తే బీఎస్ఈలో షేరు 1.03% నష్టంతో రూ.1,245 వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో రూ.1,141.80 వద్ద కనిష్ఠానికి చేరిన షేరు, చివరకు 8.62% నష్టపోయి రూ.1,149.50 వద్ద ముగిసింది. తొలి రోజు ట్రేడింగ్ ముగిసేసరికి కంపెనీ మార్కెట్ విలువ రూ.4,999.61 కోట్లుగా నమోదైంది. 10 నెలల కనిష్ఠానికి ఐటీసీ షేరు: ఎఫ్ఎమ్సీజీ దిగ్గజం ఐటీసీ షేరులో బలహీనతలు కొనసాగుతున్నాయి.

కంపెనీలో 4% వాటాను బ్రిటిష్ అమెరికన్ టొబాకో (బ్యాట్) విక్రయించనుందన్న వార్తలే ఇందుకు నేపథ్యం. శుక్రవారం ఇంట్రాడేలో రూ.399.50 వద్ద 10 నెలల కనిష్ఠానికి చేరిన ఐటీసీ షేరు.. మళ్లీ కోలుకుని 0.19% లాభంతో రూ.404.75 వద్ద ముగిసింది. బ్యాట్ సంస్థ వాటా విక్రయం వల్ల ఐటీసీలో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని, అయితే సరఫరా అంశాల కారణంగా, షేరు ఒత్తిడి ఎదురుకోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే జెఫ్రీస్ సంస్థ ఐటీసీ షేరు రేటింగ్ను కొనుగోలు నుంచి హోల్డ్కు తగ్గించింది. షేరు లక్ష్యాన్ని రూ.520 నుంచి రూ.430కు కుదించింది. 22 నుంచి జీపీటీ హెల్త్కేర్ ఐపీఓ: ఐఎల్ఎస్ హాస్పిటల్ బ్రాండ్ కింద కార్యకలాపాలు సాగించే జీపీటీ హెల్త్కేర్ ఐపీఓ ఈనెల 22న ప్రారంభమై 26న ముగియనుంది.

యాంకర్ మదుపర్లు 21న బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. ఐపీఓలో భాగంగా రూ.40 కోట్ల విలువైన తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సేల్లో 2.6 కోట్ల వరకు ఈక్విటీ షేర్లను ప్రైవేట్ ఈక్విటీ సంస్థ బన్యాట్రీ గ్రోత్ క్యాపిటల్ విక్రయించనుంది. బజాజ్ ఆటో రూ.4,000 కోట్ల షేర్ల బైబ్యాక్ రికార్డు తేదీగా ఫిబ్రవరి 29ను నిర్ణయించారు. రూ.10 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరును రూ.10,000 చొప్పున, మొత్తం 40 లక్షల షేర్లను బజాజ్ ఆటో తిరిగి కొనుగోలు చేయనుంది. విద్యుత్ వాహనాల కోసం విడిభాగాలను అందించేందుకు ఫోక్స్వ్యాగన్ గ్రూప్, మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థలు తొలి సరఫరా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఒప్పందంలో భాగంగా మహీంద్రాకు ఫోక్స్వ్యాగన్ ఎంఈబీ ప్లాట్ఫామ్ విడిభాగాలు లభిస్తాయి.

నాగపూర్ కేంద్రంగా పనిచేసే అలెక్సిస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 99.90% వాటాను రూ.412 ఎంటర్ప్రైజ్ విలువతో కొనుగోలు చేసినట్లు మ్యాక్స్ హెల్త్కేర్ ఇన్స్టిట్యూట్ ప్రకటించింది. దీంతో అలెక్సిస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పేరును మ్యాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్గా మార్చారు. తగ్గిన ఫారెక్స్ నిల్వలు: ఫిబ్రవరి 9తో ముగిసిన వారానికి మన విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు 5.27 బి.డాలర్లు (దాదాపు రూ.45,000 కోట్లు) తగ్గి 617.23 బి.డాలర్ల (రూ.51.25 లక్షల కోట్ల)కు చేరాయని ఆర్బీఐ పేర్కొంది.




## జాన్సన్ జాన్సన్ సైట్ ఫర్ కిడ్స్

కోల్కతా జాన్సన్ జాన్సన్ మరియు అంతర్జాతీయ మానవతా స్వచ్ఛంద సంస్థలలో అగ్రగామిగా ఉన్న లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ తమ సైట్ ఫర్ కిడ్స్ కార్యక్రమం లో భాగంగా వచ్చే ఐదేళ్లలో భారతదేశంలోని 7 మిలియన్లకు పైగా పిల్లలపై ప్రభావం చూపే ప్రయత్నాలను కొనసాగిస్తున్నాయి. అల్పాదాయ మరియు వెనుకబడిన వర్గాలలోని పిల్లలకు సమగ్ర కంటి సంరక్షణ సేవలను అందించడం ద్వారా కంటి సంరక్షణ లభ్యత లో అంతరాన్ని పూడ్చేందుకు ఈ ఇరు సంస్థలూ ప్రారంభించిన కో -ఫౌండెడ్ కార్యక్రమమి 2024లో 500 మంది పిల్లలలో మొదటి స్క్రీనింగ్ భారతదేశంలోని కోల్కతాలో జరిగింది, దీనితో భారతదేశంలో మొత్తం విజన్ ఎసెస్మెంట్ ల సంఖ్య 28 మిలియన్లకు పైగా చేరింది. ముందుగా గుర్తించడం మరియు సంరక్షణను ప్రోత్సహించడానికి, 75,000 కు పైగా ఉపాధ్యాయులకు ప్రాథమిక కంటి ఆరోగ్యంపై శిక్షణ కూడా ఇవ్వబడింది, ఇది కార్యక్రమం యొక్క ప్రభావాన్ని పెంచుతుంది. పిల్లలు తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడంలో విజన్ ( దృష్టి ) చాలా కీలక పాత్ర పోషిస్తుంది. సరిదిద్దని దృష్టి సమస్య పిల్లలు నేర్చుకునే మరియు అభివృద్ధి చెందే సామర్థ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. మా దీర్ఘకాల కార్పొరేట్ భాగస్వామి, జాన్సన్ జాన్సన్తో కలిసి, భారతదేశంలో వచ్చే ఐదేళ్లలో 7 మిలియన్ల మంది పిల్లలను చేరుకోవడానికి కట్టుబడి ఉన్నాము, అని ఎలసిఐ ఎఫ్ చైర్పర్సన్ బ్రియాన్ షీహన్ వెల్లడించారు. సైట్ ఫర్ కిడ్స్ కేవలం పిల్లల జీవితాలను మార్చడంలో మాత్రమే కాకుండా మొత్తం కమ్యూనిటీలను మార్చటం లో సహాయపడుతుంది. ప్రపంచాన్ని స్పష్టంగా చూడడానికి మరియు తమ గొప్ప సామర్థ్యాన్ని చేరుకోవడానికి ఒకేసారి ఒక బిడ్డకు సహాయం చేయడం ద్వారా తల్లిదండ్రులు ఉపశమనం పొందారు, ఉపాధ్యాయులకు సమాచారం అందించారు మరియు సంఘాలు నిమగ్నమై ఉన్నాయన్నారు.



## కేవలం రూ. 24499 వద్ద అందుబాటులో గెలాక్సీ ఏ 34 5జి

గురుగ్రామ్ : దేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్ , గెలాక్సీ ఏ 34 5జి స్మార్ట్ఫోన్పై అద్భుతమైన క్యాష్బ్యాక్ ఆఫర్ను ప్రకటించింది. గెలాక్సీ ఏ 34 5జి శాంసంగ్ యొక్క సిగ్నేచర్ గెలాక్సీ డిజైన్ మరియు నైటోగ్రఫీ వంటి ఫ్లాగ్షిప్ ఫీచర్లతో ప్రీమియం అనుభవాన్ని అందిస్తుంది, ఇది వినియోగదారులు తక్కువ కాంతి పరిస్థితులలో సైతం షార్ప్ చిత్రాలు మరియు వీడియోలను షూట్ చేయడంలో సహాయపడుతుంది. తమ శ్రేణిలో అత్యుత్తమమైన ఐపి 67 రేటింగ్, గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్, 4 ఆండ్రాయిడ్ అప్గ్రేడ్లు మరియు 5 సెక్యూరిటీ అప్డేట్లతో, గెలాక్సీ ఏ 34 5జి ఆందోళన-రహిత వినియోగదారు అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. ప్రత్యేక ఆఫర్గా, వినియోగదారులు ఇప్పుడు రూ. 3000 తక్షణ తగ్గింపుతో గెలాక్సీ ఏ 34 5జి ని కొనుగోలు చేయవచ్చు. 8 + 128 వేరియంట్కు అసలు ప్రారంభ ధర రూ. 27499 కాగా , వినియోగదారులు ఇప్పుడు గెలాక్సీ ఏ 34 5జి ని కేవలం రూ. 24499కి మరియు 8 +256 వేరియంట్ ను రూ. 26499 వద్ద సొంతం చేసుకోవచ్చు. గెలాక్సీ ఏ 34 5జి ఒక ఫ్లోటింగ్ కెమెరా సెటప్తో పాటు పరికరం రంగుకు సరిపోయే మెటల్ కెమెరా డెకోను కలిగి ఉంది. ఇది నాలుగు అధునాతన రంగులలో లభిస్తుంది - వైలెట్, లైమ్, సిల్వర్ మరియు గ్రాఫైట్. చివరి వరకు నిర్మించబడిన, గెలాక్సీ ఏ 34 5జి ఐపి 67 రేటింగ్తో స్పిల్ మరియు స్ప్లాష్ రెసిస్టెన్స్ను కలిగి ఉంది, అంటే, ఇది 1 మీటర్ మంచినీటిని 30 నిమిషాల వరకు తట్టుకోగలదు. అదనంగా, ఈ స్మార్ట్ఫోన్ మెరుగైన స్క్రాచ్ మరియు డ్రాప్ రక్షణ కోసం కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 5 రక్షణతో వస్తుంది. గెలాక్సీ ఏ 34 5జి లోని వివిడ్ డిస్ప్లే సూపర్ అమోలెడ్ టెక్నాలజీతో ట్రూ -టు-లైఫ్ రంగులను కలిగి ఉంది మరియు 120 రిఫ్రెష్ రేట్ ఫాస్ట్ మోషన్లో కూడా చాలా మృదువైన సీన్ -టు- సీన్ పరివర్తనలను అనుమతిస్తుంది.


## ఎస్‌విఐఎస్ బస్ స్టాప్ పబ్లిక్ లైబ్రరీ



తిరుపతి : 1993లో స్థాపించబడిన శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్, పద్మశ్రీ డా. ఎం. మోహన్ బాబు (నటుడు రాజకీయ నాయకుడు) నేతృత్వంలోని బస్టాప్ పబ్లిక్ లైబ్రరీ ప్రారంభోత్సవాన్ని సగర్వంగా ప్రకటించింది-ఈనాటి డిజిటల్ పఠన అలవాటును పునరుద్ధరించడానికి ఇది ఒక వినూత్న కార్యక్రమం. యుగం. పేరు సూచించినట్లుగా, లైబ్రరీ బస్టాప్లో విభిన్న సాహిత్య రచనల నిధితో ఏర్పాటు చేయబడుతుంది, విభిన్న అభిరుచులు మరియు ఆసక్తులకు అనుగుణంగా విస్తృత శ్రేణి పుస్తకాలను అందిస్తుంది. నవలలు, కవిత్వం, జీవిత చరిత్రలు మరియు మరిన్నింటి నుండి, లైబ్రరీ అన్ని వయసుల గ్రంథాలయోపైల్లకు శక్తివంతమైన కేంద్రంగా ఉంటుంది. సఎవిఐవిఎస్ కమ్యూనిటీ అంతటా వ్యూహాత్మకంగా బహుళ బస్ స్టాప్ లైబ్రరీలను స్థాపించాలని యోచిస్తోంది, అందరికీ అందుబాటులో ఉండేలా చూస్తుంది. ప్రతిఒక్కరికీ ప్రాప్యతను నిర్ధారించడానికి కమ్యూనిటీలోని బహుళ స్థానాల్లో వ్యూహాత్మకంగా ఉంచబడిన దాని సమగ్ర స్వభావం ఈ చొరవను వేరు చేస్తుంది.

బస్ స్టాప్ లైబ్రరీ మీరు తీసుకోవచ్చు, మీరు తిరిగి రావచ్చు, మీరు జోడించవచ్చు అనే సూత్రంపై పనిచేస్తూ, బస్ స్టాప్ లైబ్రరీ చదవడం యొక్క ఆనందాన్ని ప్రోత్సహిస్తుంది మరియు దాతృత్వం మరియు సమాజ స్ఫూర్తిని ప్రోత్సహిస్తుంది. సాంకేతికత ఆధిపత్యంలో ఉన్న యుగంలో, చదివే కళ క్రమంగా మసకబారుతోంది, యువ మనస్సులను రూపొందించడానికి పుస్తకాల పరివర్తన శక్తిని గట్టిగా విశ్వసిస్తుంది. బస్ స్టాప్ పబ్లిక్ లైబ్రరీ ఈ నిబద్ధతకు నిదర్శనం-సమాజంలో పుస్తకాలు మరియు సాహిత్యంపై ప్రేమను పెంపొందించే దిశగా ఒక అడుగు. పఠన సంస్కృతిని పెంపొందించడం ద్వారా, విద్యాపరంగా నైపుణ్యం, మేధో ఆసక్తి మరియు తాదాత్మ్యం కలిగిన జీవితకాల అభ్యాసకుల యొక్క శక్తివంతమైన సంఘాన్ని సృష్టించడం పాఠశాల లక్ష్యం. మేము బస్ స్టాప్ లైబ్రరీ ఇనిషియేటివ్ను ఆవిష్కరించడానికి సంతోషిస్తున్నాము. విద్యార్థులు ఈ చొరవను ఉత్సాహంతో స్వీకరించారు, విద్యావేత్తలకు మించి వారి అభ్యాసాన్ని విస్తృతం చేయడానికి మరియు ప్రస్తుత ప్రపంచ సంఘటనల గురించి వారికి తెలియజేయడానికి దాని సామర్థ్యాన్ని గుర్తించారు. పుస్తకాల మార్పిడి మరియు విరామం కేంద్ర బిందువుగా మారాయి. విద్యార్థుల మధ్య చర్చ, విభిన్న శ్రేణి సాహిత్య ప్రక్రియలను పరిశోధించడానికి వారికి అవకాశం కల్పిస్తుంది. లో, సంపూర్ణ అభ్యాస అనుభవాలను పెంపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. బస్ స్టాప్ లైబ్రరీ వంటి కార్యక్రమాల ద్వారా, బోధన మరియు అభ్యాసం సంప్రదాయానికి మించిన వాతావరణాన్ని మేము నిరంతరం సృష్టిస్తాము. సరిహద్దులు, మా విద్యార్థుల విద్యా ప్రయాణాన్ని మెరుగుపరుస్తాయి అని శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ చీఫ్ గ్రోత్ అండ్ స్ట్రాటజీ ఆఫీసర్ వికాస్ సింగ్ అన్నారు.

## మెరుగైన ఉపాధి అవకాశాల కోసం, ఇండియా ఇంక్ రెడీ



హైదరాబాద్: ఉత్సాహపూరితమైన ఉద్యోగ మార్కెట్లో విజయానికి భాషా నైపుణ్యం చాలా ముఖ్యమైనది. ఉద్యోగార్థులు భారతదేశం తో పాటుగా విదేశాలలోని ఎంఎన్ సి లలో అవకాశాల కోసం ఎదురు చూస్తున్నందున, ఉద్యోగ నియామక నిర్ణయాలలో సంస్థలకు మంచి భాషా నైపుణ్యాలు తప్పనిసరి అవుతున్నాయి. సియుపి ఏ ఇటీవల నగరంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో, విభిన్న విభాగాల నుంచి కీలకవ్యక్తుల భాగస్వామ్యాన్ని చూసింది, ఉద్యోగాలను పొందటానికి సాంకేతిక నైపుణ్యాలతో పాటు మెరుగైన భాషా నైపుణ్యాల ఆవశ్యకత, పరిశ్రమ అవసరంగా వెల్లడించింది. ఈ సవాళ్లను పరిష్కరించడానికి, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆంగ్ల భాషా ప్రావీణ్య లీడర్ , విద్యా సంస్థలు మరియు భావి యజమానులతో భాగస్వామ్యానికి కట్టుబడి పాఠ్యాంశాల మెరుగుదల, పరిశ్రమల సహకారాలు మరియు అనుభవపూర్వక అభ్యాస అవకాశాల ద్వారా భాషా నైపుణ్యంలో అంతరాలను తగ్గించడంలో సహాయం చేస్తుంది. కేంబ్రిడ్జ్ రెండు లింగ్వాస్కిల్ కేంద్రాలను ఏర్పాటు చేసింది . అవి తెలంగాణ నుండి జెబి ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు ఆంధ్రప్రదేశ్ నుండి జి పుల్లయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాగా తెలంగాణ నుండి ముగ్గురు కేంబ్రిడ్జ్ లెర్నింగ్ భాగస్వాములు శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ, ఆంధ్రప్రదేశ్ నుంచి రవీంద్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ మరియు కెఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వున్నాయి. ఇవి గాక హైదరాబాద్లోని మల్లా రెడ్డి యూనివర్సిటీతో లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై సంతకం చేసింది. కేంబ్రిడ్జ్ ఇంగ్లీష్ ప్రాంతీయ డైరెక్టర్ అరుణ్ , మాట్లాడుతూ నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, అగ్రశ్రేణి ఎంప్లాయర్లతో కనెక్ట్ కావడానికి, కేంబ్రిడ్జ్ రూపొందించిన ప్లాట్ఫారమ్ను ఉపయోగించుకోవడానికి మేము కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలను ఆహ్వానిస్తున్నాము అని అన్నారు. ప్రపంచ స్థాయికి గ్రాడ్యుయేట్లను తీర్చిదిద్దడం మరియు గ్రాడ్యుయేట్లు భవిష్యత్ కార్యాలయంలోని సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధమయ్యారని నిర్ధారించుకోవాలనే నిబద్ధతకు అనుగుణంగా, సియుపి ఏ సంస్థ ఇటీవల హైదరాబాద్లో ఇండస్ట్రీ-అకాడెమియా కనెక్ట్ కాన్ఫరెన్స్ను నిర్వహించింది. ఇన్నోవేట్, లీడ్, సక్సీడ్ : కొత్త పని యుగంలో కార్పొరేట్ అంచనాలు అనే నేపథ్యం తో జరిగిన ఈ ఈవెంట్ క్యాంపస్ ప్లేస్మెంట్స్ సమయంలో తాజా టాలెంట్లను రికట్ చేయడంలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడానికి కార్పొరేట్ సంస్థలు మరియు ఉన్నత విద్యా సంస్థల నుండి కీలకమైన వాటాదారులను ఒకచోట చేర్చింది. దక్షిణ భారతదేశంలోని ప్రఖ్యాత సంస్థల నుండి వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్లు, డీన్స్, ప్లేస్మెంట్ డైరెక్టర్లు వంటి వారు దీనిలో పాల్గొన్నారు.



## 6వ పశు వికాస్ డేలో 1లక్ష+ పశువులకు ఎస్ఎంఎఫ్జి ఇండియా క్రెడిట్ చికిత్స

హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ ఎన్బిఎఫ్సిలలో ఒకటైన ఎస్ఎంఎఫ్జి ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్ (గతంలో ఫుల్లెర్టన్ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్), వారి 6వ పశు వికాస్ డే ని నిర్వహించింది, ఇది అతిపెద్ద వన్డే పశు సంరక్షణ శిబిరం. దేశం. ఈ శిబిరాలు 14 రాష్ట్రాల్లోని 460+ ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి మరియు 1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించాయి. భారతదేశంలో, 8 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడి పరిశ్రమతో సంబంధం కలిగి ఉన్నాయి మరియు శ్రామిక శక్తిలో 70% మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు, 6వ పశు వికాస్ దినోత్సవాన్ని పాడిపరిశ్రమలో మహిళలు జరుపుకున్నారు. ఈ చొరవ ఫ్రేమ్వర్క్లోని 'సామాజిక' కోణాన్ని ప్రతిబింబిస్తుంది, లింగ వైవిధ్యం యొక్క ప్రాముఖ్యతను మరియు సామాజిక ఉద్ధరణలో చేర్చడాన్ని నొక్కి చెబుతుంది. పశువుల సంరక్షణతో పాటు,ఎస్ఎంఎఫ్జి ఇండియా క్రెడిట్ 2024 ఫిబ్రవరి 4 నుండి ఫిబ్రవరి 10 వరకు దేశవ్యాప్తంగా కమ్యూనిటీ కోసం 300కి పైగా ఆరోగ్య సంరక్షణ శిబిరాలను నిర్వహించి 30,000 మందికి పైగా ప్రయోజనం పొందింది. 6వ పశు వికాస్ దినోత్సవం పూర్తిగా 1,25,000 మంది జీవితాలను తాకింది మరియు ప్రభావితం చేసింది. 600 పట్టణాలు మరియు 65,000+ గ్రామాలలో పాన్ ఇండియా కస్టమర్ బేస్ను తీర్చడం వలన కంపెనీ యొక్క విభిన్న వర్క్ఫోర్స్ ఒక వ్యూహాత్మక ఎనేబుల్. క్రెడిట్ ద్వారా కలలకు నిధులు సమకూర్చడం మరియు వారు పనిచేసే స్థానిక కమ్యూనిటీలలో మెరుగైన జీవనోపాధి కోసం గ్రామీణ భారతదేశాన్ని మెరుగుపరచడం ద్వారా మొత్తం కలుపుకొని పర్యావరణ వ్యవస్థను నిర్ధారించడంపై వారి దృష్టి ఉంది. కంపెనీ సామాజిక కార్యక్రమాల గురించి ఎస్ఎంఎఫ్జి ఇండియా క్రెడిట్ యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శంతను మిత్ర మాట్లాడుతూ, మా గ్రామీణ కస్టమర్ బేస్లో 90% కంటే ఎక్కువ మంది మహిళలు ఉన్నారు. మా కస్టమర్లలో చాలా మంది పశువుల సేకరణ కోసం రుణాలు తీసుకుంటారు, ఇది వారికి పెద్ద ఆదాయ వనరు. మా కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లు మార్పుకు ఉత్ప్రేరకంగా పనిచేస్తాయి మరియు గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచడం, మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరచడం మరియు ఆదాయ మార్గాలను పెంచడంపై దృష్టి సారిస్తాయి. పశువుల సంక్షేమానికి అతీతంగా, మేము నైపుణ్యాభివృద్ధిని మరియు ఆర్థిక అక్షరాస్యతను కూడా చురుకుగా ప్రోత్సహిస్తాము, మేము సేవ చేసే కమ్యూనిటీల సంపూర్ణ శ్రేయస్సుకు దోహదపడతాము. ఇండియా క్రెడిట్లో, వినూత్నమైన మరియు స్థిరమైన సామాజిక-ఆర్థిక కార్యక్రమాల ద్వారా వెనుకబడిన కమ్యూనిటీలలో సమగ్ర వృద్ధిని పెంపొందించడం ద్వారా మా కస్టమర్లతో బలమైన సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి మేము అంకితభావంతో ఉన్నామన్నారు.

## భారత ఈక్విటీల నుంచి అమ్మకాలను కొనసాగిస్తున్న ఎఫ్‌పీఐలు

దిశ, బిజినెస్ బ్యూరో: కొత్త ఏడాదిలో కూడా విదేశీ పోర్ట్ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్పీఐ) భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి అమ్మకాలను కొనుసాగిస్తున్నారు. ఫిబ్రవరి నెల ప్రారంభం నుంచి ఇప్పటి వరకు విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్లో రూ.3,776 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించినట్లు డేటా చూపించింది. ఫిబ్రవరి 16 వరకు ఎఫ్పీఐలు మొత్తం రూ.6,112 కోట్ల విలువైన అమ్మకాలు జరపగా, అదే సమయంలో ప్రైమరీ మార్కెట్లలో కొనుగోళ్లు జరగడంతో మొత్తం ఈ నెలలో ఇప్పటివరకు ఎఫ్పీఐల విలువ రూ.3,776 కోట్లుగా నమోదైంది. అలాగే శుక్రవారం నాడు విదేశీ పెట్టుబడిదారులు భారత ఈక్విటీలలో రూ.138 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. దీంతో మొత్తంగా 2024లో ఎఫ్పీఐ నికర విలువ రూ.29,520 కోట్లకు చేరుకుంది. జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ స్ట్రాటజిస్ట్ వికె విజయకుమార్ మాట్లాడుతూ, అమెరికా ట్రెజరీ బాండ్ ఈల్డు పెరగడం కారణంగా విదేశీ ఇన్వెస్టర్స్ తమ షేర్లను అమ్ముతున్నారు. ఈ ట్రెండ్ మరికొద్ది రోజులు కొనసాగే అవకాశం ఉంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గినప్పుడు వారు తిరిగి భారత ఈక్విటీ మార్కెట్లో కొనుగోళ్లకు ఆసక్తి చూపిస్తారని అన్నారు.

## వరుసగా రెండో రోజూ పెరిగిన రేటు

అమెరికాలో అధిక వడ్డీ రేట్ల వార్తలతో అంతర్జాతీయ మార్కెట్లో 2,000 వేల డాలర్లకు దిగొచ్చిన గోల్డ్ రేట్, వారాంతంలో కాస్త పెరిగింది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,020 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో 10 గ్రాముల ఆర్నమెంట్ బంగారం (22 కేరెట్లు) ధర 100 రూపాయలు, స్వచ్ఛమైన పసిడి (24 కేరెట్లు) ధర 110 రూపాయలు, 18 కేరెట్ల గోల్డ్ రేటు 80 రూపాయల చొప్పున పెరిగాయి. కిలో వెండి రేటు ఛ 900 పెరిగింది. తెలంగాణలో బంగారం, వెండి ధరలు హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ఛ 57,200 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ఛ 62,400 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ఛ 46,800 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో ఛ 78,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 1 0 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ఛ 57,200.

## ఫాస్టాగ్ నుంచి పేటీఎం ఔట్




: వరుస దెబ్బలతో తీవ్ర ఒత్తిడిలో ఉన్న పేటీఎం పేమెంట్స్ బ్యాంక్కు రిజర్వ్ బ్యాంక్ కాస్త ఊరటనిచ్చింది. డిపాజిట్ల స్వీకరణ, వాలెట్లు, ఫాస్టాగ్ వంటి టాప్అప్స్ విషయంలో మరో 15 రోజుల గడువు ఇచ్చింది. ఖాతాదార్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, గతంలోని గడువును 29 ఫిబ్రవరి 2024 నుంచి 15 మార్చి 2024 వరకు పొడిగించింది. ఈ గడువులోగా నగదు స్వీకరించవచ్చు, టాప్అప్ చేసుకోవచ్చు. బ్యాలెన్స్ను ఖాళీ చేసేందుకు, మార్చి 15 తర్వాత కూడా వీటిని ఉపయోగించుకోవచ్చు. అయితే, మార్చి 15 తర్వాత కొత్తగా నగదు స్వీకరణ, టాప్అప్లకు అనుమతి ఉండదు. సేవింగ్స్ అకౌంట్, కరెంట్ అకౌంట్, ఆటో డెబిట్, ఫాస్టాగ్, నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు కూడా ఇదే వర్తిస్తుంది. ఫాస్టాగ్ కొనుగోలు కోసం అనుమతించిన బ్యాంక్ల జాబితా నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ను ఇండియన్ హైవేస్ మేనేజ్మెంట్ కంపెనీ లిమిటెడ్ తొలగించింది. హైవే మీద ఉన్న సమయంలో యూజర్లు ఇబ్బంది పడకుండా ఉండాలంటే... పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ మినహా మిగిలిన 32 బ్యాంకుల నుంచి ఫాస్టాగ్ కొనుగోలు చేయాలని సూచించింది. ప్రస్తుతం, దేశవ్యాప్తంగా దాదాపు 8 కోట్ల మంది ఫాస్టాగ్ యూజర్లు ఉంటే, ఇందులో మేజర్ షేర్ పేటీఎందే. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ అకౌంట్కు లింక్ అయిన ఫాస్టాగ్ యూజర్ల వాటా, మొత్తం యూజర్లలో సుమారు 30%. ఒకవేళ పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ జారీ చేసిన ఫాస్టాగ్ను మీరు వినియోగిస్తుంటే, 2024 మార్చి 15 తర్వాత కూడా దానిని నిరభ్యంతరంగా వాడుకోవచ్చు. మీ అకౌంట్లో బ్యాలెన్స్ ఉన్నంత వరకు ఇది ఎలాంటి ఆటంకం లేకుండా మీ ప్రయాణం కొనసాగుతుంది.

అయితే, మార్చి 15 తర్వాత మీరు దానిని రీఛార్జ్ చేయలేరు. కాబట్టి, మీ అకౌంట్ బ్యాలెన్స్ అయిపోయే లోగా వేరే బ్యాంక్ నుంచి ఫాస్టాగ్ తీసుకోవడం మంచిది. లేదంటే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్ కేర్తో మాట్లాడి రిఫండ్ అడగండి. లేదా ఫాస్టాగ్ను పోర్ట్ చేయండి. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నుంచి మీ ఫాస్టాగ్ను మార్చుకోవాలంటే, ఆ బ్యాంక్ కస్టమర్ కేర్కు కాల్ చేసి మాట్లాడండి.ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో ఫాస్టాగ్ను వేరే బ్యాంక్కు బదిలీ చేసుకుంటామని రిక్వెస్ట్ చేయండి. కస్టమర్ కేర్ అధికారి అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత, నిబంధనల ప్రకారం, కస్టమర్ కేర్ అధికారి మీ ఫాస్టాగ్ను పోర్ట్ చేస్తారు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ జారీ చేసిన నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ను కూడా మార్చి 15 వరకే మీరు రీఛార్జ్ చేయగలరు. ఆ తర్వాత, అందులోని బ్యాలెన్స్ ఖాళీ అయ్యే వరకు వినియోగించుకోవచ్చు. మార్చి 15 తర్వాత ఎన్సిఎంసి ని రీఛార్జ్ చేయడం కుదరదు. ప్రయాణ సమయంలో మీకు ఎలాంటి ఇబ్బంది ఉండకూడదనుకుంటే, వేరే బ్యాంక్ నుంచి తీసుకోవాలి. ఎన్సిఎంసి లో ఉన్న బ్యాలెన్స్ను వేరే కార్డుకు బదిలీ చేయడం కుదరదు. మీకు డబ్బులు వెనక్కు కావాలంటే, రిఫండ్ కోసం పిపిబిఎల్ను సంప్రదించవచ్చు.

## ఉక్రెయిన్ కోసం ఫండింగ్‌ను ప్రారంభించిన గూగుల్




రష్యా-ఉకయిన్ యుద్ధంలో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బ తింది. అక్కడ ఉన్న టు వంటి పెద్ద భవనాలు, హాస్పిటల్స్, స్కూళ్లు, వ్యాపారాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చాలా మంది ఇతర దేశాలకు తరలివెళ్లిపోతున్నారు. ప్రపంచ దేశాలు ఇప్పటికే మానవతా సాయంగా ఆదుకుంటున్నాయి. అయితే దిగ్గజ టెక్ కంపెనీ గూగుల్ కూడా ఇప్పుడు ఉక్రెయిన్ను ఆదుకోడానికి 10 మిలియన్ విలువైన స్టార్టప్ సపోర్ట్ ఫండ్ను ప్రకటించింది. ఈ నిధులను ఉక్రెయిన్లో వ్యాపారాలను నిర్వహించడానికి, అభివృద్ధి చేయడానికి, వివిధ అవసరాలకు వినియోగిస్తారు.

గూగుల్ ఇప్పటికే మార్చి 2022లో, ఉక్రెయిన్ ఆధారిత స్టార్టప్లకు సపోర్ట్ ఇవ్వడానికి మొదట ఫండ్ను ప్రకటించింది. ఇది 58 మందికి దాదాపు 5 మిలియన్ల నగదు అవార్డులను అందించింది. ఇప్పుడు ప్రారంభించిన ఫండ్ రెండోది. దీనిలో స్టార్టప్ కంపెనీలకు సపోర్ట్ అందిస్తుంది. ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటి నుంచి మానవతా సహాయ చర్యలకు మద్దతుగా 45 మిలియన్లకు పైగా నగదు, 7 మిలియన్లకు పైగా వస్తువులు అందించినట్లు గూగుల్ తెలిపింది. గూగుల్ ఫండింగ్ను ప్రారంభించినప్పటి నుంచి ఉక్రెయిన్ ఫండ్ సపోర్ట్తో స్టార్టప్లు 15.8 మిలియన్ ఫాలో-ఆన్ ఫండింగ్ను పొందాయి, అలాగే, 100 శాతం ఆదాయ వృద్ధిని సృష్టించడంతో పాటు, అక్కడ ఉపాధి గణనీయంగా పెరిగిందని కంపెనీ తెలిపింది.



# అసెంబ్లీలో హరీష్‌రావు పాటలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపా లనలో తెలంగాణ అనుభవించిన కరువు బాధలను, నీళ్ల గోసలను, అంతులేని వివక్షను, అడ్డులేని దోపిడీని చూసి ఆగ్రహించి పాటరాయని కవి లేడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. 1.కాంగ్రెస్ పాలనలోరన్నో మనకు కన్నీళ్లే మిగిలాయిరన్నో, గోదావరి తల్లి గొల్లుమని ఏడ్చింది. కృష్ణమ్మ తల్లిరా కన్నీల్లు రాల్చింది. సింగరేణి తల్లి సిన్నబోయినాది. సిక్స్ టెన్ జీవోసేమో జీరో అయ్యినాది. అని కాంగ్రెస్ దుర్మార్గపు దాష్టికాల గురించి ప్రజా యుద్ధనౌక గద్దర్ రాసినారు అధ్యక్షా.. 2. ఉత్తరాన గోదావరి ఉప్పొంగి ఉరకనేమి, దక్షిణాన కృష్ణమ్మ దర్జాగా పారనేమి, నీళ్లు లేక నోళ్లు తెరిచెబీళ్లను చూడు, మా పల్లెలన్నీ బోసిపోగ తల్లడిల్లు తున్న తల్లీ, చూడు తెలంగాణ, చుక్కలేని నీళ్లు లేని దాన మా గోడు తెలంగాణ, బతుకు పాడైన దాన.. అని అందెశ్రీ కాంగ్రెస్ పాపిష్టి పరిపాలనను శపిస్తూ రాశారు. 3. మరో కవి జయరాజు... వానమ్మవానమ్మ ఒక్కసారన్న వచ్చిపోవే వానమ్మ, చేలల్ల నీళ్లు లేవు, చెలకల్ల నీళ్లు లేవు, నిన్నే నమ్మిన రైతు కండ్లల్ల నీళ్ళు లేవు అని హృదయం ద్రవించి పోయేలా రాశారు. కాంగ్రెస్ దుర్మార్గపు పాలన మీద కలమెత్తని తెలంగాణ కవి లేడు, గళమెత్తని తెలంగాణ గాయకుడు లేడు. ఇట్ల చెప్పుకుంటు పోతే రేపటి దాక చెప్పచ్చు అధ్యక్షా అంటూ ఎమ్మెల్యే హరీశ్‌రావు సభలో పాటలు పాడి వినిపించారు.



# కాళేశ్వరం నిట్ట నిలువునా చీలింది

● తప్పును కప్పిపుచ్చుకోవద్దు ● నిజం ఒప్పుకోండి ● ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీలో ఇరిగేషన్ పై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శ్వేత పత్రం విడుదల చేశారు. దీనిమీద అసెంబ్లీలో చర్చ ఘాటుగా నడిచింది. ఆర్థిక మంత్రి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో వచ్చింది చిన్న పగులు అని అంటున్నారని,అది పగులు కాదని, నిట్ట నిలువునా చీలిపోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ నిర్మాణమే కాదు, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు కూడా ఇదే పరిస్థితికి వస్తాయని ఎన్ డిఎస్ఎ చెప్పిందన్నారు. ఇదేదో మేము ఊహించి చెప్పడం లేదని, జ్యోతిష్యం కాదని,నిపుణుల చెప్పిన మాట అంటూ మల్లు భట్టి విక్రమార్క సభలో చెప్పారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావును ఉటంకిస్తూ ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మొబిలైజేషన్ అడ్వాన్స్ తీసుకున్న కాంట్రాక్టర్లతో ఎందుకు పని చేయించలేదని అడిగారు.ఇల్లు కట్టుకుంటేనే మనం ఇంజనీర్ ను పెట్టుకుంటాం.. అట్లాంటిది లక్షల కోట్ల రూపాయలతో కడుతున్న కాళేశ్వరం విషయంలో కెసిఆర్ చేసింది ఏమిటని ప్రశ్నించారు.

కాళేశ్వరం ప్రాజెక్టును నేనే కడతానంటూ ఇప్పుడు ఏ పరిస్థితికి తీసుకు వచ్చారో చూడండి.. మీరు కట్టిన కాళేశ్వరం నిట్ట నిలువునా చీలిందని.. హరీష్ రావుకు గత గవర్నర్ హరీశ్ రావుకు కాళేశ్వరరావు అని పేరు పెట్టారని.. ఇప్పుడు కూలిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి తప్పు ఒప్పుకోవాలని బట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాలనుకున్నాం కాబట్టే మహారాష్ట్ర సీఎంకు లెటర్ రాశామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. దానికి మహారాష్ట్ర అభ్యంతరం చెప్పింది. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత 152 మీటర్ల ఎత్తులో ఉన్నచోట ప్రాజెక్టు కట్టడానికి ఒప్పుకున్నారని సంబరాలు చేసుకున్నారని అదెలా సాధ్యమని ప్రశ్నించారు.ఇక చివరికి వంద కిలోమీటర్లు కిందికి వచ్చి కాళేశ్వరం దగ్గర ప్రాజెక్టులు కట్టారు. దీనికోసం మోటార్లని, పైపులని డబ్బుని విచ్చలవిడిగా ఖర్చు పెట్టారు. మోటర్లు ఎక్కడి నుంచి తెచ్చారు, ఎంతకు తెచ్చారు? అని ప్రశ్నించారు. ఇవన్నీ కలిపి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారనిక్,ఇప్పుడు ఏమీ తెలియనట్లు తగుదునమ్మా అని మాట్లాడుతున్నారంటూ భట్టి విక్రమార్క హరీష్ రావు మీద మండి పడ్డారు.



# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

● తెలంగాణ భవన్‌లో జరిగిన సంబరాల్లో పాల్గొన్న పార్టీ సీనియర్ నాయకత్వం, పార్టీ శ్రేణులు ● ఆటో డ్రైవర్లకి ప్రమాద బీమా పత్రాలు, దివ్యాంగులకు వీల్ చైర్లు అందించిన కేటీఆర్ ● 70 కిలోల భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన పార్టీ నాయకులు ● కెసిఆర్‌పై డాక్యుమెంటరీ ప్రదర్శన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ సారధి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70 వ జన్మదిన వేడుకలు శనివారం తెలంగాణ భవన్ లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ భవన్లో జరిగిన ఈ సంబరాలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు సీనియర్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరయ్యాయి. శనివారం జరిగిన ఈ సంబరాల ఏర్పాట్లను, నిర్వహణను సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ చేశారు. ఈ వేడుకలకుపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ బుముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొపెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జన్మదిన వేడుకల సందర్భంగా తలసాని సాయి కిరణ్ యాదవ్ సహకారంతో వెయ్యి మంది ఆటో డ్రైవర్ లకు ఒకొక్కరికి లక్ష రూపాయల కవరేజీతో కూడిన ఇన్సురెన్స్ పత్రాలను, 10 మంది దివ్యాంగులకు వీల్ చైర్ లను కేటీఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెసీఆర్. 70 వ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా తయారు చేయించిన 70 కిలోల భారీ కేక్ ను రాజ్యసభ సభ్యులు కేశవరావు, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి కేటీఆర్ కట్ చేశారు. అనంతరం కెసిఆర్ జీవిత, రాజకీయ, తెలంగాణ ఉద్యమ నేపథ్యంతో ప్రత్యేకంగా రూపొందించిన అతనే ఒక చరిత్ర డాక్యుమెంటరీ ని వీక్షించారు. ఎంతో గొప్పగా డాక్యుమెంటరీ ని చేశారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ ను కేటీఆర్ ఆలింగనం చేసుకొని అభినందించారు. భవన్ ఆవరణలో తెలంగాణ ఉద్యమం, ఆమరణ దీక్ష విశేషాలను వివరించేలా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**కార్యకర్తల కుటుంబాలకు చెక్కుల పంపిణీ:**

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు భారత రాష్ట్ర సమితి పార్టీ అండగా ఉంటూ ఆదుకుంటుందని మాజీమంతరులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీలు అన్నారు. పార్టీ సభ్యత్వం కలిగి ప్రమాదవశాత్తు మరణించిన 70 మంది భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఒకొక్కరికి 2 లక్షల రూపాయలు చొప్పున ప్రమాద భీమా క్రింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ కుమార్, సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలలో ఎంపీ లు రంజిత్ రెడ్డి, బిబి పాటిల్, బడుగుల లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ అసెంబ్లీ స్పీకర్ మధుసూదనా చారి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు సోమా భరత్ కుమార్, అనిల్ కుమార్ కూర్మాచలం, వాసుదేవ రెడ్డి, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, మేడే రాజీవ్ సాగర్, సతీష్ రెడ్డి, మసి ఉల్లా ఖాన్, పలువురు కార్పొరేటర్ లు, మాజీ కార్పొరేటర్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పొత్తులపై తలో మాట

● బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుల కలకలం
● భిన్నంగా స్పందించిన మాజీ మంత్రి మల్లారెడ్డి , ఎంపీ బండి సంజయ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్ :లోక్సభ ఎన్నికల ముందు తెలంగాణలో భారతీయ జనతా పార్టీ, భారత్ రాష్ట్ర సమితి పొత్తు పెట్టుకుంటాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో ఇరుపార్టీల నేతలు స్పందిస్తున్నారు. తాజాగా, బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు ఉంటే,మా ఎమ్మెల్యేలు టచ్లో ఉన్నారని బండి సంజయ్ ఎందుకు మాట్లాడతారని ప్రశ్నించారు. బండి సంజయ్తో అయ్యేది లేదు.. పొయ్యేది లేదన్నారు మల్లారెడ్డి. మల్కాజిగిరి టికెట్ భద్రంగా ఉందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు ఉన్నా, మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. మా అల్లుడు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కుటుంబం వేరు మా కుటుంబం వేరని మల్లారెడ్డి చెప్పుకొచ్చారు. తమ కుమారుడికి టికెట్ ఇస్తే కుటుంబం అని ప్రచారం చేయడం సరికాదన్నారు. తమ యూనివర్సిటీలో అక్రమ కట్టడాలు ఉంటే ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చన్నారు. ప్రభుత్వం కక్ష సాధించాలనుకుంటే తాను ఏం చేయలేనని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్తో బీజేపీ పొత్తు ఉండదని,ఇదంతా కేసీఆర్ ఆడుతున్న నాటకమన్నారు బీజేపీ జాతీయ



ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్. సాక్షాత్తు ప్రధాని మోడీనే వారి అవినీతిపై మాట్లాడారని బండి సంజయ్ గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్ ఎన్డీఏలో చేరతామని అడిగితేనే చేర్చుకోలేదన్నారు. తెలంగాణలో తాము 17కి 17 ఎంపీ సీట్లు గెలుస్తామని, దేశ వ్యాప్తంగా 400 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఒక్క సీటూ గెలిచే అవకాశం లేదన్నారు బండి సంజయ్. బీఆర్ఎస్ కు ఎంపీ అభ్యర్థులేరి, ఉన్నవాళ్లు పక్క చూపులు చూస్తున్నారన్నారు. ఎంపీకి పోటీ చేయమని అభ్యర్థులను కేసీఆర్ బతిమాలుతున్నారని చెప్పారు. 8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎంపీలు తమతో టచ్లో ఉన్నారని బండి సంజయ్ తెలిపారు. కేసీఆర్ అవినీతిని వ్యతిరేకించి హరీశ్ రావుతో సహా ఎవరైనా బీజేపీలోకి వస్తామంటే ఆహ్వానిస్తామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కు అవగాహన ఒప్పందం ఉందన్నారు. అందుకే బీఆర్ఎస్ స్కాంలు బయటపడుతున్నా.. కాంగ్రెస్ సర్కారు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ప్రజలు బాధపడుతున్నారన్నారు. కర్ణాటకలో లాగానే తెలంగాణలో కూడా కాంగ్రెస్ గ్యారంటీల పేరుతో మోసం చేస్తోందని బండి సంజయ్ మండిపడ్డారు.

# తీర్మానంతో కులగణన ఎలా చేస్తారు ?

● కులగణనకు వెంటనే చట్టబద్ధత కల్పించాలి ● కాంగ్రెస్ పార్టీది బీసీ వ్యతిరేక విధానం
● కులగణన తీర్మానం కంటితుడుపు చర్య ● దేశవ్యాప్తంగా కులగణన చేపట్టిన వివరాలు గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా? ● బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టీకరణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: తలాతోక లేని తీర్మానాన్ని ఆమోదించి కులగణనను ఏ విధంగా చేస్తారని భారత జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ? ఎలా చేస్తారు ? ఏ సంస్థ ద్వారా కులగణన చేయిస్తారు ? బడ్జెట్ లో అందుకు కేటాయించిన నిధులెంతా ? కులగణన లక్ష్యాలేంటి ? అన్న అంశాలపై ప్రభుత్వం తీర్మానంలో స్పష్టత ఇవ్వలేదని ఎండగట్టారు. కులగణన తీర్మానం కంటితుడువు చర్యగా మభ్యపెట్టే విధంగా ఉందని ధ్వజమెత్తారు. తలాతోక లేని తీర్మానం చేయడం పట్ల తాము తీవ్ర నిరసన తెలియజేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం నాడు హైదరాబాద్ లో తన నివాసంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన చారి, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీహార్, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదించి నిధులు కేటాయించడమే కాకుండా కులగణన పూర్తి చేయడానికి నిర్ణీత గడువును విధించాయని గుర్తు చేశారు. దాంతో బీహార్ లో బీసీల మొత్తం రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం 75 శాతానికి పెంచగలిగిందని, ఎంబీసీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, బీసీలకు అదనంగా 28 శాతం కల్పించి 43 శాతానికి పెంచిందని వివరించారు. కాబట్టి బీసీ కులగణనకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ సబ్ ప్లాన్ కు కూడా చట్టబద్ధత కల్పించాలని, బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించాలి సూచించారు. అందరికీ ఆరాధ్య దైవమైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు అతీగతీ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. కౌన్సిల్ లో తాము ప్రశ్నిస్తే కూడా మంత్రులు జవాబు చెప్పలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ వ్యతిరేక చరిత్ర అని మండిపడ్డారు. మండల్



కమిషన్ సమయంలో పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడదారని చెప్పారు. 2011లో యూపీఏ ప్రభుత్వం రూ. 4500 కోట్లు ఖర్చు చేసి దేశవ్యాప్తంగా కులగణన చేసిందని, కానీ నివేదిక మాత్రం బయటపెట్టాలని తెలిపారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. తమ లాంటి వాళ్లం ప్రశ్నిస్తే బీసీలు ఇప్పుడే గుర్తొకొచ్చారా కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారు, మరి రాహుల్ గాంధీకి బీసీలు ఇప్పుడే గుర్తుకొచ్చారా ? అన్నది చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత లేకుండా మాట్లాడుతుండడాన్ని ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు ఒకే కుటుంబ దగ్గర ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 2011లో దేశవ్యాప్తంగా చేపట్టి కులగణన వివరాలు గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా ? అని ప్రశ్నించారు. కులగణన చేసిన తర్వాత మూడేళ్ల పాటు యూపీఏ అధికారంలో ఉండిందని అయినా ఆ నివేదికను బహిర్గతం చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకుచితమైన వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. ఇచ్చిన హామీలనే అమలు చేయాలని తాము అడుగుతున్నామని, ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం, బడ్జెట్ లో ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించడం, కులగణన వంటి హామీలను గుర్తు చేస్తున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో యూత్, ఎస్సీ, ఎస్టీ, రైతు డిక్లరేషన్ల గురించి కూడా ప్రశ్నిస్తామని, కాని బీసీ అంశాలు కాలపరిమితితో కూడదుకున్నవి కాబట్టి ఇప్పటి నుంచే డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు.

# కులగణన తీర్మానాన్ని చట్టబద్ధం చేయాలి

● కులగణన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టాలి ● బీసీలకు డిప్యూటీ సీఎం 6 మంత్రి పదవులు ● 10 ఎంపీ సీట్లను బీసీలకు కేటాయించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు సురేష్ డిమాండ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సమగ్ర కులగణన తీర్మానాన్ని స్వాగతిస్తున్నామని ఇదే సమయంలో అన్ని రాజకీయ పార్టీలు ఈ తీర్మానానికి మద్దతు తెలుపడం హర్షనీయమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ తెలిపారు.. శనివారం బాగ్లింగంపల్లిలోని కేంద్ర కార్యాలయం నందు ఏర్పాటు చేసిన తెలంగాణ మేధావుల మేధోమధన కార్యక్రమానికి పలు రాజకీయ పార్టీలు, సామాజిక ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సభాధ్యక్షత వహించిన దాసురేష్ మాట్లాడుతూ ప్రభు త్వం ప్రవేశపెట్టిన తీర్మానం అస్పష్టంగా ఉందని తీర్మానం కాకుండా దీనికి జ్యూడిషల్ కమిషన్ లేదా ప్రత్యేకమైన బిల్లు ప్రవేశపెడితే తెలంగాణ ప్రజానీకానికి మరింత ఉపయో గంగా ఉండేదన్నారు.. తెలంగాణలో ప్రభుత్వం మారినా నేటికీ బీసీలపై అవకాశాలపరంగా వివక్ష కొనసాగుతూనే ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.. గత ప్రభుత్వంలో బీసీలకు నాలుగు మంత్రి పదవులు దక్కగా కాంగ్రెస్ పాలనలో నేడు కేవలం రెండు మంత్రి పదవులు మాత్రమే బీసీల చేతుల్లో ఉన్నాయన్నారు. బీసీలకు కూడా ఉపముఖ్యమంత్రి పదవి దక్కాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తామన్న కులగణకుకు చట్టబద్ధత లేకపోవడంవలన ప్రజాధనం నిష్ప్రయోజనమయ్యే అవకాశముందన్నారు. అసెంబ్లీ తీర్మానం కంటే కులగణనను చట్టం చేయడం మరింత మెరుగైన విధానం అని దాసు సురేశ్ తెలిపారు. 2016లో కర్ణాటకలో 160 కోట్లతో 45 దాసురేష్ ప్రశ్నించారు.ఈ హామీ ప్రకారం ఈ వార్షిక బడ్జెట్ లో చేర్చాల్సిన 20 వేల కోట్లకు గాను కేవలం 8000 కోట్లను మాత్రమే బీసీ సంక్షేమానికి వినియోగించడం ఏ మేరకు సబబు అని ప్రశ్నించారు. బీసీల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ కంటే మెరుగ్గా పనిచేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ బీసీలకు కేటాయించిన నాలుగు మంత్రి పదవులు అయినా ఎందుకు కేటాయించలేక పోతుందని ప్రశ్నించారు.

మంత్రి పదవులకు ప్రాతినిధ్యం లేని కులాలకు చెందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్, వీర్లపల్లి శంకర్, బీర్ల ఐలయ్య , మఖన్ సింగ్, ఆది శ్రీనివాస్ లేదా అపారమైన అనుభవం ఉన్న మహేష్ కుమార్ గౌడ్ లకు ఎందుకు అవకాశం కల్పించరని ప్రశ్నించారు. బీసీ ఉద్యమ నేత విజిఆర్ నారగోని అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పరస్పర ఆరోపణలే తప్ప అవినీతి అధికారులు, నాయకులపై చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు.. ప్రభుత్వం నియమించుకున్న సలహాదారులు ఉన్నత స్థాయి పదవులను కేవలం ఒకే సామాజిక వర్గానికి కట్టబెట్టడం , ప్రాతినిధ్యం ఇవ్వడం సమసమాజ నిర్మాణానికి విఘాతకమన్నారు..ఇతర వర్గాలకు సమర్థత లేదా అని ప్రశ్నించారు. సీఎంఓలో బీసీలకు సముచిత ప్రాధాన్యత ఎందుకు లేదన్నారు ..? మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ , గురుకుల పాఠశాలలకు సమీకృాఎత భవనాలను ఎప్పటి వరకు పూర్తి చేస్తారో కాలపరిమితిని తెలపాలన్నారు. అనుభవజ్ఞుడైన ఆకునూరి మురళి (ఐఏఎస్) లాంటి వారిని కాదని ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ డిజిపి మహేందర్ రెడ్డి కి టీఎస్పీఎస్సీ చైర్మన్ ను నియమించడం దేనికి నిదర్శనం అన్నారు. పాత నియామకాలే తప్ప కొత్త నోటిఫికేషన్లు ప్రభుత్వంలో కరువైనాయన్నారు. సోషల్ జస్టిస్ జాక్ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ చైర్మన్ ఆళ్ల రామకృాఎష్ణ, బిసి రాజ్యాధికార సమితి సెక్రటరీ సుధాకర్ , వై బాలకృాఎష్ణ , మహిళా అధ్యక్షురాలు బోనం ఊర్మిళ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న , ప్యారసాని దుర్గేష్, వైద్యనాథ్, సికిందరాబాద్ నియోజక వర్గ కన్వీనర్ బొమ్మ నరేందర్, వరంగల్ జిల్లా కన్వీనర్ పొదిల రాజు , పన్నీరు కృష్ణ కొండా యాదగిరి, దాసు బలరాం తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ వీరులకు సర్కారు వందనం

● గళమెత్తినమెత్తిన తెలంగాణ ఉద్యమకారులు ● హైదరాబాద్‌లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం
● ఉద్యమకారులను లక్ష్యపెట్టని కేసీఆర్- గజ్జల కాంతం ధ్వజం ● ఉద్యమకారులకు ఇంటి స్థలం, పెన్షన్-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఓయూ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : హైదరాబాదులోని సెంట్రల్ కోర్టు హోటల్ లో శనివారం జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి తెలంగాణ ఉద్యమకారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజాసంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తమ తమ అభిప్రాయాలను సహచరులతో పంచుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల పట్ల సానుకూలమైన విధానాలను అవలంబిస్తుండడంతో సర్కార్ నిర్ణయాలను వారు స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 నుండి 23 వరకు తెలంగాణ ఉద్యమకారులను అణిచివేశారన్నారు. నోరు మూసివేశారని ,ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు.గత 10 ఏళ్ళు రాష్ట్రంలో దుర్మార్గపు పాలన జరిగిందని,చావు నోట్ల తలా పెట్టాను అని ప్రజలను మోసం చేశాడన్నారు.ఉద్యమకారుల వల్లనే కేసీఆర్ నిరాహారదీక్ష దిగాడు. ఉద్యమంలో హరీష్ రావు రెచ్చగొట్టి యువత ఆత్మహత్యలకు ప్రేరేపించారు.ఉద్యమకారుల వల్లనే రాష్ట్ర ఏర్పడింది.తెలంగాణ ద్రోహులకు పదవులు కట్టబెట్టిన కేసీఆర్ ఎప్పుడో ఉద్యమద్రోహి అయ్యాడు అంటూ గజ్జలకాంతం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**ఓయూ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి**

మాట్లాడుతూ గత సర్కారు విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉద్యమకారులకు 250 గజాల భూమి , అమరవీరుల కుటుంబానికి 25 వేల పెన్షన్ ప్రకటనపై ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ నిర్ణయం తెలంగాణ ఉద్యమకారులకు దక్కిన తొలి గుర్తింపు అని కూడా స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ కల్పిస్తే , కేసీఆర్ తో. ఉద్యమకారులు ఒక్కరు కూడా ఉండరని,కేసీఆర్ ను మరోసారి అధికారంలోకి రాకుండా ఉద్యమకారులు కొట్లాడాలన్నారు. ఉద్యమకారుల పట్ల గౌరవం లేదు కేసీఆర్ కు.ఓడిపోయే టికెట్ తనకు ఇచ్చి , తన ప్రత్యర్థి గెలవడానికి కేటీఆర్ డబ్బులు ఇచ్చారు.తెలంగాణ ఉద్యమకారులను పక్కకు పెట్టి , ఉద్యమ ద్రోహులను చేరదీశారు అంటూ కేసీఆర్ విధానాలను తూర్పారబట్టారు. సమీప భవిష్యత్తులో అధికారం దరిదాపుల్లోకి కేసీఆర్ మరియు అతని కోటరి మరియు కుటుంబం రాకుండా ఉద్యమకారులు ఏకతాటిపై నిలవాలని పిడమర్తి రవి పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల పట్ల సానుకూలమైన విధానాలను



అవలంబించడాన్ని ఆయన స్వాగతించారు. ఇది ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి, త్యాగాలకు బలై రాష్ట్రాన్ని సాధించుకున్న కుటుంబాలకు ,ఉద్యమకారులకు ఎంతో ఊరట నిచ్చే అంశమని పిడమర్తి రవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రివర్గ సహచరులు అందరికీ కూడా ఉద్యమకారుల తరవున కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కత్తి వెంకటస్వామి, ఒరుగంటి వెంకటేష్ గౌడ్,భైరి నరేష్,బీసీ సత్తన్న, ఓయూ , కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు, మరియు 33 జిల్లా ల ఉద్యమకారులు పాల్గొన్నారు.



## శృంగవరపుకోటలో యువనేతకు వినతుల వెల్లువ

ఎస్.కోట, సూర్య బ్యూరో ప్రతినిధి : శృంగవరపుకోట నియోజకవర్గంలో వివిధ వర్గాల ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. శంఖారావం సభకు ముందు వారు వినతిపత్రాలు సమర్పించారు. కల్లుగీత కార్మికులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, టీడీపీ-జనసేన అధికారంలోకి వస్తే ఆదరణ పథకం కింద సైకిల్ తో పాటు రూ.10వేలు ఆర్థిక సాయం అందించాలని ఏపీ కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధులు కోరారు. బ్యాంకు లింకేజీ లేకుండా 90శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని, తెలంగాణలో మాదిరిగా నీరాకేఫ్ లు ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. కమ్యూనిటీ భవనాల నిర్మాణంతో పాటు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే కల్లుగీత కార్మికులకు వైన్ షాపుల్లో 25 శాతం వాటా కల్పిస్తామనే హామీ పట్ల యువనేతకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలురు, బాలికల వసతి గృహాలు అధ్వానంగా ఉన్నాయని, నూతన వసతి గృహాలు నిర్మించాలని నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ నేతలు కోరారు. కొత్తవలసలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జామిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు బడిబస్సు సౌకర్యం కల్పించాలన్నారు.

మహిళా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో గ్రామ రెవెన్యూ సహాయకులు అనేక కష్టాలు పడుతున్నారని, జీతాలు పెంచకపోగా డీఏలు కూడా ఇవ్వడం లేదని వీఆర్ఏ ప్రతినిధుల సంఘం లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏలకు ప్రమోషన్లు రాక ఇబ్బంది పడుతున్నారని తమరు అధికారంలోకి వస్తే ప్రమోషన్ కోటాను 70శాతానికి పెంచాలని విజ్ఞప్తి చేశారు. జీవో 104 ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో మాదిరిగా వీఆర్ఏలకు విద్యార్హతల ఆధారంగా పే స్కేల్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# లోకేష్ మాట.. బ్రాహ్మణి బాట

- చేనేత రంగాన్ని దత్తత తీసుకుంటానన్న నారా లోకేష్
- వీవర్ కమ్యూనిటీకి చేయూతనందించే బృహత్తర ప్రణాళిక రూపకల్పన
- మంగళగిరిలో టాటా తనేరా సహకారంతో పైలట్ ప్రాజెక్టు వీవర్శాల ఆరంభించిన బ్రాహ్మణి
- చేనేత వస్త్రాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్న నారా కుటుంబం
- మంగళగిరి చేనేత చీరలు ధరించి నియోజకవర్గంలో పర్యటించిన భువనేశ్వరి, బ్రాహ్మణి
- చేనేతల మహర్దశకు బృహత్తర కార్యక్రమం చేపట్టిన నారా లోకేష్‌కు అండగా భార్య



మంగళగిరి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : నారా లోకేష్లో సగమే కాదుఆయన ఆశయసాధనలోనూ సగమయ్యారు భార్య నారా బ్రాహ్మిణి. చేనేతకి చేయూత అందించాలనే నారా లోకేష్ ప్రణాళికలకు కార్యరూపం ఇవ్వడంతో తొలి అడుగు వేశారు బ్రాహ్మిణి. చేనేతని దత్తత తీసుకుంటానన్న భర్త మాటని తన బాటగా చేసుకుని టాటా వారి సహకారంతో వీవర్శాల ప్రారంభించారు. తన మంగళగిరి నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలనేది టిడిపి యువనేత నారా లోకేష్ లక్ష్యం. దీని కోసం ఎన్నో ప్రణాళికలు రూపొందించారు. చేనేతల సమస్యలపై అధ్యయనం చేయించారు. యువగళం పాదయాత్రలో చేనేతల కష్టాలు, కన్నీళ్లు చూసి మరింతగా చలించిపోయారు. చేనేత రంగాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించి కొన్ని హామీలు ఇచ్చారు. మగ్గం ఉంటే 200, మరమగ్గాలుంటే 500 యూనిట్ల ఉచిత విద్యుత్, ముడిసరుకు కొనుగోలుకు రాయితీలతోపాటు రుణాలు మంజూరు, చేనేత వస్త్రాలపై జిఎస్టీ రద్దు, చేనేతలు ఎక్కువున్న ప్రాంతాల్లో కామన్ వర్కింగ్ షెడ్ల నిర్మాణం, ఆత్మహత్య చేసుకున్న చేనేతల కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం. ఈ హామీల అమలులో భాగంగా చేనేతలకు చేయూతనందించే పైలట్ ప్రాజెక్టు తన మంగళగిరి నియోజకవర్గంలో చేపట్టారు. మంగళగిరిలో ఇప్పటికే రాట్నాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా చేనేత పరిరక్షణే ధ్యేయంగా సత్సంకల్పంతో లోకేష్ ఆరంభించిన బృహత్తర కార్యక్రమానికి తొలి ఆశీస్సులు అమ్మ భువనేశ్వరి నుంచి లభించాయి. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించిన నారా భువనేశ్వరి మంగళగిరి చేనేత చీర కట్టుకుని వచ్చి తాము చేనేతలకు, చేనేత వస్త్రాలకు ఇచ్చే ప్రాధాన్యతని చాటిచెప్పారు. చేనేతకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషిచేస్తున్న తన భర్త నారా లోకేష్ కల సాకారానికి భార్య బ్రాహ్మిణి తోడయ్యారు. టాటా తనేరా, ఎన్ఆర్ఐలు, చేనేతల సహకారంతో వీవర్ శాలను ప్రారంభించారు. తనేరా సీఈవో అంబుజ నారాయణ, హెరిటేజ్ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదాలో నారా బ్రాహ్మిణి వీవర్శాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మిణి మంగళగిరి చేనేతలు నేసిన చీర కట్టుకుని, మంగళగిరి చేనేత చీరలకు విస్తృత ప్రచారం కల్పించారు. వీవర్శాలలో ఏర్పాటు చేసిన ఆధునాతన చేనేత మగ్గాలను, ఆత్మకూరులోని చేనేత డైయింగ్ షెడ్ని పరిశీలించిన నారా బ్రాహ్మణి కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రంగులు అద్దే ప్రక్రియలో కెమికల్స్ వలన అనేక ఆరోగ్య సమస్యలు



ఎదుర్కొంటున్నామని, కష్టానికి సరిపడా ఆదాయం లేదని చేనేత కార్మికులు వాపోయారు. పని పరిస్థితులు మెరుగుదల, వస్త్రాలకు ఆధునిక హంగులు అద్దడంలో శిక్షణ,యంత్రాల వినియోగం, ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించారు. నేసిన చీరలకు మార్కెటింగ్, దళారీలు లేకుండా చేయగలిగితే చేనేతలకు ఆదాయం అదనంగా వస్తుందని అభిప్రాయపడ్డారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు నారా లోకేష్ ఆరంభించిన స్త్రీశక్తి శిక్షణా కేంద్రాన్ని నారా బ్రాహ్మిణి సందర్శించారు. ఇప్పటికే 47 బ్యాచ్లలో వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉచితంగా కుట్టు మిషన్లు అందించామని నిర్వాహకులు వివరించారు. అద్భుతమైన కార్యక్రమం అని, స్త్రీశక్తిని చూస్తే ముచ్చటేస్తుందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## ఎస్ కోట ఎమ్మెల్యే 25 ఎకరాల భూమి కబ్జా

- న్యాయం చేయాలని వేడుకుంటే జగన్ స్టిక్కర్ అతికించి పంపేశారు
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎదుట బాధితుల గగ్గోలు



ఎస్.కోట నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : శంఖారావం సభకి వచ్చిన నారా లోకేష్కి వినతిపత్రం అందిస్తున్న ఈ వ్యక్తిపేరు శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన సుంకర పైడన్న. ఆయన జేబులో సెల్ ఫోన్కి జగనే మా నమ్మకం స్టిక్కర్ అతికించి ఉంది చూడండి.. కానీ పైడన్నకి జగన్ గ్యాంగ్ నమ్మకద్రోహం చేసింది. కోట్ల విలువైన 25 ఎకరాల భూమిని కబ్జా చేసి, సెల్ ఫోన్ కి జగనే మా నమ్మకం అంటూ స్టిక్కరేసి పంపేసింది ఎస్ కోట వైసిపి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గ్యాంగ్. చివరికి బాధితుడైన సుంకర పైడన్నయువనేత నారా లోకేష్ వద్దకు వచ్చి తమగోడు విన్పించుకున్నారు. ఎస్.కోట నియోజకవర్గం కొత్తవలస నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సహకారంతో ఆయన బంధువులు యథేచ్ఛగా భూ ఆక్రమణలకు పాల్పడుతున్నారని బాధితుడు పైడన్న వాపోయారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కొత్తవలస పంచాయతీ పరిధిలోని అర్ధన్నపాలెంలో సర్వే నంబర్లు 134, 135-2, 137-2, 138-2లో దంతులూరి సూర్యనారాయణ గజపతి రాజుకు చెందిన 25 ఎకరాల 91 సెంట్ల భూమిని బోదుల స్వామి నాయుడుకు కౌలుకు ఇచ్చారు. అయితే సూర్య నారాయణ చనిపోయిన తర్వాత ఆయన వారసులు ముద్దరాజు వెంకటరాజు, తార్క్ష్య రవిరాజు, సుంకర పైడన్నలకు భూమిని విక్రయించారు. ఈ అమ్మకం వ్యవహారం ఉండగానే, కౌలుదారు బోదుల స్వామి నాయుడు ఆ భూమిని తమ పేరు మీద అక్రమంగా రిజిష్టర్ చేయించుకుని తన కుమారులైన అప్పలనాయుడు, విశ్వనాథం, వెంకటరావు, సత్యనారాయణ, సోమినాయుడులకు బదిలీ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస్కి తోటి అల్లుడైన బోడల విశ్వనాథం, ఐదుగురు అన్నదమ్ములు ఎమ్మెల్యే సహకారంతో అసలు పట్టా భూమి 25 ఎకరాల 91 సెంట్లు మాత్రమేకాగా, 50 ఎకరాల 67 సెంట్లకు నకిలీ పత్రాలు సృష్టించారు. ఆ భూమిని తమ పేరిట రెండుసార్లు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇందుకు గాను ఎమ్మెల్యేకు 25 సెంట్ల భూమిని బహుమతిగా అందజేశారు. పత్రాలన్నీ తమ ఆస్తిగా ఉన్నా, భూమి తమదేనని ఎమ్మెల్యే మనుషులు బుకాయిస్తున్నారని భూమి వాస్తవదారు దంతులూరి సూర్య నారాయణ కుమారులు, కొనుగోలుదారుడు సుంకర పైడన్న యువనేత లోకేష్ కు తెలిపారు. లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో వైసిపి నేతలు భూకబ్జా దారులుగా మారిపోయారు, టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక వైసిపి నేతల భూఆక్రమణలపై సిట్ వేసి, ఆక్రమించిన భూములను సొంత దారులకు అప్పగిస్తామని తెలిపారు. ఆక్రమిత భూముల్లో ప్రభుత్వ భూములు ఉంటే ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగిస్తామని చెప్పారు.

## వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలు

- మొన్నటి వరకు 3.. ఇప్పుడు నాలుగో రాజధాని అంటున్నారు
- అవినీతి, నల్లధనం, అక్రమాలతో జగన్ రాజకీయాలు



బాపట్ల నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : అవినీతి, నల్లధనం, అక్రమాలతో జగన్ రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లులో నిర్వహించిన రా.. కదలిరా బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజకీయాలను కలుషితం చేసిన వ్యక్తి జగన్ అని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వానికి కౌంట్డౌన్ మొదలైందని.. మరో 52 రోజుల తర్వాత తెదేపా-జనసేన ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్కు అభ్యర్థులు దొరక్క సందిగ్ధంలో పడ్డారని, వై నాట్ పులివెందుల అనేదే తమ నినాదమన్నారు. చిల్లర రాజకీయాలు వద్దు. గౌరవంగా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని సూచించారు.

అడ్డం వస్తే తొక్కుకుని పోతాం : పోయే ప్రభుత్వాన్ని మోస్తే పోలీసులే మునిగిపోతారు. టీడీపీ సభను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. నోటీసులో ఏం ఉందో చూడకుండా సభ ఆపాలని ఎస్పీ అంటారా? మనం చట్ట ప్రకారం వెళ్తున్నాం.. అడ్డం వస్తే తొక్కుకుని పోతాం. జగన్ను ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎన్నికలకు ముందే మన గెలుపు ఖాయమైంది. పర్చూరు నియోజకవర్గంలో గ్రానైట్ వ్యాపారులపై వైసీపీ నేతలు కేసులు పెట్టించి వేధించారు. మైనింగ్ అధికారులు వైసీపీ మూకలతో వెళ్లి వ్యాపారులను బెదిరించారు. అధికారం ఉందని ఆంబోతుల మాదిరిగా ఊరు మీద పడ్డారు. గొట్టిపాటి రవికుమార్కు రూ.3 వేల కోట్ల జరిమానా విధించారు. చివరకు నేను, పవన్ కల్యాణ్ కూడా వైకాపా బాధితులమే. మాట్లాడితే జగన్ బటన్ నొక్కానని చెబుతున్నారు. అందుకే ఆర్టీసీ, విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. చెత్త, నీరు, ఆస్తిపై పన్నులు పెంచారు. మద్యపాన నిషేధం, జాబ్ క్యాలెండర్పై జగన్ ఎందుకు బటన్ నొక్కలేదు. జగన్ పెట్టే ప్రతి స్కీమ్ వెనుక స్కామ్ ఉంటుంది. ఇలాంటి దోపిడీ ఎప్పుడూ చూడలేదు. నాలుగో రాజధాని హైదరాబాద్ అంటున్నారు. అమరావతి రాజధాని అని అసెంబ్లీలో చెప్పారు. మాట మార్చి 3 రాజధానులు అన్నారు. ఇప్పుడు నాలుగో



రాజధాని హైదరాబాద్ అంటున్నారు. అమరావతి నిర్మాణం ఆపి రాష్ట్రంలో ఉపాధి లేకుండా చేశారు. అమరావతి పూర్తయితే రాష్ట్రం పరిస్థితి మరోలా ఉండేది. ఆనాడు బీజేపీతో విభేదించింది ప్రజల కోసం, రాష్ట్రం కోసమే. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ ఎందుకు మౌనంగా ఉన్నారు. కేంద్రం సాయం చేస్తామన్నా తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారని చంద్రబాబు చెప్పారు.

## డయేరియా ప్రబలుతుంటే... ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం కమ్మేసింది

- ముగ్గురు మృతి చెందినా తాగునీటి సరఫరా లోపాలను సరిదిద్దేవారే లేరు
- రూ.1400 కోట్ల వార్షిక బడ్జెట్ ఉన్న గుంటూరు కార్పొరేషన్‌లో రక్షిత నీటి సరఫరా కూడా చేయలేకపోతున్నారు
- రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం స్పందించాలి
- బాధ్యత తీసుకొని సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి
- ఇంటింటి సర్వే నిర్వహించి, అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి
- గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో అతిసార వ్యాధి బాధితులను పరామర్శించిన నాదెండ్ల మనోహర్

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : గత వారం రోజులుగా గుంటూరు నగరంలో ప్రజలు అతిసార వ్యాధి బారినపడి సుమారు 200 మందికిపైగా ఆస్పత్రి పాలైతే వైసీపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమీ లేవు. ఈ ఒక్క రోజే 15 మంది వరకు బాధితులు వచ్చినట్లు వైద్యులు, సిబ్బంది చెబుతున్నా ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు సరైన స్పందన లేదు. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు రాజకీయాలకు అతీతంగా పాలక వర్గం వేగంగా స్పందించాలి. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం దీనిపై పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గుంటూరు నగరంలో గత కొద్దిరోజులుగా కలుషిత నీరు తాగడం వల్ల వివిధ ప్రాంతాల్లోని ప్రజలు అతిసార వ్యాధి బారిన పడి వాంతులు, విరేచనాలతో వరుసగా గుంటూరు సర్వజన ఆస్పత్రిలో చేరుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న మనోహర్ సమస్య తీవ్రం కావడటంతోపాటు, మరణాలు నమోదు అవుతుండటంతో శనివారం గుంటూరు సర్వజన ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బాధితులతో, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. అందుతున్న వైద్యం గురించి ఆస్పత్రి వైద్యులు, సిబ్బందితో మాట్లాడి బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఆరోగ్యం గురించి వాకబు చేశారు. జాగ్రత్తగా ఉండాలని తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వద్ద విలేకరులతో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రూ. 1400 కోట్ల బడ్జెట్ ఉన్న గుంటూరు నగరపాలక సంస్థ నీటి సరఫరా విషయలో ఎక్కడ లోపాలున్నాయో ఇప్పటి వరకు గుర్తించలేదు. బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. ప్రభుత్వం నుంచి తూతూమంత్రపు స్పందన తప్ప, సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం జరగకపోవడం విచారకరం. వెంటనే ప్రభుత్వం స్పందించి గుంటూరు నగరంలో ఇంటింటి సర్వే చేపట్టాల్సిన అవసరం ఉంది. మిగిలిన వారికి తగిన వైద్యం అందించాలి. ఆస్పత్రికి రాకుండా ఇళ్ల వద్దనే చికిత్స తీసుకుంటున్న వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను వెంటనే ఏర్పాటు చేయాలి. అసలు తాగునీటి సరఫరా విషయంలో ఏం జరిగిందో విచారణ చేపట్టాలి. కలుషిత నీటి వల్ల అతిసారం బారిన పడి ముగ్గురు మృతి చెందడం చిన్న విషయం కాదు. గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలి. మురికివాడల్లోనే ఎక్కువగా బాధితులు కనిపిస్తున్నారు. ఆ వాడలకు వెళ్లే తాగునీటి సరఫరాను పరీక్షలకు పంపాలి. ఏమైనా లోపాలుంటే వెంటనే సరిచేయాలన్నారు.

ఘటనపై విచారణ చేయించాలి : నగరపాలక సంస్థ అధికారులు యంత్రాంగాన్ని వేగంగా పని చేయించేలా చూసి, తాగునీటి సరఫరాలోని



లోపాలను వెంటనే అరికట్టాలి. గుంటూరు లాంటి పెద్ద నగరంలో సుమారు 15 లక్షల మందికి పైగా ఉండే నగరంలో జరుగుతున్న మంచి నీటి సరఫరాలో ఎన్నో లోపాలున్నట్లు ప్రాథమికంగా తేలింది. నీటిని కనీసం ఫిల్టరైజేషన్ చేయకుండానే, శుద్ధి చేసే బెడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందనే సమాచారం వచ్చింది. దీనిపై వెంటనే దృష్టి సారించాలి. నీటిని శుద్ధి చేసే వ్యవస్థపై దృష్టి సారిస్తే లోపం ఏమిటనేది పూర్తిగా తెలుస్తుంది. బాధితులకు జనసేన పార్టీ తరఫున అండగా నిలుస్తాం. బాధితులకు తగిన ఆహార పదార్థాలు, మందులు, హెల్త్ డ్రింక్స్ ను పార్టీ తరఫున సరఫరా చేసే బాధ్యతను తీసుకుంటాం. అలాగే ప్రభుత్వం తరఫున కూడా బాధితులకు తగిన ఆర్థిక సాయం అందించాలి. అలాగే వారి ఆరోగ్యం మెరుగుదల కోసం వెంటనే తగిన చర్యలు చేపట్టాలి. విషయాన్ని చిన్నదిగా చూపాలనే దృష్టిని పక్కన పెట్టి, సమస్యను యుద్ధ ప్రాతిపాదికన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ డిమాండు చేస్తోంది.

## గిరిజన తాండాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం!

- అత్యవసర సేవలకోసం ఫీడర్ అంబులెన్స్‌లు ఏర్పాటు చేస్తాం
- గిరిజన గ్రామాల ప్రజలకు యువనేత లోకేష్ భరోసా



ఎస్.కోట, సూర్య బ్యూరో ప్రతినిధి : తమ గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ లేకపోవడంతో అనారోగ్య సంభవించినపుడు ప్రజల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయని ఎస్.కోట నియోజకవర్గం మూలబొడ్డవరం, చిట్టంపాడు గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం ఎస్.కోట శంఖారావం సభకు ముందు యువనేతను ఆ గ్రామాల ప్రజలు కలుసుకొని తమ సమస్యలను విన్నవించారు. మా గ్రామాలకు రోడ్డు కనెక్టివిటీ లేదు. కొండపైకి వాహనాలు వెళ్లలేవు. రోడ్డు మంజూరు చేస్తామని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పలుమార్లు ప్రకటించినా ఎటువంటి చొరవ చూపలేదన్నారు. ఇటీవల సంభవించిన ఘటనను వారు వివరిస్తూ ఇటీవల మా గ్రామానికి చెందిన 23 ఏళ్ల గంగమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. ఆమె 6 సంవత్సరాల వయస్సు గల కొడుకు అనారోగ్యం పాలయ్యాడు. స్థానిక వైద్యులు విశాఖ కెజిహెచ్ కి రిఫర్ చేశారు. అతికష్టమ్మీద బాలుడ్ని కెజిహెచ్ కి తీసుకెళ్లగా, ఆసుపత్రిలో అనారోగ్యంతో మరణించాడు. గంగమ్మ కూడా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాలను తీసుకెళ్లేందుకు అంబులెన్స్ పంపకపోవడంతో గంగమ్మ భర్త ఆటోను అద్దెకు తీసుకున్నాడు. ఆటో డ్రైవర్ ఎస్.కోట వరకు వచ్చి అక్కడి మృతదేహాలను దించి వెళ్లిపోయాడు. తర్వాత ఆమె భర్త స్నేహితుడి సహాయంతో మృతదేహాన్ని బైక్పై మోళబొద్దారం రైల్వేస్టేషన్ వరకు 7 కిలోమీటర్లు మోసుకెళ్లారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం లేదు. అవకాశం లేకపోవడంతో గ్రామస్థుల సహకారంతో మృతదేహాలను డోలీపై గ్రామానికి తీసుకెళ్లాల్సి వచ్చిందని వాపోయారు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని మూలబొడ్డవరం, చిట్టంపాడు గ్రామస్తులు యువనేతను కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ రాష్ట్రంలో పేదలపై కనీసం మానవత్వంలేని ప్రభుత్వం అధికారంలోకి ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలో వచ్చాక ప్రతి గిరిజన తండాకు రోడ్డునిర్మించేందుకు చర్యలు తీసుకుంటాం, అప్పటివరకు ఫీడర్ అంబులెన్స్ లను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

## జగన్ సభలకు వారం ముందు నుంచే ఆంక్షలు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో రూల్ ఆఫ్ లా లేదని, వైసీపీ సభలకు నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలు అనుమతులు ఇస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టీడీపీ సభలకు నిబంధనలకు అనుగుణంగా అనుమతులు నిరాకరిస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు, ఉద్యోగసంఘాలు, ప్రజాసంఘాల కార్యక్రమాలకు అడ్డంకులు, నిర్బంధాలు, హౌస్ అరెస్టులు చేస్తున్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. జగన్ సభలకు వారం ముందు నుంచే ఆంక్షలు పెట్టి ప్రజలను ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. రాప్తాడులో జగన్ సభకు హైవే పక్కన నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు జారీ చేశారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వారం ముందు నుంచే హైవే రాకపోకలపై అధికారులు ఆంక్షలు విధిస్తున్నారన్నారు. రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్ లకు తీసుకెళ్లలేని పరిస్థితిని జగన్ కల్పించారన్నారు. వైసీపీ ఆగడాలు ఇంకెంత కాలమో సాగవని, వాళ్లకు కౌంట్ డౌన్ మొదలైందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

### వైభవంగా శ్రీ గోవిందరాజస్వామివారి
## తెప్పోత్సవాలు ప్రారంభం



తిరుపతి, సూర్య బ్యూరో ప్రతినిధి : తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి తెప్పోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏడు రోజుల పాటు జరగనున్న ఈ తెప్పోత్సవాల్లో సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు శ్రీ కోదండ రామస్వామివారు తెప్పపై విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను అనుగ్రహించారు. మొదటిరోజు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండ రామ స్వామివారు తెప్పపై పుష్కరిణిలో విహరించారు. మొత్తం ఐదు చుట్లు తిరిగి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అదేవిధంగా ఆదివారం పార్థసారథిస్వామివారు తెప్పలపై ఐదు చుట్లు తిరిగి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో భజనలు, హరికథ, సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మునికృష్ణ రెడ్డి, సూపరింటెండెంట్ నారాయణ,టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### కోటి పార్థివలింగ మహారుద్రాభిషేకానికి చంద్రబాబుకు ఆహ్వానం



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : కోటి మట్టి శివలింగాలతో జరిగే కోటి పార్థివలింగ మహారుద్రాభిషేకం కార్యక్రమానికి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని పార్టీ సీనియర్ నేత జ్యోతుల నెహ్రూ ఆహ్వానించారు. ఇర్రిపాకలో ఫిబ్రవరి 26 తేదీ నుంచి మార్చి 7 వతేదీ వరకు 11 రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. దీని కోసం మట్టితో కోటి శివలింగాలను సిద్ధం చేస్తున్నారు. ఉండవల్లి నివాసంలో చంద్రబాబు నాయుడుని కలిసిన జ్యోతుల నెహ్రూ కార్యక్రమాన్ని వివరించి ఆహ్వానం అందించారు.





# ఎన్నికల బాండ్ల స్కీమ్

# రాజ్యాంగ విరుద్ధం


## సంచలన తీర్పు వెలువరించిన సుప్రీం ధర్మాసనం

## అన్నీ పార్టీలు తీర్పును స్వాగతిస్తున్న వైనం

**మరి కొద్ది నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రాబోతున్నాయి. సరిగ్గా ఇటువంటి సమయంలో అధికార బీజేపీ తో పాటు దేశంలోని అన్ని రాజకీయపార్టీలకు షాక్ ఇచ్చింది సుప్రీం కోర్టు . రాజకీయ పార్టీలకు విరాళాలపై కీలకమైన తీర్పు ఇచ్చింది. మోడీ ప్రభుత్వం 2017లో తెచ్చిన ఎలక్టోరల్ బాండ్స్ చెల్లవని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ ఎన్నికల బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధామని చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఏకగ్రీవ తీర్పును వెలువరించింది. వెంటనే ఈ బాండ్స్ ఇష్యు ఆపేయాలని బ్యాంకులకు ఆదేశాలిచ్చింది. అసలు ఈ ఎలక్టోరల్ బాండ్స్ అంటే ఏమిటి? వీటిని ఎప్పుడు మనుగడలోకి తెచ్చారు? ఈ బాండ్స్ ఎవరు తీసుకోవచ్చు? ఎలక్టోరల్ బాండ్స్ ఎందుకు సుప్రీం కోర్టు నిలిపివేసింది? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానాలు వివరంగా తెలుసుకుందాం.**

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు

ఎలక్ట్రోల్ బాండ్స్ పై సుప్రీం ఇచ్చిన తీర్పు ముందే చెప్పినట్టు అధికార బీజేపీతో పాటు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు షాక్ ఇచ్చినట్టే. అన్నిటికన్నా బీజేపీకి ఇది పెద్ద దెబ్బగానే చూడొచ్చు. సరిగ్గా ఎన్నికల సమయంలో ఇలా నిధులకు బ్రేక్ పడటం రాజకీయ పార్టీలకు ఇబ్బందులను తీసుకువస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాదు.. ఇప్పుడు నిధులను సమకూర్చుకోవడం చాలా కష్టంగా మారే పరిస్థితి ఉంది. ఇక్కడ ఇంకో ట్విస్ట్ ఏమిటంటే.. సుప్రీం కోర్టు 2018 నుంచి విరాళాలు ఇచ్చిన వారి పూర్తి వివరాలు ఈసీకి ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే విరాళాల వివరాలన్నింటినీ వెబ్సైట్ లో పెట్టాలని స్పష్టం చేసింది. ఇప్పుడు ఇలా చేయడం ద్వారా ఇన్నేళ్ళుగా విరాళాలు ఇచ్చినవారి వివరాలన్నీ బయటకు వస్తాయి. ఇది బీజేపీ ప్రభుత్వానికి పెద్ద చిక్కులు తెచ్చే అవకాశాలు లేకపోలేదు. పెద్ద మొత్తంలో విరాళాలు ఇచ్చిన వారి పేర్లు బహిర్గతం కావడం ద్వారా మొత్తం వ్యవస్థలో పెద్ద కుదుపు వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధం అనీ. దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఎలక్టోరల్ బాండ్లను రద్దు చేయాలని విస్పష్టంగా పేర్కొంది. ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధం అనీ.. ఈ బాండ్ల జారీ అర్టికల్ ( 19(1)(ఏ) ఉల్లంఘన తో పాటు సమా చార హక్కు చట్ట పరిధిలో తగిన సమాచారం తెలుసుకునే హక్కును కాలరాస్తోందని ధర్మాసనం పేర్కొంది. అలాగే ఈ ఎలక్టోరల్ బాండ్లు ప్రాథమిక హక్కులను హరిస్తుందని చెప్పింది. ఈ విధానంలో రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడం క్విడ్ప్రోకు దారి తీస్తుందని కోర్టు అభిప్రాయపడింది. విరాళాల దాతలను గోప్యంగా ఉంచడం చట్ట విరుద్ధమని పేర్కొన్న ధర్మాసనం బ్లాక్ మనీని అరికట్టేందుకు ఇది మార్గం కాదని చెప్పింది. నల్లధనం నియంత్రణకు ప్రత్యామ్నాయ మార్గాలు చాలా ఉన్నాయని చెప్పింది సుప్రీం కోర్టు.



### ఎలక్టోరల్ బాండ్స్ అంటే ఏమిటి..?

ఇంతకీ, ఎన్నికల బాండ్లు అంటే ఏమిటి అని చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కానీ, ఎలక్టోరల్ బాండ్ అంటే కరెన్సీ నోటులా రాయబడిన ఒక బాండ్ మాత్రమే.. భారత్ కు చెందిన వ్యక్తులు, సంస్థలు, సంస్థల తరపున రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వడానికి ఈ బాండ్లను ఉపయోగించవచ్చు అన్నమాట. దీనిని కేంద్ర ఆర్థిక మంత్రి 2017-18 బడ్జెట్ లో మొదటి సారి ప్రవేశ పెట్టారు. ఈ ఎలక్టోరల్ బాండ్స్ రాజకీయ పార్టీలకు ఇవ్వడానికి ఒక ఆర్థిక పరికరంగా పని చేస్తుంది. అయితే, ఈ బాండ్ల అమ్మకాలు 2018 మార్చి 1 నుంచి 10వ తేదీ వరకు జరిగాయి. ఇక, ఈ ఎలక్టోరల్ బాండ్లపై బ్యాంకు ఎలాంటి వడ్డీని చెల్లించదు.. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఎలక్టోరల్ బాండ్లను జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ మొదటి 10 రోజులలో కొనుగోలు చేసే ఛాన్స్ ఉంటుంది.కాగా, ఎలక్టోరల్ బాండ్లను 1000 రూపాయల నుంచి 10,000 రూపాయలు, లక్ష రూపాయలు, కోటి రూపాయల వరకు గుణిజాలలో కొనుగోలు చేయవచ్చు. ఈ బాండ్లు దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలలో మాత్రమే అందు బాటులో ఉంటాయి. ఇక, ఎలక్టోరల్ బాండ్లను కేవైసీ ధృవీకరించిన ఖాతాదారులు మాత్రమే కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఈ బాండ్స్ కొనుగోలు చేసిన తేదీ నుంచి 15 రోజులలోపు కంట్రిబ్యూటర్లు ఈ బాండ్లను తమకు నచ్చిన పార్టీకి అందించాల్సి ఉంటుంది. కాగా, రాజకీయ పార్టీలు ఈ బాండ్ను బ్యాంకులో ధృవీకరించబడిన ఖాతా ద్వారా మాత్రమే నగదు చేస్తుంది. అయితే, బాండ్స్ పై దాత పేరు ఉ ండదు దాని వివరాలు బ్యాంకు దగ్గర గోప్యంగా ఉంటాయి.

### అర్హతలు ఏమిటి?

ఈ ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్ ద్వారా విరాళాలను స్వీకరించడానికి అర్హతలు ఏమిటనే విషయాన్నీ పరిశీలిద్దాం. ప్రజాప్రాతినిధ్యం చట్టం, 1951 (43) సెక్షన్ 29ఏ కింద రాజకీయ పార్టీ రిజిస్టర్ అయి ఉండాలి. లోక్సభ లేదా అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీ బ కనీసం ఒక్క శాతం ఓటు షేరు సాధించాలి. ఎన్నికల సంఘం ధృవీకరించిన ఎకౌంట్ రాజకీయ పార్టీ కలిగి ఉండాలి. ఇలా అన్ని అర్హతలు ఉన్న పార్టీలు ఎలక్టోరల్ బాండ్స్ తీసుకోవడానికి వీలవుతుంది.

### మూడు రకాలుగా వచ్చే విరాళాలు

రాజకీయ పార్టీలకు మూడు రకాలుగా నిధులు సమకూరుతుంటాయి. వ్యక్తులు ఇచ్చే విరాళాలు. ఇలా వ్యక్తులు ఇచ్చే విరాళాలను రూ.20 వేలకుపైగా ఉంటే పార్టీలు వెల్లడించాల్సి ఉంటుంది. రెండోది ప్రువెడెన్షియల్ ట్రస్ట్ బాండ్లు. ఇది మధ్యస్తంగా చెబుతారు. ఒక వ్యక్తి లేదా సంస్థ ప్రుడెన్షియల్ ట్రస్ట్కు విరాళం ఇవ్వవచ్చు. ఇలాంటివన్నీ సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీలకు ఎక్కువగా వెళుతుంటాయి. మూడోది ఎలక్టోరల్ బాండ్లు. సంస్థ లేదా వ్యక్తి స్టేట్ బ్యాంక్లో ప్రాథమిక వివరాలు చెప్పి ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసి పార్టీలకు ఇస్తారు. ఈ విరాళం ఎవరిచ్చారన్నది పార్టీలు ప్రకటించాల్సిన అవసరం లేదు. అంటే బ్లాక్ మనీ మొత్తం రాజకీయ పార్టీలకు ఈ రూపంలో వెళ్లేందుకు అవకాశం ఉంది. దీన్నే ప్రస్తుతం సుప్రీంకోర్టు తప్పుబట్టింది.

### ఎలక్టోరల్ బాండ్లకు ఎంతో ప్రాచుర్యం..

ఎలక్టోరల్ బాండ్లు ప్రవేశపెట్టిన మూడేళ్లలోనే అత్యంత ప్రజాదరణ పొందాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో రాజకీయ పార్టీల ఆదాయం సగానికి పైగా పెరిగింది. 2017-19, 2018-19 ఆర్థిక సంవత్సరాల్లో ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు 2760.20 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది. ఇక బీజేపీకి ఈ బాండ్స్ ద్వారా అత్యధిక విరాళాలు వచ్చాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా.. బీజేపీకి అందిన విరాళాలు రూ.1917 కోట్లు. అదేవిధంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.2120 కోట్ల విరాళాలు వచ్చాయి.

### ఎందుకు వ్యతిరేకిస్తున్నారు..?

ఎలక్టోరల్ బాండ్లు విరాళంగా ఇచ్చే దాతల పేరు రహస్యంగా ఉంచడం అదేవిధంగా ఎన్నికల సంఘానికి విరాళాల వివరాలను చెప్పనవసరం లేకపోవడం విషయంలో విపక్షాలు అదేవిధంగా రాజకీయ పరిశీలకులు అభ్యంతరం చెప్పారు. అంతేకాకుండా ఈ విరాళాల లెక్కలు ఆదాయపు పన్ను లెక్కల్లోకి రావు. అలాగే పన్ను చెల్లింపుదారుల ద్వారా ఎస్బీఐకి కేంద్రం కమిషన్లు చెల్లించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

### ఎన్నికల కమిషన్ ఏమంటుంది?

ఎలక్టోరల్ బాండ్సను ఈసీ కూడా వ్యతిరేకిస్తోంది. ఎన్నికల సంఘం చట్టంలోని సవరణను పునఃపరిశీలించాలని 2017 మేలో కేంద్రానికి లేఖ కూడా రాసింది. విరాళాలు గోప్యంగా ఉంచడం ప్రజాప్రాతినిధ్యం చట్టం సెక్షన్ 28%దీ% నిబంధనల ఉల్లంఘన అని స్పష్టం ఈసీ స్పష్టం చేస్తోంది.

### తీర్పు అధ్యయనం చేస్తున్నాం





తీర్పును తాము అధ్యయనం చేస్తున్నామని కేంద్ర సర్కారు వర్గాలు తెలిపాయి. ఈవిషయంలో తమ ఎదుట ఉన్న ఆప్షన్లను ప్రస్తుతం కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందని పేర్కొన్నాయి. రాజకీయ పార్టీలకు అందే విరాళాల లెక్కలను ప్రభుత్వం పరిధిలోకి తేవడంతో పాటు నల్లధనాన్ని విరాళాలుగా అందించే సంప్రదాయానికి అడ్డుకట్ట వేసే సదుద్దేశంతోనే ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని తెచ్చామనే అభిప్రాయంతో కేంద్రం పెద్దలు ఉన్నట్లు సమాచారం. రాజకీయ విరాళాలను అందించే దాతల పేర్లను బహిర్గతం చేస్తే బ్యాంకింగ్ చట్టాలకు తూట్లు పొడిచినట్లు అవుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడుతున్నాయట. సార్వత్రిక ఎన్నికలు సమీపించిన ప్రస్తుత తరుణంలో సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమైన బిల్లును తీసుకొచ్చే సాహసానికి కేంద్ర సర్కారు సిద్ధపడకపోవచ్చని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.




### ఏపీ వాటా రూ.529 కోట్లు

ఎలక్టోరల్ బాండ్ల విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన వైసీపీ, తెలుగుదేశం పార్టీలకు ఇప్పటి వరకు రూ.529.04 కోట్లు బాండ్ల రూపంలో వచ్చాయి. ఇందులో అధికార వైసీపీకి రూ.382.44 కోట్లు రాగా, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి రూ.146 కోట్లు వచ్చాయి. ఇందులో సంవత్సరాలు వారీగా తీసుకుంటే 2017-18లో ఇరు పార్టీలకు రూపాయి కూడా రాలేదు. 2018-19 ఏడాదిలో వైసీపీకి రూ.99.84 కోట్లు రాగా, టీడీపీకి రూ.27.5 కోట్లు, 2019-20లో వైసీపీకి రూ.74.35 కోట్లు, టీడీపీకి రూ.81.6 కోట్లు, 2020-21లో వైసీపీకి రూ.96.25 కోట్లు రాగా, టీడీపీకి రూపాయి కూడా రాలేదు. 2021-22లో వైసీపీకి రూ.60, టీడీపీకి రూ.3.5 కోట్లు, 2022-23లో వైసీపీకి రూ.52 కోట్లు రాగా, టీడీపీకి రూ.34 కోట్లు వచ్చాయి. మొత్తంగా గడిచిన ఆరేళ్లలో (2023 వరకు) వైసీపీకి రూ.382.44 కోట్లు బాండ్ల రూపంలో రగా, టీడీపీకి రూ.146 కోట్లు వచ్చాయి.





## రోహిత్ కెప్టెన్సీ సూపరో సూపర్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై ఇంగ్లండ్ మాజీ ఓపెనర్ నిక్ నైట్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇంగ్లండ్తో రాజ్కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో రోహిత్ తన మార్క్ కెప్టెన్సీతో ఆకట్టుకున్నాడని కొనియాడాడు. మూడో రోజు ఆటలో రోహిత్ తన మార్క్ కెప్టెన్సీ కనబర్చాడని, సరైన ఫీల్డింగ్, బౌలింగ్ మార్పులతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడని చెప్పాడు. ఇక 207/2 ఓవర్నైట్ స్కోర్తో మూడో రోజు ఆటను కొనసాగించిన ఇంగ్లండ్ 319 పరుగులకే కుప్పకూలింది. 112 పరుగుల వ్యవధిలోనే ఇంగ్లండ్ చివరి 8 వికెట్లు కోల్పోయింది. మహమ్మద్ సిరాజ్ నాలుగు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఈ ప్రదర్శనపై జియోసినిమాతో మాట్లాడిన నిక్ నైట్.. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు భారత బౌలర్లను ప్రశంసించాడు. 'మనం బజ్బాల్ ఎలా పనిచేస్తుందో మాట్లాడుకున్నాం. ఇప్పుడు ప్రతికూల పరిస్థితుల్లో బజ్బాల్ ఎంత నష్టం చేస్తుందో చర్చించుకుందాం. అయితే ఇది బజ్ బాల్ అప్రోచా? కాదా? అనేది తెలియదు. భారత్ మాత్రం అద్భుతంగా బౌలింగ్ చేసింది. అసాధారణ ప్రదర్శనతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించింది. రోహిత్ శర్మ సైతం తన మార్క్ సారథ్యంతో జట్టును నడిపించాడు. సిరాజ్ నుంచి ఇలాంటి ప్రదర్శనలను ఇప్పటికే చాలా చూశాం. జో రూట్ నిర్లక్ష్యపు షాట్తో ఈ ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ పతనం మొదలైంది. ఆ వికెట్ తర్వాత ఇంగ్లండ్ కోలుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ మ్యాచ్లో ఇంగ్లండ్పై భారత్ పై చేయి సాధించింది.

జో రూట్ అనవసరపు షాట్ ఇంగ్లండ్ ఇన్నింగ్స్ను దెబ్బతీసింది. అయితే ఇంగ్లండ్ జట్టుకు ఉన్న సానుకూలాంశం ఏంటంటే.. ఎలాంటి పరిస్థితుల్లోనైనా పుంజుకునే ప్రయత్నం చేస్తోంది. గతంలో ఈ తరహా పరిస్థితుల నుంచి తేరుకొని విజయాలు అందుకున్న సందర్భాలు ఉన్నాయి. ఈ మ్యాచ్లో ఏం జరిగినా.. తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకోవాలి. ఈ మ్యాచ్పై మాత్రం భారత్ పట్టు బిగించింది.

# జైస్వాల్ సూపర్ శతకం



## భారీ ఆధిక్యం దిశగా టీమిండియా

- మూడో టెస్టులో పట్టుబిగిస్తున్న టీమిండియా
- రెండో ఇన్నింగ్స్లో 1 వికెట్ నష్టానికి 172 పరుగులు
- 298కి పెరిగిన టీమిండియా ఆధిక్యం
- 122 బంతుల్లో 100 పరుగులు చేసిన జైస్వాల్
- 9 ఫోర్లు, 5 సిక్సులు బాదిన యువ ఓపెనర్

రాజ్కోట్ వేదికగా ఇంగ్లండ్ జరుగుతున్న మూడో టెస్టుపై భారత్ పట్టుబిగిస్తోంది. మూడో రోజు ఆట ముగిసేసరికి రెండో ఇన్నింగ్స్లో భారత్ రెండు వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసింది. ఇంగ్లండ్పై 322 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (104; 133 బంతుల్లో) సెంచరీ సాధించాడు. తొలుత నిదానంగా ఆడిన జైస్వాల్ తర్వాత టీ20 తరహాలో బ్యాటింగ్ చేశాడు. వెన్నునొప్పి కారణంతో రిటైర్డ్ హర్ట్గా వెనుదిరిగాడు. క్రీజులో శుభ్మన్ గిల్ (65; 120 బంతుల్లో), కుల్దీప్ యాదవ్ (3; 15 బంతుల్లో) ఉన్నారు.

అయితే శనివారం ఆట ప్రారంభానికి ముందే భారత్కు షాక్ తగిలింది. స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అత్యవసర కారణాలతో మూడో టెస్టుకు దూరమయ్యాడు. కానీ మిగిలిన టీమిండియా బౌలర్లు అద్భుతంగా చెలరేగారు. ఓవర్నైట్ స్కోరు 207/2తో ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్ను తొలి ఇన్నింగ్స్లో 319 పరుగులకు ఆలౌట్ చేశారు. హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ నిప్పులు చెరిగే బంతులతో ఇంగ్లిష్ బ్యాటర్లను బెంబేలెత్తించాడు. ఇంగ్లండ్ తమ చివరి ఎనిమిది వికెట్లు 95 పరుగుల వ్యవధిలోనే కోల్పోయింది.

డకెట్ (153; 151 బంతుల్లో), బెన్ స్టోక్స్ (41; 89 బంతుల్లో) రాణించారు. కాగా, ఇంగ్లండ్ చివరి నాలుగు వికెట్లను 20 పరుగులకే కోల్పోయింది. భారత్ బౌలర్లలో సిరాజ్ నాలుగు వికెట్లు, కుల్దీప్, జడేజా చెరో రెండు వికెట్లు, బుమ్రా, అశ్విన్ తలో వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్లో భారత్ 445 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం 126 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియా ఆదిలోనే వికెట్ కోల్పోయింది. జట్టు స్కోరు 30 పరుగుల వద్ద రోహిత్ శర్మ (19; 28 బంతుల్లో)ను జో రూట్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన గిల్తో కలిసి జైస్వాల్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. రెండో సెషన్ వరకు ఆచితూచి ఆడిన జైస్వాల్ టీ బ్రేక్ అనంతరం చెలరేగాడు. బౌండరీలు, సిక్సర్ల మోత మోగించాడు. ఈ క్రమంలో 78 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన అతడు 122 బంతుల్లో సెంచరీ సాధించాడు. అయితే జైస్వాల్ రిటైర్డ్ హర్ట్గా వెనుదిరిగిన తర్వాత బ్యాటింగ్కు వచ్చిన రజత్ పటిదార్ డకౌటయ్యాడు.

## జైస్వాల్ విధ్వంసకర సెంచరీ.. ఎగిరి గంతేసిన రోహిత్



రాజ్కోట్ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ సెంచరీ సాధించాడు. 122 బంతుల్లో శతకం బాదాడు. తన టెస్టు కెరీర్లో ఇది మూడో సెంచరీ. కాగా, ఈ సిరీస్లో తొలి టెస్టులో హాఫ్ సెంచరీ, రెండు టెస్టులో జైస్వాల్ డబుల్ సెంచరీతో అదరగొట్టాడు. ప్రత్యర్థి ఇంగ్లండ్కు జైస్వాల్ బజ్బాల్కు బదులుగా 'జైస్బాల్' రుచి చూపిస్తున్నాడు. టీ20 తరహా బ్యాటింగ్ చేస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టిస్తున్నాడు. అయితే జైస్వాల్ తొలుత నిదానంగా ఆడాడు. ఆచితూచి బంతులను ఎదుర్కొంటూ పరుగులు తీశాడు. ఓ దశలో 73 బంతుల్లో జైస్వాల్ చేసిన పరుగులు 35 మాత్రమే. ఆ తర్వాత పూనకం వచ్చినట్లుగా జైస్వాల్ చెలరేగుతున్నాడు. అండర్సన్ బౌలింగ్లో 6, 4, 4 బాదాడు. ఆ తర్వాత టామ్ హర్ట్లీ వేసిన ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు సాధించి 78 బంతుల్లో అర్ధశతకం బాదాడు.

## చరిత్ర సృష్టించిన జైస్వాల్..



టీమిండియా యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ చరిత్ర సృష్టించాడు. టెస్టుల్లో వేగంగా మూడు సెంచరీలు సాధించిన ఏడో ఆటగాడిగా చరిత్రకెక్కాడు. 13 ఇన్నింగ్స్లో జైస్వాల్ మూడు శతకాలు బాదాడు. ఈ జాబితాలో వీరేంద్ర సెహ్వాగ్, సంజయ్ మంజ్రేకర్తో పాటు జైస్వాల్ ఉన్నాడు. రాజ్కోట్ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న మూడో టెస్టులో అతడు ఈ ఘనత అందుకున్నాడు.

రికార్డుల్లో దిగ్గజ ఓపెనర్ సెహ్వాగ్తో జైస్వాల్ పోటీపడుతున్నాడు. 13 ఇన్నింగ్స్ల గణాంకాల్లో సెహ్వాగ్ కంటే మెరుగైన సగటును జైస్వాల్ కలిగి ఉన్నాడు. సెహ్వాగ్ 13 ఇన్నింగ్స్లో 53 సగటుతో 66 స్ట్రైక్ రేటుతో పరుగులు సాధిస్తే జైస్వాల్ 62 సగటుతో 65 స్ట్రైక్ రేటుతో రన్స్ చేశాడు. కాగా, రాజ్కోట్ టెస్టులో 133 బంతుల్లో 104 పరుగులు సాధించిన జైస్వాల్ రిటైర్ హర్ట్గా మైదానాన్ని వీడాడు.

అయితే జైస్వాల్ తొలుత నిదానంగా ఆడాడు. ఆచితూచి బంతులను ఎదుర్కొంటూ పరుగులు తీశాడు. ఓ దశలో 73 బంతుల్లో జైస్వాల్ చేసిన పరుగులు 35 మాత్రమే. ఆ తర్వాత పూనకం వచ్చినట్లుగా జైస్వాల్ చెలరేగిపోయాడు. అండర్సన్ బౌలింగ్లో 6, 4, 4 బాదాడు. ఆ తర్వాత టామ్ హర్ట్లీ వేసిన ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు సాధించి 78 బంతుల్లో అర్ధశతకం సాధించాడు. స్వీప్, రివర్స్ స్వీప్, లాఫ్టెడ్ షాట్లతో జైస్వాల్ బౌండరీల మోత మోగిస్తూ 122 బంతుల్లో సెంచరీ అందుకున్నాడు. మూడో రోజు ఆట ముగిసేసరికి టీమిండియా రెండో ఇన్నింగ్స్లో రెండు వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. ఇంగ్లండ్ కంటే 322 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. గిల్ (65★)తో పాటు కుల్దీప్ (3★) క్రీజులో ఉన్నారు. రోహిత్ శర్మ (19; 28 బంతుల్లో) ఆదిలోనే ఔటయ్యాడు. రజత్ పటిదార్ డకౌటయ్యాడు.

### తల్లి చిత్ర సలహా ఇచ్చారని వెల్లడించిన

## అశ్విన్ తండ్రి రవిచంద్రన్



భారత దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రాజ్కోట్ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న మూడవ టెస్ట్ మ్యాచ్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. భారత్ తరపున 500 టెస్టు వికెట్లు తీసిన రెండవ భారతీయ బౌలర్గా నిలిచాడు. చారిత్రాత్మకమైన ఈ మైలురాయిని సాధించిన అశ్విన్ను ఫాస్ట్ బౌలింగ్ మానుకొని స్పిన్ బౌలింగ్ చేయమంటూ అతడి తల్లి గీత సలహా ఇచ్చారట. ఈ విషయాన్ని అశ్విన్ తండ్రి రవిచంద్రన్ వెల్లడించాడు. అశ్విన్ 500 వికెట్ల క్లబ్లో చేరిన సందర్భంగా ఆసక్తికరమైన ఈ విషయాన్ని ఆయన పంచుకున్నారు. స్పిన్ బౌలింగ్ చేయాలని మొదట సూచించింది తల్లి చిత్ర అని, అశ్విన్ కెరియర్కు ఇదే పెద్ద టర్నింగ్ పాయింట అని వ్యాఖ్యానించారు.

అశ్విన్ ఆఫ్ స్పిన్ బౌలింగ్కు మారడం అతడు క్రికెట్ కెరియర్లో పెద్ద టర్నింగ్ పాయింట్. సలహా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్న నా భార్య చిత్రకు నేను కృతజ్ఞతలు చెప్పాలి. ఆ రోజుల్లో అశ్విన్కి శ్వాస సంబంధ సమస్య వచ్చింది. మోకాలి సమస్య కూడా ఉంది. అంతగా పరిగెత్తడం సాధ్యపడలేదు. దీంతో నువ్వు ఎందుకు అంతగా పరిగెత్తాలి. కొన్ని అడుగులు వేసి స్పిన్ బౌలింగ్ చేయి అని చిత్ర సలహా ఇచ్చారని రవిచంద్రన్ గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ఇండియన్ ఎక్స్ప్రెస్కు రాసిన కాలమ్లో ఆయన పేర్కొన్నారు. కాగా అశ్విన్ ఆరంభంలో మీడియం పేసర్గా ప్రయత్నించిన విషయం తెలిసిందే.

కాగా అందరూ భావిస్తున్నట్టుగా 500వ టెస్టు వికెట్ను అశ్విన్ అంతగా సెలబ్రేట్ చేసుకుంటున్నట్టు తనకు అనిపించలేదని రవిచంద్రన్ అన్నారు. అశ్విన్తో తాను మాట్లాడానని, 500 వికెట్లు తీసిన భావనలో ఉన్నట్టుగా అనిపించలేదని పేర్కొన్నారు. కాగా టెస్టుల్లో 500 వికెట్లు తీసిన రెండవ భారతీయ బౌలర్గా రవిచంద్రన్ అశ్విన్ నిలిచాడు. ఇంగ్లండ్పై క్రాలే వికెట్తో 500వ వికెట్ను పూర్తి చేసుకున్నాడు. కెరియర్లో చారిత్రాత్మకమైన ఈ మైలురాయిని తన తండ్రి రవిచందన్కి అంకితం ఇస్తున్నానని ప్రకటించిన విషయం తెలిసిందే.

# సిరాజ్ దెబ్బకు ఇంగ్లండ్ విలవిల..

- చివరి ఐదు వికెట్లలో నాలుగు సిరాజ్వే
- తొలి ఇన్నింగ్స్లో 319 పరుగులు చేసిన ఇంగ్లండ్
- భారత్కు 126 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం
- కుల్దీప్ యాదవ్, జడేజాకు చెరో రెండు వికెట్లు



రాజ్కోట్ వేదికగా ఇంగ్లండ్ జరుగుతున్న మూడో టెస్టుపై భారత్ పట్టుబిగిస్తోంది. మూడో రోజు ఆట ముగిసేసరికి రెండో ఇన్నింగ్స్లో భారత్ రెండు వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసింది. ఇంగ్లండ్పై 322 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (104; 133 బంతుల్లో) సెంచరీ సాధించాడు. క్రీజులో శుభ్మన్ గిల్ (65; 120 బంతుల్లో), కుల్దీప్ యాదవ్ (3; 15 బంతుల్లో) ఉన్నారు. రోహిత్ శర్మ (19; 28 బంతుల్లో), రజత్ పటిదార్ (డకౌట్; 10 బంతుల్లో) నిరాశపరిచారు.

తొలి ఇన్నింగ్స్లో టీమిండియా 455 పరుగులు చేయగా, ఇంగ్లండ్ 319 పరుగులకు ఆలౌటైంది. అయితే 224/2తో ఓ స్థితిలో పటిష్టంగా ఉన్న ఇంగ్లండ్ 95 పరుగులకే చివరి ఎనిమిది వికెట్లు కోల్పోవడానికి కారణం హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శనే. బ్యాటర్లను బెంబేలెత్తించే యార్కర్లు సిరాజ్ సంధిస్తూ వికెట్ల వేట సృష్టించాడు. ఇంగ్లండ్ జట్టులో డకెట్ (153; 151 బంతుల్లో), బెన్ స్టోక్స్ (41; 89 బంతుల్లో) రాణించారు. భారత్ బౌలర్లలో సిరాజ్ నాలుగు వికెట్లు, కుల్దీప్, జడేజా చెరో రెండు వికెట్లు, బుమ్రా, అశ్విన్ తలో వికెట్ తీశారు.

శనివారం ఆట ముగిసిన అనంతరం సిరాజ్ మాట్లాడాడు. అత్యవసర కారణాలతో రవిచంద్రన్ అశ్విన్ మూడో టెస్టు నుంచి తప్పుకోవడంతో మిగిలిన తమ నలుగురు బౌలర్లపై బాధ్యత మరింత పెరిగిందని సిరాజ్ పేర్కొన్నాడు. తన తల్లి తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో అశ్విన్ జట్టును వీడిన సంగతి తెలిసిందే. "అశ్విన్ దూరమవ్వడంతో జట్టులో నలుగురు బౌలర్లు మాత్రమే ఉన్నాం. మాపై బాధ్యత మరింత పెరిగింది. ఇంగ్లండ్ దూకుడుగా ఆడుతూ ఎదురుదాడికి దిగుతారని మాకు తెలుసు. ఈ క్రమంలో వాళ్లు తప్పు చేస్తారని భావించాం. దాని కోసం కలిసికట్టుగా ఎదురుచూశాం"

"ప్రత్యర్థి వికెట్లు తీయడానికి యార్కర్లు మంచి అస్త్రాలు. ఇక వరుసగా ఆరు డాట్ బాల్స్ వేయడం బౌలర్ల ప్రధాన పాత్ర. ఇంగ్లండ్ బ్యాటర్లు ఆరు బంతుల్ని వరుసగా డాట్ బాల్గా ముగించడానికి ఇష్టపడరు. అది మాకు ప్రయోజనాన్ని చేకూరుస్తుంది.

వైజాగ్ వేదికగా జరిగిన రెండో టెస్టుకు దూరమైనప్పుడు ఆ సమయాన్ని ఫ్యామిలితో గడిపాను. ప్రాక్టీస్ కూడా చేశాను. అంతేగాక ఇంట్లో ఉంటూ మ్యాచ్ను కూడా చూశాను. బుమ్రా వేసిన యార్కర్లను ఆస్వాదించాను" అని సిరాజ్ అన్నాడు.

అయితే ఇదంతా సిరాజ్ హిందీలో మాట్లాడాడు. ఈ హైదరాబాదీ పేసర్ మాట్లాడిన వ్యాఖ్యలను దినేశ్ కార్తీక్ ట్రాన్సలేటర్గా ఇంగ్లిష్లో తెలియజేశాడు. అనంతరం ఆఖర్లో సిరాజ్ మాట్లాడుతూ.. 'ట్రాన్స్లేట్ చేసినందుకు థ్యాంక్స్ డీకే భాయ్. ఇక ఆర్సీబీలో కలుద్దాం' అని నవ్వుతూ ముగించాడు.

ఐపీఎల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున దినేశ్ కార్తీక్, సిరాజ్ ప్రాతినిథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. కాగా, సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఐపీఎల్-2024 సీజన్ షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదు. మార్చి చివరి వారంలో లీగ్ ప్రారంభించే అవకాశం ఉంది.

## ఛ్ఛ్.. తెలుగు టైటాన్స్కు 19వ పరాజయం!

ప్రో కబడ్డీ సీజన్ 10లో తెలుగు టైటాన్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. టోర్నీ ముగింపు దశకు చేరినా ఆ జట్టు విజయాన్ని అందుకోలేకపోతుంది. శుక్రవారం జరిగిన మ్యాచ్లో తెలుగు టైటాన్స్ 44-51 తేడాతో జైపూర్ పింక్ పాథర్స్ చేతిలో చిత్తయ్యింది. ఈ సీజన్లో తెలుగు టైటాన్స్కు ఇది 19వ పరాజయం. ఇప్పటి వరకు 21 మ్యాచ్లు ఆడిన తెలుగు టైటాన్స్ 2 విజయాలు మాత్రమే నమోదు చేసింది. అత్యంత పేలవ ప్రదర్శనతో పాయింట్స్ టేబుల్లో చిట్ట చివరి స్థానంలో నిలిచింది. తెలుగు టైటాన్స్ తమ చివరి మ్యాచ్ను మంగళవారం(ఫిబ్రవరి 20) యూ ముంబాతో ఆడనుంది. జైపూర్ పింక్ పాంథర్స్తో జరిగిన మ్యాచ్లో కెప్టెన్ పవన్ షెరావత్ 22 పాయింట్లతో రాణించినా.. ఇతర ఆటగాళ్ల నుంచి సహకారం లభించలేదు. మరోవైపు జైపూర్ తరపున అర్జున్ దేశ్వాల్(16), సునీల్ కుమార్(8), అభిజీత్ మాలిక్(8) సత్తా చాటారు. ఫస్టాఫ్ ముగిసే సరికి 28-20తో ఆధిక్యంలో నిలిచిన తెలుగు టైటాన్స్.. సెకండాఫ్లో దారుణంగా విఫలమైంది. రెండు సార్లు ఆలౌటై.. గెలవాల్సిన మ్యాచ్లో ఓటమికి తల వంచింది.

**ప్లే ఆఫ్స్ చేరిన హరియాణా స్టీలర్స్ :** మరో మ్యాచ్లో హరియాణా స్టీలర్స్ 39-32 తేడాతో పట్నా పైరేట్స్ను ఓడించింది. ఈ విజయంతో ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకుంది. ఇరు జట్లు హోరాహోరీగా తలపడటంతో ఫస్టాఫ్ ముగిసే సమయానికి 13-13తో సమంగా నిలిచాయి. సెకండాఫ్లో పట్నా నుంచి గట్టి పోటీ ఎదురైనా.. సత్తా చాటిన స్టీలర్స్ విజయాన్ని అందుకుంది. సిద్దార్థ్ దేశాయ్(12) స్టీలర్స్ను గెలిపించాడు. అతనితో పాటు లెఫ్ట్ కవర్ డిఫెండర్ జైదీప్ దహియా(6), రైట్ కవర్ డిఫెండర్ రాహుల్(8) సత్తా చాటారు. పట్నాలో రోహిత్(8), యువరాజ్(6), సంజయ్(5) రాణించారు.



## తెలంగాణ బిడ్డ సంచలన విజయం



భారత టేబుల్ టెన్నిస్ స్టార్ ప్లేయర్, తెలంగాణ బిడ్డ ఆకుల శ్రీజ సంచలన ప్రదర్శనతో ఆకట్టుకుంది. టేబుల్ టెన్నిస్ వరల్డ్ టీమ్ ఛాంపియన్షిప్లో చైనాకు చెందిన వరల్డ్ నెంబర్ 2 ర్యాంకర్ను ఓడించింది. మరో భారత ప్లేయర్ ఐహిక ముఖర్జీ సైతం సంచలన విజయాన్ని అందుకుంది. చైనాకే చెందిన వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్ను ఓడించింది. అయితే సీనియర్ ప్లేయర్ అయిన మనిక బాత్రా తన రెండు సింగిల్స్ మ్యాచ్లో ఓడిపోవడం.. నిర్ణయాత్మక చివరి మ్యాచ్లో ఐహిక కూడా పరాజయం పాలవడంతో భారత్కు ఓటమి తప్పలేదు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో చైనా 3-2తో భారత్పై విజయం సాధించింది.

తొలి సింగిల్స్ 155వ ర్యాంకర్ ఐహిక 12-10, 2-11, 13-11, 11-6తో వరల్డ్ నంబర్ వన్ సున్ యింగ్షాపై విజయం సాధించింది. ఈ గెలుపుతో నంబర్ వన్ ర్యాంకర్ను ఓడించిన తొలి భారత క్రీడాకారిణిగా చరిత్రకెక్కింది. వరల్డ్ టీమ్ టోర్నీలో సున్కు ఇదే తొలి పరాజయం కావడం విశేషం.

మూడో సింగిల్స్లో శ్రీజ 11-7, 11-9, 13-11తో రెండో ర్యాంకర్ వాంగ్ యిదిపై విజయం సాధించింది. కానీ మనిక 3-11, 8-11, 15-13, 7-11తో నాలుగో ర్యాంక్ వాంగ్ మన్యూ చేతిలో 3-11, 6-11, 13-11, 9-11తో సున్ చేతిలో ఓటమిపాలైంది. దాంతో 2-2తో సమమై నిర్ణాయతక మ్యాచ్కు దారి తీయగా.. ఐహిక 9-11, 11-13, 6-11తో మన్యు చేతిలో ఓటమిపాలైంది. దాంతో భారత్కు ఓటమి తప్పలేదు.

## మహేశ్-రాజమౌళి సినిమా టైటిల్
# నిజంగా బావుందయ్యో



'ఆర్ఆర్ఆర్' సినిమాకి ప్రపంచవ్యాప్తంగా ఎంత గుర్తింపు వచ్చిందో అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఈ సినిమాలోని 'నాటు నాటు' పాటకి ఆస్కార్ రావడంతో రాజమౌళి తీసే తరువాతి సినిమాపై అంతర్జాతీయ ఫిలిమ్ ఇండస్ట్రీ ఫోకస్ పడింది. మహేశ్ బాబుతో రాజమౌళి తీసే '29' చిత్రం గురించి రోజుకో వార్త సోషల్ మీడియాలో తిరుగుతోంది. ఇక ఫ్యాన్స్ అయితే ఎప్పుడెప్పుడు ఈ సినిమా షూటింగ్ పట్టాలెక్కుతుందా అని ఎదురుచూస్తున్నారు. ఇలాంటి వేళ ఓ క్రేజీ న్యూస్ బయటికొచ్చింది. అదేటంటే?

రాజమౌళి ఈ సినిమాకి 'మహారాజ్' () అనే టైటిల్ పెట్టాలనుకుంటున్నారని టాక్. అయితే దీంతో పాటు 'చక్రవర్తి' అనే టైటిల్ కూడా పరిశీలిస్తున్నారట. మరి ఈ రెండింటిలో ఏ పేరు ఫిక్స్ చేస్తారో చూడాలంటూ సోషల్ మీడియాలో పోస్టులు కనిపిస్తున్నాయి. ఇక ఎక్కువమంది మాత్రం మహారాజ్ అనే టైటిల్ దాదావు ఖరారు అయిందని అంటున్నారు. మరికొంతమంది అయితే ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుందని.. ఒకదానికి మహారాజ్, మరొకదానికి చక్రవర్తి అనే టైటిల్స్ పెట్టబోతున్నారంటున్మారు.

ఇక యాక్షన్ అడ్వెంచర్లా రూపొందనున్న ఈ సినిమాలో ఇండోనేసియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ హీరోయిన్గా నటిస్తుందని కూడా రూమర్స్ వినిపిస్తున్నాయి. అలానే హాలీవుడ్ నటుడు క్రిస్ హెమ్స్వర్త్ కీ రోల్లో కనిపిస్తాడని టాక్. ఇలా సినిమా క్యాస్టింగ్ గురించి గట్టిగానే వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా కోసం మహేశ్బాబు మేకోవర్ కూడా కొత్తగా ఉండబోతుందట. ఇటీవల మహేశ్ బాబు షేర్ చేసిన కొన్ని ఫొటోల్లో గడ్డంతో కనిపించారు. ఇది చూసిన ఫ్యాన్స్ రాజమౌళి సినిమా కోసమే రెడీ అవుతున్నారంటూ పోస్టులు పెడుతున్నారు.

# పుష్ప ది రైజ్ కి మరో అరుదైన గౌరవం

## బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియన్ సినిమా పుష్ప ది రైజ్ ప్రదర్శన



అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఇండియన్ సినిమా తరవున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్కు దక్కిన విషయం అందరికి తెలిసిందే. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన ఇటీవల బెర్లిన్ 74వ ఇంటర్నేషన్ ఫిల్మ్ ఫెస్టివల్లో పాల్గొనేం దుకు జర్మనీకి చేరుకున్నారు. ప్రస్తుతం ఐకాన్స్టార్ బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లా వున్నారు.

కాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా జీనియస్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన పుష్ప ది రైజ్.. ఎంతటి సంచలన విజయం సాధించిందో ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. 2021 బిగ్గెస్ట్ కమర్షియల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది పుష్ప. అల్లు అర్జున్ కెరీర్ లోనే అతిపెద్ద విజయంగా నిలవడంతోపాటు.. తనకు జాతీయస్థాయి అవార్డు తెచ్చి పెట్టిన చిత్రంగా పుష్ప నిలిచింది. దీంతో దీనికి సీక్వెల్ గా తెరకెక్కుతోన్న పుష్ప-2 ద రూల్ చిత్రం పై భారీ అంచనాలు పెరిగాయి. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే తాజాగా బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్లా పుష్ప ది రైజ్ చిత్రాన్ని స్పెషల్ స్క్రీనింగ్ చేశారు నిర్వాహకులు. దీంతో పుష్ప ది రైజ్కు దక్కిన అరుదైన గౌరవంతో ఐకాన్ స్టార్ అభిమానులు ఆనందంలో వున్నారు.

# 'అమరన్' టీజర్ విడుదల



హీరో శివకార్తికేయన్ పుట్టినరోజు సందర్భంగా రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ (), సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్ 21 టైటిల్ను రివిల్ చేశారు. టైటిల్, ప్రధాన పాత్రను రివీల్ చేస్తూ కాశ్మీర్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం టీజర్ ఫిబ్రవరి 16న లాంచ్ చేశారు. ఈ చిత్రానికి అమరన్ అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు.

ఉలగనాయగన్ కమల్ హాసన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, ఆర్ మహేంద్రన్ నిర్మిస్తుండగా, వకీల్ ఖాన్ గాడ్ బ్లెస్ ఎంటర్టైన్మెంట్ సహ నిర్మాతగా వ్యవహరిసు న్నారు. రాజ్కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మేజర్ ముకుంద్ వరదరాజన్ నిజ జీవిత సంఘటనల స్ఫూర్తితో, రాహుల్ సింగ్, శివ్ అరూర్ రాసిన ఇండియాస్ మోస్ట్ ఫియర్లెస్ సిరీస్లోని ఒక అధ్యాయం ఆధారంగా రూపొందించబడింది. రచయిత-దర్శకుడు రాజ్కుమార్ పెరియసామి అమరన్ చిత్రానికి కథ-స్క్రీన్ప్లే కోసం చాలా రిసెర్చ్ చేసి రూపొందిస్తున్నారు. ఇది ఇండియన్ సినిమా మాస్టర్ పీస్గా మారడానికి సిద్ధంగా ఉంది.

స్టార్ హీరో శివకార్తికేయన్.. నిజ జీవిత హీరో ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో ఒక ప్రత్యేకమైన పాత్రలో అద్భుతమైన నటనతో ఆకట్టుకోనున్నారు. మునుపెన్నడూ చూడని డిఫరెంట్ అవతార్ లో కనిపిస్తునంరు. మోస్ట్ ట్యాలెంటెడ్ సాయి పల్లవి ఈ చిత్రంలో హీరోయిన్.

అద్భుతమైన టెక్నికల్ టీం ఈ సినిమా కోసం పని చేస్తుంది. స్టార్ కంపోజర్ జి వి ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్నారు, రాజీవ్ ప్రొడక్షన్ డిజైనర్, సినిమాటోగ్రాఫర్ సిహెచ్ సాయి, ఎడిటర్ ఆర్. కలైవానన్, యాక్షన్ డైరెక్టర్ స్టీఫన్ రిక్టర్, అమృాఎత రామ్ , సమీరా సనీష్ కాస్ట్యూమ్ డిజైనర్లు.

'మేజర్' లాంటి విజయవంతమైన చిత్రంతో తెలుగు చిత్రసీమలో అరంగేట్రం చేసిన సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ 'అమరన్'తో తమిళ సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది.

రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ 51వ ప్రొడక్షన్ గా వస్తున్న అమరన్, 2022లో ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తుఫాను సృాఎష్టించిన వారి 50వ వెంచర్ విక్రమ్ బాటలో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ కావడానికి సిద్ధమౌతోంది. ప్రొడక్షన్ చివరి దశలో వున్న అమరన్ 2024 వేసవిలో ప్రపంచవ్యాప్తంగా థియేటర్స్ లో విడుదల కానుంది.

## ఫిబ్రవరి 29న థియేట్రికల్ ట్రైలర్



మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధితో బాధపడుతున్న అఘోరా పాత్రలో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ని ప్రజెంట్ చేయాలనే బేసిక్ ఐడియా అప్ కమింగ్ మూవీ 'గామి' పై క్యూరియాసిటీని పెంచింది. విద్యాధర్ కాగిత దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రన్ని కార్తీక్ కల్ట్ క్రియేషన్స్లో కార్తీక్ శబరీష్ నిర్మించారు, ఈ అడ్వెంచర్ డ్రామాకి క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ సమర్పిస్తోంది. ఫస్ట్ లుక్, మేకింగ్ వీడియో ఇతర ప్రమోషనల్ కంటెంట్ ఆసక్తిని రేకెత్తించాయి. తాజాగా 'గామి' ప్రధాన పాత్రలను పరిచయం చేయడానికి ఒక చిన్న టీజర్తో ముందుకు వచ్చారు. విశ్వక్ సేన్ తన సమస్యకు నివారణను చెప్పే వాయిస్ ఓవర్తో వీడియో ప్రారంభమవుతుంది. ఎంజీ అభినయ, చాందిని చౌదరి, ఇతర ముఖ్యమైన పాత్రలు ఒకదాని తర్వాత మరొకటి పరిచయం చేయబడ్డాయి. చివరగా, విశ్వక్ శంకర్ అనే అఘోరాగా పరిచయం అయ్యారు. ఇవన్నీ దాటుకొని నా వల్ల అవుతుందంటారా ? అని విశ్వక్ చెప్పడం ఆసక్తిగా వుంది. చివరి విజువల్స్లో విశ్వక్, చాందిని హిమాలయ పర్వతాలను ట్రెక్కింగ్ చేస్తున్నట్లు చూపించారు. గామి టీజర్లోని పాత్రలు చాలా ఎక్సయిటింగ్ గా వున్నాయి. టీజర్ ద్వారా అనౌన్స్ చేసినట్లు ఫిబ్రవరి 29న థియేట్రికల్ ట్రైలర్ను విడుదల చేయనున్నారు.

# ఒకే పాత్రతో రూపొందిన 'నేటి భారతం' ట్రైలర్ లాంచ్!



ఒకే పాత్రతో...సామాజిక సందేశంతో రూపొందిన చిత్రం 'నేటి భారతం'. భరత్ పారేపల్లి దర్శకత్వంలో డా.యర్రా శ్రీధర్ రాజు నటిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటోన్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ రోజు ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ చేశారు

వరప్రసాద్ మాట్లాడుతూ..."శ్రీధర్ గారు నాకు మంచి మిత్రులు. ఈ సినిమా చూశాను. సమాజంలో ఉన్న అసమానతలపై ప్రతి ఒక్కరికీ కనెక్టయ్యేలా ఈ చిత్రం అద్భుతంగా తెరకెక్కించారు. ఈ చిత్రం విజయం సాధించాని ఆశిస్తున్నా" అన్నారు.


నటుడు, నిర్మాత డా. యర్రా శ్రీధర్ రాజు మాట్లాడుతూ..."కరోనా తర్వాత వచ్చిన ఆర్థిక, సామాజిక స్థితి గతులపై ఈ చిత్రం ఉంటుంది. ముఖ్యంగా పాలసీ మేకింగ్ తో పాటు ఆ పాలసీల వెనకాల రాజకీయ నాయకులు స్వార్థాలు, వాటి అమలు తీరు ఇలా పలు సోషల్ ఇష్యూస్ పై మా 'నేటి భారతం' చిత్రం చేశాము.

కీర్తి శేషులు పెద్దాడమూర్తి గారు ఈ చిత్రానికి అద్భుతమైన మాటలు, పాటలు అందించారు. ఇందులో నేను జర్నలిస్ట్ పాత్రలో నటించాను. దీనికి తెరవెనుక హీరో దర్శకుడు భరత్ పారేపల్లి గారే. తనతో నేను విద్య, వైద్యం మీద మేరాభారత్ మహాన్ అనే చిత్రం చేశాను. దానికి మంచి పేరొచ్చింది. అందులో నేను మంచి పాత్రలో నటించా. ఆ ఇన్ స్పిరేషన్ తో ఒకే పాత్రతో నేటి భారతం చిత్రం చేశాను. ఈ చిత్రంలో ఏపీ రాజధాని ఇష్యూతో పాటు, విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి సున్నితమైన అంశాల గురించి కూడా చర్చించాము. మా ట్రైలర్ చూసి ఎంతో ఇన్ స్పైర్ అయిన చంద్రబాబు నాయుడు గారు మా చిత్రం ట్రైలర్ రిలీజ్ చేయడమే కాకుండా మా టీమ్ ని ఎంతో అభినందించారు.

దీనికి కారణమైన కర్నూల్ కి చెందిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. ఏ వ్యక్తిని కించపరచకుండా కేవలం పాలసీ మేకింగ్ గురించి మాత్రమే మా చిత్రంలో చూపించాము. జర్నలిస్ట్ అంకితభావం, తెగింపు మా చిత్రంలో చూపిస్తున్నాం. ఒక మంచి కాన్సెప్ట్ తో సింగిల్ క్యారక్టర్ తో వస్తోన్న మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నా" అన్నారు.

దర్శకుడు భరత్ పారేపల్లి మాట్లాడుతూ నేటి భారతం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను. శ్రీధర్ రాజు గారు అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారు అన్నారు.

# సమంతలో మళ్లీ ఆ కళ కనిపిస్తోంది



సౌత్ తో పాటు నార్త్ లో కూడా తన సినిమాలు, సిరీస్ లతో మెప్పించిన ముద్దు గుమ్మ సమంత. ఆ మధ్య మయో సైటిస్ కారణంగా సమంత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఆ సమయం లోనే మీడియా ముందుకు వచ్చిన సమంత ను చాలా మంది మొహం లో ఛార్మింగ్ మిస్ అయ్యిందని, మును పటి అందం లేదని కామెంట్స్ చే శారు. అనారోగ్యంతో ఉన్నప్పుడు ఛార్మింగ్ గా ఎలా కనిపిస్తాను అంటూ సమంత అసహనం వ్యక్తం చేసిన విషయం కూడా తెల్సిందే. సమంత మయో సైటిస్ నుంచి బయట పడటం కోసం ఏకంగా ఏడాది పాటు సినిమాలకు దూరంగా ఉండి పూర్తిగా విశ్రాంతి తీసుకుంటూ లైఫ్ ను టూర్స్తో ఎంజాయ్ చేసింది. తిరిగి సమంత షూటింగ్ మొదలు పెడుతున్నట్లుగా ఇటీవలే ప్రకటించింది. ఒకవైపు షూటిం గ్స్కు హాజరు అవుతూనే మరో వైపు చెన్నైలోని సత్యభామ యూనివర్శిటీలో జరిగిన కార్యక్రమానికి హాజరు అయ్యింది. చాలా కాలం తర్వాత తన హోం టౌన్ లో సమంత సందడి చేయడం, ఆమె ఫేస్ లో సంతోషం కనిపించడం గమనించవచ్చు. ఆ కార్యక్రమంలో సమంత అప్పియరెన్స్ కు ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరు కూడా ఫిదా అవుతున్నారు. సమంత ను మళ్లీ ఇంత అందంగా చూడటం చాలా సంతోషంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సింపుల్ అండ్ స్వీట్ ఔట్ ఫిట్ లో అందాల ఆరబోత చేయకున్నా కూడా కంటికి ఇంపుగా అన్నట్లుగా సమంత లుక్ ఉందని, సమంత ఫేస్ లో మునుపటి కళ కనిపిస్తోందని ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఖుషి సినిమా తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన సమంత మళ్లీ ఏ తెలుగు సినిమా తో వస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాదిలో ఆమె నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ తో పాటు ఒక హిందీ సినిమా విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. తెలుగు సినిమాల విషయమై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.

# ఇద్దరికీ కొత్తేగా ప్రారంభం



కె. హేమ చంద్రారెడ్డిని హీరోగా పరిచయం చేస్తూ కృాఎష్ణ క్రియేషన్స్ పతాకంపై కుల్లపరెడ్డి సురేష్బాబు స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం ఇద్దరికీ కొత్తేగా. వసంత పంచమి, ప్రేమికుల రోజును పురస్కరించుకుని బుధవారం ఫిలింనగర్ దెవ సన్నిధానంలో ఘనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు క్లాప్నివ్వగా, సి. కల్యాణ్ కెమెరా స్విచ్ఛాన్ చేయగా, కె.ఎల్. దామోదర ప్రసాద్ ఫస్ట్ షాట్కు దర్శకత్వం వహించారు. హైకోర్టు న్యాయమూర్తి శ్వేత, ప్రసన్నకుమార్, తమ్మారెడ్డి భరద్వాజ, మాజీ జడ్జి మాల్యాద్రి, మేక మేనక స్క్రిప్ట్ను దర్శకుడు సురేష్బాబుకు అందించారు.

దర్శక నిర్మాత సురేష్బాబు మాట్లాడుతూ...గతంలో నేను వకాలత్ నామా అనే సినిమాలో హీరోగా చేశాను. ఇప్పుడు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాను. మా అబ్బాయిని హీరోగా, నా లెఫ్స్టోరీని తెరకెక్కిస్తున్నాను. ముగ్గురు హీరోయిన్లు, మంచి ప్యాడిరగ్ ఉంటుంది. కె.యస్. రామారావు గారు మాకు అండగా నిలిచారు. ప్రేక్షకులు ఆశించి అన్ని అంశాలూ ఇందులో ఉంటాయి.

# మార్చి 1న రాధా మాధవం విడుదల



గ్రామీణ ప్రేమ కథా చిత్రాలు ఈ మధ్య ఎక్కువగా రావడం లేదు. అచ్చమైన ప్రేమ కథను తెరపై చూసి చాలా కాలమే అవుతోంది. ప్రేమకు అర్థం చెప్పేలా ప్రస్తుతం రాధా మాధవం అనే సినిమా రాబోతోంది. వినాయక్ దేశాయ్, అపర్ణా దేవీ హీరో హీరోయిన్లుగా గోనాల్ వెంకటేష్ నిర్మించిన అందమైన ప్రేమ కథా చిత్రం రాధా మాధవం. ఈ మూవీకి దాసరి ఇస్సాకు దర్శకత్వం వహించారు. వసంత్ వెంకట్ బాలా ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలను అందించారు. సతీష్ ఈ చిత్రానికి లైన్ ప్రొడ్యూసర్గా వ్యవహరిస్తు న్నారు. రాధా మాధవం సాంగ్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ను దక్కించుకున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబం దించిన సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తయ్యాయి. సెన్సార్ సభ్యులు ఈ మూవీకి యూ/ఏ సర్టిఫికేట్ను జారీ చేశారు. చక్కని సందేశాత్మక చిత్రమని సినిమా మీద ప్రశంసలు కురిపించారు. మార్చి 1న ఈ మూవీ భారీ ఎత్తున విడుదల కానుంది. ఇక ముమ్ముందు మరిన్ని ప్రమోషనల్ కంటెంట్తో చిత్రయూనిట్ ప్రేక్షకుల ముందుకు రానుంది.

## శ్రీరంగనీతులు లిరికల్ సాంగ్ విడుదల



యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తు కునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా వుంటాయి. ఇటీవల విడుదలైన శ్రీరంగనీతులు. ఈ చిత్రం టీజర్ చూసిన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇదే ఫీల్ కలుగుతుంది. టీజర్తో అందరి మన్నన్నలు పొందిన ఈ చిత్ర యూనిట్ తాజాగా ఈ చిత్రం నుంచి వినరా వినరా చెబుతా వినరా ఈ కాలం శ్రీరంగనీతులు అంటూ కొనసాగే సినిమా టైటిల్ సాంగ్ను శని వారం విడుదల చేసింది. శ్రీమణి సాహిత్యం అందించిన ఈ పాటకు అజయ్ అరసాడ సంగీతాన్ని అందించారు. వైవిధ్యమైన సినిమాలతో తమ కంటూ ఓ గుర్తింపును క్రియేట్ చేసుకున్న సుహాస్, కార్తీక్రత్నం, రుహాని శర్మ, విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం శ్రీరంగ నీతులు. ప్రవీణ్కుమార్ వీఎస్ఎస్ దర్శకుడు. రాధావి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా దర్శకుడ చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఈతరం యువత వారి ఆలోచనలను, వారి ఎమోషన్స్ను ఏ విధంగా వుంటున్నాయి అనేది ఈ చిత్రంలో వుండే పాత్రల ద్వారా చూపిస్తున్నాం. యూత్ఫుల్ ఎంటర్టైనర్గా రూపొందుతున్న చిత్రంలో సినిమాలో వుండే ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తూనే మనసుకు హత్తుకుంటాయి. కొత్తదనంతో పాటు పూర్తి కమర్షియల్ అంశాలతో రూపొందించిన చిత్రమిది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ నేటి యువత ఆలోచనలు, కుటుంబ బంధాలు..ఎంటర్టైన్మెంట్ ఇలా అన్ని అంశాల కలయికతో దర్శ కుడు చిత్రాన్ని అందర్ని అలరించే విధంగా తెరకెక్కించాడు. తప్పకుండా చిత్రం అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం వుంది. త్వరలోనే విడుదల తేదిని ప్రకటిస్తాం అన్నారు. ఈ చిత్రానికి డీఓపీ: టీజో టామీ, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, అజయ్ అరసాడ, ఎడిటింగ్: శశాంక్ ఉప్పటూరి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.